
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

14-12-84
రు. 2/-






కొత్త
పాలతో కూడిన
ఫారెక్స్
ఘన ఆహారం
రెండు టిన్నులు కొన్నప్పుడు

కొత్త ఫారెక్స్ అధిక రుచికరం
కొత్త ఫారెక్స్ అధిక సంపూర్ణం

ప్రేమతో మీరు పెట్టే ప్రతి చెంచాడు
మీ పాపాయి పెరుగుదలకు మంచిది.



ఈ కానుక ఎంపిక చేయబడిన పట్టణాలలో ప్రత్యేక
కానుక టిన్నులపై సరుకు వున్నంత వరకు లభ్యం.

మంచి ఆరోగ్యానికి మూలస్థానం – గ్లాక్సో

స్వతంత్ర భారత దేశంలో మరొక యుద్ధం వస్తే అదే చివరి యుద్ధంగా పరిణమించే సూచనలున్నాయా?



భారతదేశానికి, దేశ స్వాతంత్ర్యానికి, శత్రువుల కొరత అంటూ లేదెప్పుడూ, లోపల్నుంచీ, బయట్నుంచీను

మరీ ముఖ్యంగా బయట్నుంచి

భారతదేశపు సుస్థిరత, భారతదేశపు ఐక్యత, వర్ధిల్లుతూన్న భారతదేశపు ప్రజాసామ్యం, వ్యవసాయిక, పారిశ్రామిక రంగాల్లో వస్తూన్న అభివృద్ధి, స్వయం సమృద్ధి, వీటిని చూసి అసూయపడేవారు కోలెడంత మంది

భారతదేశం ఓడిపోతే లాభం పొందేవాళ్ళు కోలెడంత మంది

సిక్కులు, తమిళులు, తెలుగువాళ్ళు, మహారాష్ట్రులు, జట్స్, ఘూర్కాలు, వీరంతా ఒకే సైన్యంగా, ఒకే జాతిగా, కలిసికట్టుగా, దేశపు శత్రువులపైన ఈ వైపున లేపడం అన్న విషయాన్ని చూస్తే నచ్చని వాళ్ళు, యీ తత్వం అసలు అవగాహన కాని వాళ్ళు కోలెడంత మంది

ఎందుకంటారా, భారతదేశపు తుపాకి గుండు ఏ మతాన్నీ, కులాన్నీ గుర్తించదు

అది గుర్తించేదల్లా శత్రువుని

ఎందుకంటారా, భారతదేశపు తుపాకి గుండు, భారతదేశంలోని ఆయుధ కర్మాగారాల్లో మాత్రమే తయారైంది కాదు, అది రూపొందింది భారత ప్రజల మనసుల్లో, హృదయాల్లో

అయినా ప్రయత్నం చేయక మానరు వాళ్ళు

అలా ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు వాళ్ళు

గుర్తుందా 1971 ?

బయటగల శక్తులు ఎంతో ఆసక్తిని చూపించిన ఆ యుద్ధం?

ఎంత ఆసక్తి అంటే, వాళ్ళు ఆయుధాలను ప్రయోగించగలిగేటంత దగ్గరలో ఉన్నారు వాళ్ళు

కోట్లకి కోట్ల దేశ ప్రజల జీవితం, స్వాతంత్ర్యం, వీటికన్న వ్యక్తిగతమైన కష్ట నష్టాలు, కారణాలు ఎక్కువ ముఖ్యంగా గల మనలోని కొందరికే, వాళ్ళ దగ్గరే విదేశీ ముద్రగల ఆయుధాలు పట్టుబడ్డాయని మీకు గుర్తుంది కదూ?

మరి అటువంటి అవకాశాలలో, కేంద్ర ప్రభుత్వం బలంగా లేకుండా వున్నా లేదా అక్కడి వాళ్ళలో వాళ్ళు పేచీలతో తగవులాడుకుంటూ, పదవులూ, ఆధిపత్యం కోసం కారసలాడుతూ వుంటేనూ, మరొక దేశం లేదా దాని పక్షతొత్తు ఏదైనా హంటా హంటిగా మన దేశాన్ని ఎదుర్కొంటే, అదే స్వతంత్ర భారతదేశపు చిట్టచివరి యుద్ధం అయివుండేది మరి

అంతర్జాతీయ శక్తుల రాజకీయ చదరంగంలోని చతురులు, వారి కుట్రలతో, కుతంత్రాలతో భారతదేశాన్ని తమ క్రీడారంగంగా మార్చాలనే తాపత్రయంతో పావుల్ని పేరుస్తున్నారు, కదుపుతున్నారు

కాని నేటి దాకా, పటిష్ఠమైన కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు వారి ఆట కట్టిస్తూ వారి వ్యూహాల్ని పటాపంచలు చేస్తూ వస్తోంది మాటి మాటికీ.

కేవలం కాంగ్రెస్ (ఐ) మాత్రమే భారతదేశానికి పటిష్ఠమైన కేంద్ర ప్రభుత్వాన్ని యివ్వగలుగుతుంది

మరి కేవలం పటిష్ఠమైన కేంద్ర ప్రభుత్వమే భారతదేశాన్ని శక్తివంతం చేయగలుగుతుంది

భారతదేశం శక్తివంతంగా వుంటుందా, లేక బలహీనమవుతుందా అన్నది నిర్ణయించేది మీ వోటు

అంతటి తేడాని తేగలుగుతుంది మీ వోటు

శక్తికి, బలహీనతకి మధ్యన గల ఆ తేడాని


కాంగ్రెస్ (ఐ) కి యిచ్చే మీ ఆ వోటు

శక్తియా? బలహీనతా? దేన్ని నిర్ణయించేది మీ వోటు.

శక్తికి చేయూత నివ్వండి.

Issued by Chandulal Chandrakar, General Secretary, A I C C, 24, Akbar Road, New Delhi 110 011

Rediffusion/AICC/5s/TL



సీరియల్స్

శ్రావణి సీరియల్‌లో స్త్రీయొక్క బేలతనాన్ని చక్కగా చిత్రిస్తున్నారు రచయిత్రి ఇకపోతే దాగుడు మూతలు ఎక్కడా కమెంట్‌మెంట్ లేకుండా చివరివరకు సాగి ముగింపు కృతకమైన నాటకీయతను సంతరించుకొంది ఉదాత్తమైన అంశాన్ని జీవితానికి ప్రతిబింబం గా చిత్రించ-వలసింది నవలారచన ఇతర రాష్ట్రాలవారితోను, దేశాలవారితోను పోలిస్తే మన నాటక రంగం చాలా దిగ జారింది ఇక నవలలో అటువంటి సన్నివేశం ఎలా పండగలదు హీరో గోపీచంద్ తనలోని ఇగోని చంపుకుంటే ప్రేక్షకులకి ఆ పలాయనం చిత్త-గించినట్లు చెప్పక్కరలేదు ఇంక తన జీవితంలోని అంశాన్ని తెరకెక్కించడం సహించలేని సులోచన అంతలోనే అతనితో ఎంత దూరమైనా నడిచేస్తా-ననడమేమిటి? చక్కని అంశాన్ని తీసుకున్నప్పుడు చిత్రీకరణలో ఉదాత్తత తప్పనిసరిగా ఉండాలి మంచి సబ్జక్టును తీసుకున్నందుకు రచయితకు అభినందనలు

–కొవ్వలి నాగేశ్వరి, విజయవాడ

జాతి జీవన గీతి

వెర్రి తలల ఉగ్రవాదుల
విష పురుగుల చేతుల్లో
ఆరిపోయింది దళిత వర్గాల ఆశాజ్యోతి
మరిలేదు మన కిక మన
అంతర్జాతీయ ఖ్యాతి
విషాదాన మునిగి పోయింది
యావత్ భారత జాతి
ఆమె మన జాతి జీవన గీతి
మరి మనకు దొరుకునా
అటువంటి రాటుదేలిన రాజనీతి

ఎ జనార్దనం శ్రీకాకుళం

"అమ్మా – ఇందిరమ్మా – తిరిగిరా"

ఏది? దేశ ప్రగతి
రాదే! మళ్ళీ రమ్మన్నా
పొంచి వుందే – ఫాసిస్టు శక్తి
కాలం కొరకు – కనిపెట్టి వుంది
కరుడు గట్టిన – రక్కసి
మరచిపోమమ్మ – మప్పది ఒకటి
ఆదే అక్టోబరు – ఎనుబది నాలుగు
ఆరలేదు మాలో ఆశ
భారతమాత పుత్రిక – మా ఇందిరమ్మ
తీరలేదు – మాలో వేదన
అబలవు కాదు – నీవు సబలవే
రావమ్మ మర్లా – మరో జన్మలో
ఏ గర్భము ధన్యమో – నీవుద్భవించినా
గావమ్మా – మా అమ్మ ఇందిరమ్మ

పి సుభాషిణి అత్తి

కన్నీరు

ప్రియతమ నాయకురాలు, భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ముఖ చిత్రంతో వెలువడిన ఆంధ్ర పత్రిక చాలా అందంగా ఉంది ఆమెను చూస్తుంటే నా కంట కన్నీరు కారుతుంది ఇందిరాగాంధి ఫోటో ను ముఖ చిత్రంగా వేసిన వారికి నా ప్రత్యేక అభి-వందనములు

–మద్దు కామరాజు, ఆక్కుపల్లి

(66వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం 1908
శివలెంక శంభు ప్రసాద్
సంపాదకుడు
(1938–1972)

శుక్రవారం 14–12–84
శ్రీ రక్తాక్షినామ సం మార్గశిర బ షష్ఠి

సంపుటము – 77 : సంచిక – 15

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు	2–00
ఆరు మాసాల చందా	రు	55–90
పోస్టులో ఏడాది చందా	రు	111–80

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం విజయవాడ-520 003

విషయానుక్రమణిక

శ్రీకట్న లీలలు లో
తుల ఎ

కథలు :

సీరియల్ నవలలు :

వ్యాసాలు, శీర్షికలు :

చరిత్ర ఏమిటి? ఏమిటి సాధిస్తారు?

ఆంధ్ర ప్రదేశ్‌కి లోక్ సభలో 42 స్థానాలు ఉన్నాయి వీటికోసం జరగబోయే పోటీలలో 40 నేరుగా కాంగ్రెసు (ఐ), తెలుగుదేశం పార్టీల మధ్య జరగ గలవని పత్రికలలో వార్తలు తెలుపు తున్నాయి

అంటే పోటీ ఒక పక్క దివంగతురాలయిన శ్రీమతి ఇందిరా గాంధీ పార్టీకీ, మరొక పక్క చలన చిత్ర నటుడు స్థాపించిన తెలుగుదేశం పార్టీకి మధ్య జరగనున్నవన్నమాట

కాంగ్రెస్ (ఐ) పక్షాన ఇతర రాజకీయ పక్షాలు ఏవేవి ఉన్నాయో చెప్పటం కష్టం కాని తెలుగుదేశం వయిపున ముఖ్యంగా భారతీయ జనతా జనతా, మార్క్సిస్టు కమ్యూనిస్టు, భారత కమ్యూనిస్టు పార్టీలు ఉన్నాయని గట్టిగానే చెప్పవచ్చు ,

రెండవ వర్గం వారిని మిత్ర పక్షాలు అంటు న్నారు వారి మైత్రి యొక్క లక్ష్యం ఒకటే - మరణించిన తరువాత నయినా సరే శ్రీమతి ఇందిరా గాంధీ రాజకీయ పక్షాన్ని అపజయంపాలు చెయ్యటం

వారిది ఏక సూత్ర ప్రణాళిక

ఒకప్పుడు చక్రవర్తి రాజగోపాలాచారిగారు అప్పటి కాంగ్రెసు పార్టీని ఓడించటమే తమ ప్రధాన లక్షణంగా పెట్టుకున్నారు తమ లక్ష్యం నెరవేరటానికి ఆయన ద్రావిడ మున్నేట్ర కళగాన్ని వినియోగించటా నికి కూడా వెనుకాడలేదు రాజగోపాలాచారి గారు ఎవరికీ తీసిపోని జాతీయవాది మేదావి, గాంధీగారికి స్వయాన వియ్యం కుడు అటువంటివాడు జాతీయోద్యమానికి అనుగుణంగా ఉండని ఒక అపసరణ వాదుల రాజకీయ పక్షాన్ని వాడి నేటి తమిళనాడులో కాంగ్రెసుని గద్దె దింపారు ఆయన విధానం అప్పుడూ ఇప్పుడూ కూడా వివాదాస్పదంగా ఉండేది

అయితే ద్రావిడ మున్నేట్ర కళగమ్ వెనుక చాలా చరిత్ర ఉందన్న సంగతిని మరచిపోకూడదు ద్రాముక వెనుక ద్రావిడ కళగమ్, ద్రాక వెనుక జస్టిస్ పార్టీ ఉన్నాయని చరిత్ర కారులు చెబుతారు ద్రావిడ కళగమ్‌లో ఒక గొప్ప సంఘ సంస్కర్తగా, విప్లవ భావాలు కల వారుగా పేరు పొందిన రామస్వామి నాయకర్ గారు ఉండేవారు జసిస్ పార్టి సంగతి చెప్పనే అక్కరలేదు ఇందులో మహా న్నతులకి కొదువలేనే లేదు కొన్ని సిద్ధాంతాలని అనుసరించి వారు కాంగ్రెసు వారిని వ్యతిరేకించారేమో కాని వ్యక్తులుగా జస్టిస్ పార్టీ నాయకులు అందరి గౌరవాభి మానాలనీ చూర గొన్నవారు

అంతే కాకుండా, రాజగోపాలాచారి గారికి కాంగ్రెసు పార్టీ మీద కమ్యూనిస్టుల ప్రభావం పెరుగుతోందన్న అనుమానం (నిరాధారం కానిదే!) ఉండేది పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ లాగే కామరాజ నాడారు గారు కూడా వామ పక్ష వాదులమని అనిపించుకున్న వారిని తమకి పడని వారి మీద వాడుతూ ఉండే వారు భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకి దెబ్బ తగల రాదనే ఉద్దేశంతో రాజగోపాలాచారి గారు ద్రావిడ మున్నేట్ర కళగమ్‌ని వాడి అయినా సరే అప్పటి కాంగ్రెసుని ఓడించాలని అనుకున్నారు

(1955 లో ఆంధ్ర రాష్ట్రంలో శాసన సభ ఎన్నికలు జరిగినప్పుడు కూడా కమ్యూనిస్టులకి అపజయం కలిగించటానికి అందరూ ఏకమయ్యారు. ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులుగారు. సయితం ఈ లక్ష్యం నెరవేరటానికే కృషి చేశారు.)

1967 లో మదరాసులో ఓడిపోయిన కాంగ్రెసు అక్కడ మళ్ళీ కోలుకోనే లేదు. (ధీనికి శ్రీమతి గాంధీ కూడా కొంతవరకు బాధ్యులే.) కాని. పరిస్థితులు బాగా మారిపోయాయి రాజగోపాలాచారి గారు వ్యతిరేకించిన ధోరణులు కాంగ్రెసు పార్టీలోనే నశించటం మొదలు పెట్టాయి అసలు కాంగ్రెసు పార్టీయే పెద్ద పరిణామాలు చెందింది పాత కాంగ్రెసు పక్షం ముక్కలయిపోయి శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వాన్ని స్వీకరించిన వారి రాజకీయ పక్షం మిగిలింది ఈ రాజకీయ పక్షం 1969 నుంచి 1977 దాకా, మళ్ళీ 1980 నుంచి నేటి దాకా కేంద్రంలో అధికారంలో ఉంది (1977-80 కాలంలో కేంద్ర ప్రభుత్వాన్ని నిర్వహించిన జనతా కూడా నిజానికి కాంగ్రెసు అంశం కల రాజకీయ పక్షమే) దీనికి కాంగ్రెసు (ఐ) అనేపేరు స్థిరపడింది


కాంగ్రెసు (ఐ) జాతీయోద్యమం యొక్క ప్రధాన స్రవంతికి చెందిన రాజకీయ పక్షం శ్రీమతి ఇందిరా గాంధీ తండ్రీ, తాతా తమ జీవితాలని దేశాభ్యుదయం కోసం అంకితం చేసిన వారే శ్రీమతి గాంధీకి దుడుకుతనం అనతగినది ఎక్కువ పాళ్ళలోనే ఉన్నప్పటికీ ఆమె కూడా జవహర్‌లాల్ నెహ్రూ, మోతీలాల్ నెహ్రూ సంప్రదాయాలని గౌరవించిన వారే 1975 లో అత్యవసర పరిస్థితిని (తమ కేసు పోయినందుకు) విధించి నప్పటికీ స్వయంగా తామే దానిని 1977 లో తొలగించారు శ్రీమతి గాంధీ

ఒక్క మాటలో చెప్పాలంటే శ్రీమతి ఇందిరా గాంధీ తమకి బుద్ధి తెలిసి నప్పటి నుంచీ జాతీ యోద్యమంలో మునిగి ఉన్న వారే చివరికి ఆమె మతోన్మాదుల తుపాకి గుళ్ళకి బలి అయ్యారు కాంగ్రెసు (ఐ) లో ఇతర కాంగ్రెసు నాయకులు ఎవరూ ఉండలేక వేరే రాజకీయ పక్షాలలోకి వెళ్ళిపోవటం చేత ఆమె అస్తమయం అనంతరం లోక్ సభలో మెజారిటీ కల కాంగ్రెసు (ఐ) వారు ఆమె కుమారుడు శ్రీ రాజీవ్ గాంధీని తమ నాయకుడుగాఎన్నుకున్నారు

శ్రీ రాజీవ్ గాంధీకి రాజకీయాలలో పెద్ద అనుభవం లేదు ఆయన కాంగ్రెసు (ఐ) నాయకుడుగా ఎన్నికల ప్రచారం చేస్తున్నా కూడా ఆయన వెనుక నిలిచి ఉన్నది జన సామాన్యంలో బలహీన వర్గాల శ్రేయస్సుని కోరే నాయకురాలుగా పేరు పొందిన శ్రీమతి ఇందిరా గాంధియే శ్రీమతి ఇందిరా గాంధీ వ్యక్తిగా కొన్ని తప్పులు చేశారనటంలో సందేహం లేదు కాని. ఆమె ఎన్నో మంచి పనులు చేశారు ఈ మంచి పనుల వెనుక జాతీయోద్యమంలో గౌరవించబడిన సంప్రదాయాల బలం ఉంది

ఆమెని వ్యతిరేకించే రాజకీయ పక్షం చరిత్ర ఏమిటి? మిత్ర పక్షాల" ఏక సూత్ర ప్రణాళిక సాధించబోయేది ఏమిటి?

—సూరి



స్వయంసమృద్ధికీ ఒకరిపై ఆధారపడటానికీ మధ్యగల తేడాని మీరు తెలుసుకోగలరా?



గుర్తుందా పీఎల్-480?

ఆ రొట్టె తాలూకు రుచి ఎలా వుండేదో గుర్తుందా?

భారతదేశపు విత్తనాలు, అవి యీ దేశపు గడ్డపైనే అంకురించి, యీ దేశపు గాలులతో, వర్షాలతో, సూర్యరశ్మితో పండిన ఆ ధాన్యం తాలుకు రుచి మరి దానికి లేనేలేదు స్వయంసమృద్ధితో వచ్చే రుచి అది ఆధారపడటం నుంచి విముక్తి పొందిన స్వాతంత్ర్యపు రుచి అది

భారతదేశానికి వ్యవసాయం అన్నది కేవలం ఆహారానికి మూలధారం మాత్రమే కాదు అది భారతదేశపు అత్యంత ముఖ్యమైన ఆర్థిక కార్యక్రమం ఎందుకంటే దేశంలోని 75% జనాభా ప్రత్యక్షంగా దానిపై ఆధారపడతారు గనక. అది ముఖ్యమైన పరిశ్రమలైన బట్టల పరిశ్రమ, పంచదార, టీ లాంటి వాటికి కీలకమైన ముడి పదార్థాలను సరఫరా చేస్తుంది గనక అందుకే మరి ఎంతో ముందుగానే స్వయం సమృద్ధికి బీజాలు నాటాం మేం మంచి నాణ్యత గల విత్తనాల సరఫరా, 1981–82 లో 29 లక్షల క్వింటాళ్ళయితే, అది 1983-84 లో 57 లక్షల క్వింటాళ్ళకి పెరిగింది

రియాతీగా లభించే రసాయనిక ఎరువుల సరఫరా, 1961-62 లో 2,94,000 టన్నులైతే, అది 1983–84 నాటికి 70,00,000 టన్నులదాకా పెరిగింది నీటి వనరుల సదుపాయాలు 1950–51 లో 230,00,000 హెక్టార్లకి అందితే, అవి 1983–84 నాటికి 640,00,000 దాకా పెరిగాయి. గ్రామీణ ప్రాంతాలలో గల జాతీయ బ్యాంకుల 24,000 శాఖలద్వారా అందజేసిన వ్యవసాయిక ఋణం రూ 4,500 కోట్లకు పెరిగింది రైతులకు, మద్దతు యిచ్చే ధరలు వస్తున్నాయి గనక, కష్టార్జితపు ధరలకు తెగనమ్ముకోనక్కర్లేదు వాళ్ళు. ఇవన్నీ యిలా ఉన్నాయి గనకనే, 1950–51 లో కేవలం 500,00,000 టన్నులు మాత్రమే పండించగలిగితే, మరి 1983–84 లో ఉవ్వెత్తున పైకెగసినంతగా 1500.00,000 టన్నుల ఆహారధాన్యాలను పండించగలిగాం

అంటే, సరాసరి పెరుగుదల రేటు 2 6% అయింది, అంటే యిది మరి జనాభా పెరుగుదలకన్న ఎక్కువన్నమాట

మరి అది ఎక్కువగా వుండవలసిందే

ఇదంతా సాధించాలంటే, మన జనాభా పెరుగుదలకన్న, మన వ్యవసాయిక ఉత్పాదన మరింత త్వరిత గతిలో పెరగాలి, కరువు కాటకాలు మళ్ళా మన గడపలో కాలిడకుండా ఉండటంకోసం, జాతీయ విస్తృతమైన, సమీకృతమైన దీర్ఘకాలపు పరిశ్రమ అవసరం ఇది కేవలం ఒక శక్తివంతమైన, సుసంఘటితమైన కేంద్ర ప్రభుత్వం వల్లనే అవుతుంది సాధ్యం మరి అటువంటి శక్తివంతమైన, సుసంఘటితమైన కేంద్ర ప్రభుత్వాన్ని సాధ్యం చేయగలిగేది కేవలం కాంగ్రెస్ (ఐ)

ఆకలి, బీదరికం వీటికి బదులు ఎంచుకునేందుకు వుందిక కాంగ్రెస్ (ఐ) కేవలం కాంగ్రెస్ (ఐ) మాత్రమే మీ కంచాల్ని కడుపునిండా తిండితో నింపుతుంది

అంతటి తేడాని తేగలుగుతుంది మీ వోటు

భాగ్యానికి, బీదరికానికి మధ్యన గల ఆ తేడాని

కాంగ్రెస్ (ఐ) కి యిచ్చే మీ ఆ వోటు

భాగ్యమా? బీదరికమా? దీన్ని నిర్ణయించేది మీ వోటు.

భాగ్యానికి చేయూత నివ్వండి.

Issued by Chandulal Chandrakar, General Secretary, A I C C , 24, Akbar Road, New Delhi 110 011 Rediffusion/AICC/6s/TL

రెండు వేల మందిని బలిగొన్న హింస!

మన కళ్ల ముందు జరిగేంత వరకు మనకు హింస అంటే ఏమిటో సరిగా తెలీదు దూరంగా ఎక్కడో నికరాగువా లేక హాన్డ్యురాస్ లేదా మరెక్కడో కావచ్చు ప్రజలు చంపబడుతున్నారని చదువుతూ ఉంటాము లెబనాన్‌లోనో లేక మన దేశంలోనే ఒక ప్రాంతంలో ఉదాహరణకి అస్సాంలో, అలాంటి మారణ హోమం జరిగిందన్న వార్త చదివి ఆ పేజీ తిప్పి మరో వార్త చదివేంత వరకూ ఒకటి రెండు క్షణాలు కలత చెందుతాం దారుణాలు అనేవి భూకంపాలు లేదా రైళ్లు పడిపోవడం వంటి వాటి వల్ల ఎక్కడో జరుగుతుంటాయను కుంటాము కానీ మీ ఎదురుగానే, మీ ప్రక్కనే హింస వాని భయంకర రూపాన్ని ప్రదర్శించేంత వరకూ దాన్ని గురించి మీకు తెలీదు శ్రీమతి గాంధీ హత్యా నంతరం దాదాపు నా గదిలోనే అలాంటిది జరిగినట్లు నా కనిపించింది

శ్రీమతి గాంధీ దారుణంగా హత్య చేయబడ్డారన్న వార్త అశనిపాతంలా ప్రజలని తాకిన కొన్ని గంటలలో హింస ఏ విధంగా కొత్త ఢిల్లీలో చెలరేగిందో దౌర్జన్యానికి ఎలా దారి తీసిందో వివరిస్తూ మరొక సందర్భంలో నేను రాసాను పట్ట పగలే చీకట్లు అలుముకున్న ఆ బుధవారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఎక్కడ చూసినా అంతా అదుపులో ఉన్నట్లే కనిపించింది ఆ సమయంలో నేను ఒక సిక్కు నడుపుతున్న స్కూటరుపై నగరంలోకి వెళ్లాను అఖిల భారత వైద్య సంస్థ, కన్నాట్ ప్లేస్‌ల వద్ద గుంపులుగా ఉన్న వారితో లేశమ యినా భయం లేకుండా అతను కలిసి పోగలిగాడు కానీ ఆ రోజు సాయంత్రం 6 గంటల నుంచి జన సమూహాలు అసహ్యమైన రీతిలో వాహనాలని ఆపి ఒక జాతికి చెందిన వ్యక్తులను బలవంతంగా వారి వాహనాల పైనించి క్రిందికి లాగివేయడం ప్రారంభించారు మొదట కేవలం వారిని తరిమి వేయడం వరకే పరిమితమైన ఆ పరిస్థితి మరి కొద్ది సేపట్లోనే వారిని కొట్టడం ప్రారంభమయి, చీకట్లు కమ్మే వేళకు వారిని చంపడం ఆ మృత దేహాలకు నిప్పు పెట్టడం వరకూ పెరిగి పోయింది నేను ఉన్న ప్రాంతంలో మాత్రం ఈ హింసాకాండ జరగలేదు ఎందుకంటే మా పొరుగున కొద్ది మంది సిక్కులు మాత్రమే ఉన్నారు మర్నాటికి ఈ హింసాకాండ మా ప్రాంతానికి కూడా పాకింది ఉన్న కొద్ది మంది సిక్కుల ఇళ్లను ధ్వంసం చేసి దోపిడీ చేశారు నేను ఈ హింసాకాండను నిస్సహాయంగా చూస్తుండి పోయాను ఆ సమయంలో ఎవరైనా ఏమీ చేయలేరు వారు కేవలం ఒక జాతివారి ఇళ్ల జోలికి తప్ప ఇతరుల ఇళ్ళు గాని, ఆస్తినిగానీ ముట్టుకోలేదు వాళ్ల మొహాలు కోపోద్రిక్తులైన వారి మొహాలలాగా లేవు వారి పనేదో వారు నిశ్చింతగా చేసుకు పోతున్నట్లు ఉన్నారు అన్నిటి కంటే ఇది చాలా భయంకరమైన విషయం నేను మొట్ట మొదటిసారిగా హింస అంటే ఏమిటో దగ్గర నించి చూడగలిగాను వారు చేసేది వ్యాపార సరళిలా, ఒక పథకం ప్రకారం చేస్తున్నట్లు వారి పనిలో వారు పూర్తిగా నిమగ్న మైనారు ఒక దశలో వాళ్ల నాయకుడు చేస్తున్న పని ఆపి రోడ్డు దాటి వెళ్లి 'టీ' త్రాగి వచ్చి రెట్టింపు ఉత్సాహంతో తిరిగి తన పనిని మొదలు పెట్టాడు


నిన్న ఒక జాతి వారి మీద జరిగింది రేపు మరొకరి మీద జరగవచ్చు హింసాకాండకు కళ్ళు ఉండవు శాశ్వతమైన శత్రువులు ఉండరు హింస కోసం హింస, హత్య కోసం హత్య అని హిట్లర్ తన నల్ల చొక్కా అనుచరులకి ఎలా తర్ఫీదు ఇచ్చాడో ఇదీ అలాగే ఉన్నది ఇక్కడో రాయి, అక్కడో ఇనుప కడ్డీ, ఇక్కడో విరిగిన చెయ్యి, అక్కడో పగిలిన తలకాయ, ఫాసిజమ్ ఈ విధంగా ప్రారంభ మవుతుంది హింస మీదే హింస బతుకుతుంది

ఒక్క పిరోజ్ గాంధీ మరణం తప్ప 1948 నుంచి మిగతా గాంధీల మరణాలు దౌర్జన్య సంఘటనలతో కూడినవే దానికి
మొట్ట మొదట బలైన వ్యక్తి మహాత్మా గాంధీ స్వయం కృతాప రాదమే అయినా సంజయ్ గాంధీ మరణం కూడా ఒక విధంగా బలవన్మరణమే ఈ దారుణమైన హత్యల జాబితాలో శ్రీమతి గాంధీ మరణం చోటు చేసుకొంది మొత్తం కుటుంబాలనీ, జాతులనీ మింగేసేంత వరకూ దేశంలో ఈ వరుస హత్యల మారణకాండ ఆగదని పిస్తున్నది

శ్రీమతి గాంధీ భారత దేశాన్ని పటిష్టం చేశారని అంటారు ఆ మాట మీద నాకు అంత నమ్మకం కలగడం లేదు శ్రీమతి గాంధీ హత్య జరిగిన తర్వాత కొన్ని రోజుల పాటు దేశ పరిస్థితి పై మాట కనుగుణంగా లేదు ఏ ప్రభుత్వ కార్యాలయాలూ పని చేయలేదు టెలిఫోన్‌లు పలకలేదు పోలీసువారు దీర్ఘ కాలం సెలవలు తీసుకొని వెళ్లి పోయారు నగరం తగల బడిపోతున్నా పట్టించుకొన్నవారు లేరు ఇతర ప్రాంతాల్లో ఏం జరిగిందో నాకు తెలీదు గాని దేశ రాజధానిలో మాత్రం ఏ విధమైన ప్రభుత్వమూ లేదు పోలీసు కమీషనర్ నించి హోమ్ కార్యదర్శి దాకా వేరే ఏ పనికీ తీరిక లేనట్లు శ్రీమతి గాంధీ అంత్యక్రియల హడావుడిలో నిమగ్నమై పోయారు ఏ ప్రభుత్వం అయినా ఆ దేశంలోని ప్రజల కంటే బలమైనది కాలేదు ఏ ప్రభుత్వం అయితే సంక్షోభం ఏర్పడినప్పుడు పని చేయలేదో ఆ ప్రభుత్వం నేల మీద పడిందాకా తెరుచుకోని గాలి గుమ్మటం వంటిది రెండు వేల మందిని ఢిల్లీలో హత్య చేసేంత వరకూ ప్రభుత్వం ఏం చేస్తున్నదో తెలీలేదు

భారత దేశంలోని వ్యవస్థలన్నీ అవసాన దశలో ఉన్నాయి మొట్ట మొదట రాజ్యాంగం మీద అనంతరం సామర్థ్యం, సంక్షేమం కోసం కాకుండా అధికారులకు అనుకూలంగా ఉండే పాలనతో పరిపాలనా యంత్రాంగం పైనా, న్యాయ వ్యవస్థ మీదా గత పదేళ్లుగా వరుసగా దాడులు జరిగాయి అందువల్ల దేశం బలహీనం అయింది దౌర్జన్యవాదులకు ఈ విషయం తెలుసు. హత్యలు దౌర్జన్య కాండలు జరిపి వారు హాయిగా తప్పుకో గలరు ఇది రాసే సమయానికి రాజధానిలో హింస ప్రజ్వరిల్లి పక్షం రోజులు అయింది దానికి గురైనవారు నేరస్తుల పేర్లు పోలీసులకు తెలియ జేసినా కూడా ఇంత వరకూ ఏ ఒక్క వ్యక్తినీ అరెస్టు చెయ్యలేదు జరిగిందేమిటంటే ప్రధాన మంత్రి స్థానంలో ఆమె కుమారుణ్ని కూర్చో పెట్టడం అంతే కాదు ఈ వంశ పారంపర్య పరిపాలన (ప్రజా స్వామ్యంలో అదొక శాపం వంటిది) మరొకసారి దేశాన్ని కాపాడిందని అదే పనిగా రాసే పత్రికా రచయితలు ఉపశమనాన్ని పొందారు తస్మాత్ జాగ్రత్త! □

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

వ్యక్తిగతం



ప్రముఖ కాంగ్రెసు వాది స్వాతంత్ర్య సమర యోధుడు గొప్ప మానవతావాది మజీ ఉప ప్రధాన మంత్రి శ్రీ యశ్వంతరావు బల్వంతరావు చవాన్ (71) నవంబరు 25 రాత్రి కొత్త ఢిల్లీలో మరణించారు. ఆయన గొప్ప రాజనీతిజ్ఞుడిగా పేరు తెచ్చుకున్నారు. చిన్న వయసులోనే తమ 43 వ ఏట మహారాష్ట్రకి ముఖ్యమంత్రి అయినారు. కేంద్రంలో ఆర్థిక రక్షణ దేశీయాంగ విదేశ వ్యవహారాల శాఖలని సమర్థవంతంగా నిర్వహించారు. జనతా ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నాయకునిగా వ్యవహరించారు. కొంత కాలం అర్స్ కాంగ్రెస్‌లో ఉన్నా తిరిగి ఇందిరా కాంగ్రెస్‌కి మారారు. దానిని ఆయన స్వగృహానికి తిరిగి వచ్చినట్లు భావించారు. 8 వ ఆర్థిక సంఘం అధ్యక్షుడిగా ఉండి తమ పదవీ బాధ్యతలని చక్కగా త్వరిత గతిని నిర్వర్తించారనే ప్రశంస నందుకున్నారు. కొన్ని సంవత్సరాల కిందటే ఈయన భార్య గతించారు. వీరికి సంతానం లేదు.



స్వెట్‌లానా అల్లిల్యుయేవా (58) జోసెఫ్ స్టాలిన్ కుమార్తె. ఈమె 17 సంవత్సరాల కిందట రష్యా నించి బయటపడి అమెరికాలో ఆశ్రయాన్ని సంపాదించుకుని వెళ్ళిపోయారు. అక్కడికి వెళ్ళిన తర్వాత తమ పాస్‌పోర్ట్‌ని దహనం చెయ్యడమే కాకుండా సోవియట్ పౌరసత్వానికి కూడ తిలోదకాలిచ్చారు. ఈమె అమెరికాని పొగుడుతూ సోవియట్ ప్రభుత్వాన్ని తెగడుతూ ఎన్నో ప్రకటనలు ఇంటర్వ్యూలు కూడా ఇచ్చారు. అమెరికాలో విలియం విస్లీ పీటర్స్ (72)ని పెళ్ళి చేసుకుని మూడేళ్ళకి విడాకులిచ్చారీమె. వీరిద్దరికీ పుట్టిన అమ్మాయి ఓల్గా (13) ప్రస్తుతం తల్లి వెంబడే వుంది. ఈ తల్లీ కూతుళ్ళిద్దరికీ సోవియెట్ పౌరసత్వం ఇవ్వడానికి సుప్రీం సోవియెట్ ప్రిసీడియమ్ అంగీకరించింది. రెండేళ్ళ కిందట ఈమె అమెరికాని కూడా తీవ్రంగా దుయ్యబట్టి లండన్ చేరుకున్నారు. ఓల్గాకి కేంబ్రిడ్జిలో సీటు కూడా దొరికింది. కానీ ఉన్నట్టుండి చడీ చప్పుడు లేకుండా కొన్ని వారాల కిందట బ్రిటన్‌ని వదిలేసి తిరిగి రష్యాకి వెళ్ళిపోయారు. రష్యాలో ఉన్న తమ కుమారుడు కుమార్తె (మొదటి భర్తకి పుట్టినవారు)లని మనమడు మనుమరాలిని చూడాలన్న కోరికని అణచుకోలేక వచ్చినట్లు ఆమె చెప్పారు. రష్యా నించి అమెరికా వెళ్లడం ఒక బోనులో నించి మరొక బోనులోకి వెళ్ళినట్లుందని ఆమె అన్న మాటల్ని ఎవరూ పెద్దగా పట్టించుకోడం లేదట. అంతే కాక ఈమెనో మతిస్థిమితం లేని వ్యక్తిగా అక్కడి వారు భావిస్తున్నారట.

వారఫలం

14-12-1984 శుక్రవారం మొదలు 20-12-1984 గురువారం వరకు.

★ **మేషం :** ఏదో పొరపాట్లు జరుగుతుంటాయి వానిని సరిదిద్దు కొంటుంటారు ఏమయినా వ్యాపారమందుగాని, ఉద్యోగ మందుగాని, ధనం సర్దుబాటు చేయుట యందుగాని, నల్గురను ఆదరించుట యందుగాని అధిక శ్రద్ధ అవసరం స్త్రీలకు ఎంతో కాలంగా రాక నిలచిన ప్రమోషన్ అందటం గమనార్హం

★ **వృషభం :** బంధు తాకిడి అధికం మిత్రులు కూడా చెప్పక చేయక హటాత్తుగా యింట జేరుతారు బంధు వర్గీయులతో శుభ కార్య ప్రస్తావనలు అందు మూలక మనస్తాపాలకు ఆస్కారం ఉండవచ్చు కాన, జాగ్రత్త అవసరం గదా! దూర ప్రయాణాలు కూడా కొందరి విషయంలో చెప్పదగిన అంశం స్త్రీలకు ప్రయాణాలుంటాయి. సాధ్యమైనంతలో ఆపుకోవచ్చు

★ **మిధునం :** అధికారుల ఆదరణ, ఆర్థికంగా మేలు పొందటం, శుభ కార్య తత్పరత, నూతనాంశాలు గ్రహించుటకు అనుకూల వారం సంగీత సాహితీ పరంగా పరిశ్రమ చేసే వారికి సదవకాశాలు లభ్యం కాగలవు స్త్రీలకు కళారంగానుకూలం, ఆర్థిక లాభం వ్యవహార రీత్యా మేలు చేకూరగల వారం గ్రహించండి

★ **కర్కాటకం :** లలిత కళా ప్రావీణ్యత ప్రకాశిస్తుంది చాల మందికి క్రయ విక్రయానుకూలత, ప్రయాణానుకూలతకు అవకాశమున్నది ఎంతో కాలంగా రాని డబ్బు చేతికందగల అవకాశమున్నది. గ్రహించండి స్త్రీలకు ఉదోగమందు యిటీవల లేని హాయి ప్రశాంతత చిక్కుతుంది రాజకీయంగా కూడా కొంత మేలే

★ **సింహం :** అన్ని విధాలా మేలు జరుగుతుందని ఆర్థికంగా ప్రశాంతత చిక్కుతుందని, సాహితీ రంగాన సర్వానుకూలత చేకూరుతుందని ఆటపాటల్లో అనుకూలత చిక్క గలదని వేరే చెప్ప నవసరంలేదు గ్రహానుగుణ్యత గలవారం స్త్రీలకు వస్తు సేకరణకు, నగలు సేకరించుకొనుటకు అనుకూల వారం

★ **కన్య :** ఆర్థికంగా అనుకూల వారం అప్రయత్నంగా ధన లబ్ధి గలదు అధికారి వర్గం అభిమానం సేకరించుకోగలరు స్త్రీలకు ధనలోపం లేక, కుటుంబానందంతో ఆరోగ్య భాగ్యంతో వారం గడచిపోతుంది గ్రహించాలి

★ **తుల :** అవసరాలకు ద్రవ్యం అందుతుంది అన్ని రంగాలలో సుముఖత ఏర్పడుతుంది రాజకీయ రంగాన మీ ప్రతిష్ఠ హెచ్చుతుంది నలుగురిలో మంది మిమ్ము మెచ్చుకొనేలాగు ప్రవర్తింప గలుగుతారు స్త్రీలకు రాజకీయంగా అనుకూలం, ఉద్యోగరీత్యా మేలు

★ **వృశ్చికం :** సాటివారి పోటీ అన్ని రంగాలలో ఎదుర్కొన వలసిన అగత్యం ఏర్పడుతుంది ఉద్యోగం కొరకు చేసిన యత్నాలు ఫలదాయకం కాగలవు రాజకీయ వాదులతో పరిచయం ఏర్పడుటే కాక, ఆశించిన మేలు చేకూరుట యందు ఆక్షేపణలేదు స్త్రీలకు అవసరాలకు ద్రవ్యం అందటం, శుభ కార్య చర్చల కవకాశం గలవారం

★ **ధనుస్సు :** తాగాద తంటాల జోలికి పోకండి అలాంటి వ్యవహారాలుండవచ్చు గ్రహస్థితియు అట్లున్నది ఎంత శ్రమించినా ప్రయోజనం లేదనిపిస్తుంది బంధు విరోధం తెచ్చుకోకండి ప్రయాణాలందు జాగ్రత్త పడవలసిన అవసరం ఎంతైనా ఉన్నది స్త్రీలకు ఉద్యోగమందు ఆశించిన 'ప్రమోషన్' లభించవచ్చు


★ **మకరం :** నాలుగు విధాలా మీకు అనుకూలత గల వారం ధనాదాయానికి ఎలాంటి లోపం లేని వారం కళా సాహితీ రంగాలలో నూతనావకాశాలు లభ్యం కాగల సమయం పత్రికా లేఖనమందు పేరు ప్రతిష్ఠలు లభించగల వారంగా గ్రహించి మెలగండి స్త్రీలకు బంధు వర్గీయులకు సహాయ పడవలసిన సమయం, అపవాదులకు దూరంగా సంచరించాలి

★ **కుంభం :** బంధువులు యింటికి రానున్నారు బాగా శ్రమించ వలసిన సమయం వృత్తి యందు పెంపు ప్రయాణ మూలంగా మేలు, క్రయ విక్రయాలందు అనుకూలత చెప్ప దగిన ముఖ్యాంశాలు స్త్రీలకు సాహితీ రంగాన ప్రతిభ వికసించటం, తద్వారా ఆదాయం ఏర్పడటం గమనింప దగిన అంశం

★ **మీనం :** నూతన మిత్ర పరిచయం, ఆరోగ్య మందభివృద్ధి, వృత్తి యందు వికాసం, యత్న కార్య సిద్ధికి అవకాశం గల వారం కానివారు సహితం తలవంచగలరు ఎంతో కాలంగా, ఎంత యత్నించినా చేతి కందని ద్రవ్యం హటాత్తుగా లభ్యం కావటం గమనింప దగిన అంశం స్త్రీలకు ఉద్యోగమందు 'ప్రమోషన్' సాటివారిలో ప్రతిష్ఠ లభ్యం కాగల ఉత్తమ సమయంగా గ్రహించాలి

–విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి.

ఇంగ్లండు, అమెరికా దేశాలకన్న, అధికతమమైన అభివృద్ధి రేటుగల దేశమేదో సరిగ్గా ఊహించి చెప్పగలరా మీరు ?



అది భారతదేశం గత అయిదు సంవత్సరాలలో ఇంగ్లండుది — 0.3%, అమెరికాది 1.2%, మరి దీంతో పోల్చిచూస్తే భారతదేశపు సాలీనా సగటు పారిశ్రామిక అభివృద్ధి రేటు 4.9%

మీరిది ఊహించగలిగారా? ఊహించి వుండకపోవచ్చు ఏదీ నమ్మనివారికి, పాషండులకి యిది సూటైన సమాధానం కాదూ? భారతదేశాన్ని ఖర్చు రాసేసిన నిరాశావాదులకి హేళనచేస్తూ చురకలు వేస్తూ రాసేవారికి యిది సూటైన సమాధానం కాదూ?

చిన్న మచ్చనే దగ్గరగా సూక్ష్మంగా చూసే అయోమయపు రాయుళ్ళకి, వాళ్ళ దృష్టికి గ్రహణం పట్టి, భారతదేశపు ఉజ్వలమైన ఆ వైపుకు చూడలేరు—వారికి యిది సూటైన సమాధానం కాదూ? భారతదేశం విషయంలో, తీసివేతల్ని పేర్చడం తప్ప కూడికల్ని లెక్కలోకి తీసుకోని గణాంక వేత్తలకి యిది సూటైన సమాధానం కాదూ?

అవును తప్పకుండాను భారతదేశాన్ని ఖర్చు రాసెయ్యలేరు యిక ఎవ్వరూ

స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, బట్టలు, పంచదారలాంటి కొన్ని పరిశ్రమలకే పరిమితమైన వలస రాజ్య ఆర్థిక విధానానికి వారసులం అయ్యాం, మరి దాని నుంచి ఎంతెంతో ముందుకు వచ్చాం యిక

శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో భారతదేశపు జనశక్తి సంఖ్య, అమెరికా, రష్యా దేశాలను మినహాయిస్తే, అది అత్యంత అధికం, అంటే మనది మూడవ స్థానం బొగ్గు ఉత్పాదన, 1979-80 లో 1040,00,000 టన్నులైతే, అది 1983-84 నాటికి 1380,00,000 టన్నులకి పెరిగింది

క్రూడ్ ఆయిల్ ఉత్పాదన, అదే కాలంలో 120,00,000 టన్నుల నుంచి 260,00,000 టన్నులకి పెరిగింది

ఇంజనీరింగ్ పరిశ్రమ, పారిశ్రామిక క్షేత్రంలో 27% ఉపాధిని కల్పిస్తోంది, రూ 900 కోట్ల విలువగల అత్యాధునికమైన యంత్ర సామాగ్రిని ఎగుమతి చేస్తోంది మరి భారతదేశం ప్రపంచంలోని ముఖ్యమైన పారిశ్రామిక దేశాలలో ఒకటిగా పరిగణింపబడుతోంది

అయినా మనం యింకా ఎంతో ముందుకు వెళ్ళవలసి వుంది

దిగుమతులను మినహాయించుకోవడానికి, పెట్రోలియమ్, రసాయనిక ఎరువులు, సిమెంటు, ఉక్కు, అల్యూమినియమ్ వీటిలో ముఖ్యమైన పెరుగుదలను సాధించాలి

ఎక్కువ విలువగల వాటి ఎగుమతులు, తక్కువగా ముడిపదార్థాలు, వీటిని సాధించేందుకు దూసుకుపోవలసిన అవసరం ఉంది మరి వీటన్నిటికీ, పెట్టుబడిని ప్రోత్సహించే సుస్థిరమైన రాజకీయ వాతావరణం కావాలి ఈ స్థిరత్వాన్ని యివ్వగలిగేది ఎవరని ?

మరి '77, '79 సంవత్సరాల మధ్యకాలంలోని యదార్థాల భోగట్టా పరిశీలిస్తే తెలిసిందిది— ప్రతిపక్షం వారు, పారిశ్రామిక సుస్థిరత మాట అటుంచి తమ తాలూకు స్థిరత్వాన్ని సహితం పొందుపరచుకోలేకపోయారని

మరి '77 దాకా, ఆ తర్వాత '79 నుంచీ యిప్పటిదాకానూ యదార్థాల భోగట్టా పరిశీలిస్తే తెలుసుకునేదేమంటే యీ స్థిరత్వాన్ని యివ్వగలిగింది కాంగ్రెస్ (ఐ) అనీను కేవలం కాంగ్రెస్ (ఐ) మాత్రమే ఎందుకంటే, కేవలం కాంగ్రెస్ (ఐ) కి మాత్రమే దూరదృష్టి, అంతర్జాతీయ దృక్పథం వున్నాయి, దాంతోబాటే అభివృద్ధికి ప్రణాళిక వెయ్యడమే కాకుండా, దాన్ని సాధించగల, పెంపొందించగల నిజాయితీ వున్నాయి


కాంగ్రెస్ (ఐ) లేకపోతే మిగిలేది ప్రతిష్టంభన, అయోమయం

మరి దాన్ని నిర్ణయించేది మీ వోటు అంతటి తేడాని తేగలుగుతుంది మీ వోటు

అభివృద్ధికీ, ప్రతిష్టంభనకి మధ్యన గల ఆ తేడాని

కాంగ్రెస్ (ఐ) కి యిచ్చే మీ ఆ వోటు

అభివృద్ధా? ప్రతిష్టంభనా? దీన్ని నిర్ణయించేది మీ వోటు.



అభివృద్ధికి చేయూత నివ్వండి.

Issued by Chandulal Chandrakar, General Secretary, A I C C , 24, Akbar Road, New Delhi 110 011 Rediffusion/AICC/7s/TL R

సీరియల్

కాగితప్పడవలు

యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

సుమతి బస్సుస్టాండు నుంచి రిక్షా కట్టించుకుని వాల్తేరు స్టేషను చేరింది అక్కడ ఓ అరగంట పుస్తకాల షాపు వద్ద నిల్చున్నాక టిక్కెట్లు తీసుకుని ఆదరా బాదరాగ వచ్చేడు రెండు టిక్కెట్లు తీసుకుని అతడి చేతిలో ఓ ఎయిర్ బాగుంది ఆసరికి గోదావరి ఎక్స్‌ప్రెస్ ప్లాట్‌ఫారమ్ మీద ఉంది

సుమతి! నువ్వు ఈ టికెట్టు తీసుకుని ట్రెయిన్ ఎక్కిపో నేను నీ పక్క పెట్టె ఎక్కుతాను ఈ స్టేషనులో ఇద్దరం ఒకే పెట్టెలో ఉండడం ఎవరైన చూస్తే బాగుండదు – ఏం?

నాకు బయంగ ఉంది! ఈపాటికి మా వాళ్ళు నా గురించి వెతుకుతున్నారేమో

బాగుంది – ఇప్పుడు అట్లాంటి ఆలోచనలేమి పెట్టుకోక బండి ఎక్కేసెయి – ట్రెయిను టైమయిపోతూంది కూడ నేను తునిలో నీ పెట్టెలోకి వస్తాలే అన్నవరంలో ఇద్దరం దిగిపోదాం వెళ్ళు మరి

సుమతి టిక్కెట్టు తీసుకుని బితుకు బితుకుమంటు పోయి కాస్త ఖాళీగా తోచిన ఓ సెకండ్ క్లాస్ పెట్టె ఎక్కింది ఆ పెట్టెకు కాస్త దూరంలో రావు ఎంచున్నాడు బండి కదలగానే ఆ పక్క పెట్టె ఎక్కడానికి

ఇంతలో జయలక్ష్మి రామారావు ప్లాట్‌ఫారమ్ మీదకు వచ్చేరు ఆఫీసులనుంచి లోకల్ ట్రెయిను ఎక్కడానికి రావు అగుపించేడు లోన గుండె బయంతో కుదించుకో పోతున్నా ఎలాగో పలకరించేడు రావు

ఏం రావు – ఎక్కడికేనా ప్రయాణమా? జయలక్ష్మి పలకరించింది

అవునండి – అనకాపల్లి వెళుతున్నాను మా వాళ్ళింటికి

ఇంతలో బండికి సిగ్నల్ ఇచ్చేరు గార్డు విజిల్ ఊదేడు రావు తొందరగ ఎదురుగనున్న పెట్టె ఎక్కేసేడు

జయలక్ష్మి రామారావు మూడవ నంబరు ప్లాట్‌ఫారమ్‌మీదకు పోయేరు తమ బండి ఎక్కడానికి

జగ్గారావు బండిలో కిటికీ వద్ద కూర్చుని విలాసంగ సిగరెట్టు కాల్చుకుంటున్నాడు అతడి బుర్రలో ఏవేవో ఆలోచనలు తిరుగుతున్నాయి అన్నవరంలో పెండ్లిలో స్నేహితులతో పేకాట ఆడాలి పెండ్లికి వచ్చిన ఆడపిల్లల్ని కాస్త అల్లరి చేయాలి అతడి ఆలోచనలు అలా రసవత్తరంగ సాగుతున్నాయి

ట్రెయిను తుని స్టేషను చేరింది కాఫీ త్రాగుదామని జగ్గారావు బండ దిగేడు కాఫీ త్రాగి సిగిరెట్టు ముట్టించి అలా బండిని, బండిలోని మనుష్యుల్ని పరికించి చూస్తూ తిరుగు తున్నాడు హఠాత్తుగ జగ్గారావు సమతిని చూసేడు భయం భయంగ చూస్తూ కూర్చుంది

జగ్గారావు ఆశ్చర్యపోయేడు సుమతి ఎక్కడికి ప్రయాణమైంది చెప్మా పరిశీలించి చూసేడు ఆమె ప్రక్కన ఆమె అక్కలుగాని తండ్రిగాని లేరు ఇంతలో రావు తొందరగ గ్లాసులో కాపీ తీసుకుని వచ్చి కిటికీలోంచి సుమతికి గ్లాసు అందించేడు

'నాకు కాపీవద్దు – త్రాగాలని లేదు

ఫరవాలేదు – తీసుకో

సుమతి కండ్లెత్తింది జగ్గారావుని చూసింది బయంతో వణికిపోయింది గ్లాసును జారవిడిచింది గ్లాసు ప్లాట్‌ఫారమ్ మీదపడి విరిగిపోయింది సుమతి బండిలోనికి పోయింది మరో ప్రక్కకి సుమతి ఎందుకలా భయపడింది అని తలతిప్పేడు రావు

ఆ సరికే జగ్గారావు ముందుకు ఉరికి రావు చేతిని పట్టుకున్నాడు

ఏమిరా చొక్కారావు – ఎక్కడికిరా ఈ ప్రయాణం? సుమతేమి నన్ను చూసి అలా భయపడిపోయి లోన దాక్కుంది

నాకు సుమతి సంగతి తెలియదు

వెధవా! నీకు తెలియదు – నిజం చెప్పకపోయెవా నిన్నిక్కడే చంపేస్తాను బక్క వెదవా!

చొక్కారావు నిజంగ భయపడిపోయేడు చొక్కారావు సన్నగ, మామూలు ఎత్తులో ఉంటాడు జగ్గారావు బాగా పొడగరి పైగ బలిష్టుడు రౌడీ

'అన్నవరం పోతున్నాం– అక్కడ

అక్కడ చెప్పు '

పెండ్లి చేసుకుందామను కుంటున్నాను

ఓరి వెధవా– దర్జీ పని చేసుకుని బ్రతికే వాడివి నీకు పెద్దింటి వారి అమ్మాయి కావల్సి వచ్చిందా? దాని రవికలు, లంగాలు కుట్టి దానితో పరిచయం చేసుకుని ఇలా లేవదీసుకుని పోతున్నావా? ఎన్నాళ్లయింది మీ ఇద్దరి మధ్య సాగుతుంది ఈ ప్రేమాయణం

"ఏమీలేదు గురు! దేముడి మీద ఒట్టు నేను సుమతిని తాకనైనా తాకలేదు నన్నుపెళ్ళి చేసుకునేందుకే ఒప్పించేను– ఇలా వచ్చింది

ఇంతలో బండికి గంట కొట్టేరు టైమయిందని

"సరే కొత్తవలస తిరిగిరా– నీ ఎముకలు విరగ గొడ్తాను అమాయికమైన అమ్మాయిని లేవదీసుకు వస్తావా– రాస్కెల్ జాగ్రత్త! అనివాడని

జరిగిన కథ–6: రామారావుని తమ ఇంటికి భోజనానికి ఆహ్వానించింది జయలక్ష్మి. అతనిని తన కుటుంబ సభ్యులకు పరిచయం చేసింది. రామారావు ఇంటికి వెళ్ళింది జయలక్ష్మి. అక్కడ ఆమెను తన కుటుంబ సభ్యులకు పరిచయం చేసాడు రామారావు. పార్వతి పెళ్ళి జరిగి పోయింది. జయలక్ష్మి తన చెల్లెలు సుమతి ప్రవర్తన గురించి రామారావు దగ్గర చెప్పి బాధ పడుతుంది. సుమతి జగ్గారావుతో లేచి పోయి ఉంటుందని భావిస్తారు ఆమె కుటుంబ సభ్యులు.



వదిలేసి తొందరగ బండిలోకి దూకేడు అక్కడ ఓ మూలచాలాభయపడుతు తను తెచ్చిన సంచీని గుండెకు హత్తుకుని వణుకుతూ నించున్న సుమతి చెయ్యి పట్టుకుని జగ్గారావు–

చేసిన నిర్వాకం చాలుగాని బండీ దిగు అని సుమతిని బండీ నుండి ప్లాట్‌పారం మీదకు తెచ్చేడు ఇంతలో బండీ కదిలింది చొక్కారావు తను బాగును పెట్టుకున్న పెట్టిలోకి ఎక్కేసేడు కనీసం రెండు నెలలైనా అజ్ఞాతంగ గడిపి వద్దామని నిర్ణయించుకున్నాడు

అవాళ ఈస్టుకోస్ట్ ఎక్స్ ప్రెస్ లేటుగ వస్తూంది జగ్గారావు స్టేషనులోకి పోయి వాల్తేర్కు తుని నుంచి రెండు టిక్కెట్లును తీసుకున్నాడు సుమతి చేష్టలు దిగి, ఏ ఆలోచనలు లేక మెదడు మొద్దుబారి అలా ప్లాట్‌పారం మీదున్న బెంచిమీద కూర్చుండి పోయింది

టిక్కెట్లు కొన్న తరువాత కాంటీనికి వెళ్ళి ఓ కప్పు వేడికాఫీ తెచ్చి జగ్గారావు సుమతికిచ్చేడు ఆసరికి సుమతి సన్నగ ఏడుస్తూంది అది చూసి జగ్గారావు కసురుకున్నాడు

దేనికి యేడుపు– పాడు పని చేసినప్పుడు బుద్ధిలేక పోయిందేం ఆ దర్జీ వెదవతో లేచిపోయి ఏం బావు మందా మనుకున్నావు? వాడికి చదువా, సంధ్యా? లేక నువ్వు ఉదోగంచేసివాడ్ని పోషిద్దా మనుకున్నావా? నీ కెవడు ఉద్యోగమిస్తాడు? ఈ కుట్టు మిషను కూడ ఆ చొక్కారావుది కాదు వాడి నాన్నది వాడి కింకాపిల్లలున్నారు వాడికి ఆధారం అదే తెలివితక్కువతనం చేసి ఈ యేడుపెందుకు ఈ కాపీ త్రాగు– బుద్ధి వికసిస్తుంది

సుమతి ఆ కప్పు అందుకుని కాఫీ త్రాగింది అప్పుడనుకుంది జగ్గారావు తనని ఎక్కడకు తీసుకుని వెళ్తాడో అని సుమతి కండ్లలోని ఆ బెదరు, ఆ సంశయం గ్రహించేడు జగ్గారావు చిరునవ్వు నవ్వుకున్నాడు సుమతికి తగిన శిక్షవెయదల్చేడు

ఇంతలో విశాఖపట్నం వెళ్లే ఈస్టుకోస్ట్ ఎక్స్‌ప్రెస్ తుని స్టేషన్ చేరింది సుమతి భయం ఎక్కువైంది

సుమతి, లే ఆ బండి ఎక్కుదాం

ఎక్కడికి వెళ్లాలి?

పద నువ్వే చూద్దుగాని ఎక్కడకు మనం వెళ్లేది

నాకు బయంగా ఉంది

ఏం ఆ చొక్కారావుతో వచ్చినప్పుడు భయంలేక పోయిందా? నాకన్న ఎందులో వాడు అధికుడు చెప్పు– చదువులోనా, శరీర ధారుఢ్యంలోనా? పద హాయిగ విశాఖపట్నం పోదాం,' అని సుమతి చెయ్యి పట్టుకుని బండి ఎక్కించేడు

బండిలో సుమతి అప్పుడప్పుడు సన్నగా కన్నీరు కార్చడం మొదలెట్టింది తను చేసిన అవివేకమైన సాహసానికి తనను తాను నిందించుకుంది బండిలో ఎదురుగ కూర్చున్న ఒకావిడ అడిగింది

ఏంబాబు– అమ్మాయి ఏడుస్తూంది?

వాళ్ల నాన్నగార్కి ఒంట్లో బాగులేదు అందుకని సమతి ప్రక్కన కూర్చున్న జగ్గారావు జవాబిచ్చాడు

సుమతి ఏమని జవాబు చెప్పగలదు సుమతి గ్రహించింది – జగ్గారావు తనని ఏ హోటలులో, లాడ్జికో విశాఖపట్నంలో తీసుకుని వెళ్ళి తనను చెరపుతాడు తరువాత సింహాచలం తీసుకుని వెళ్ళి కోవిలలో దేముడి ముందర తన మెడలో పుస్తెలు వేస్తాడు అంటే తను జగ్గారావు పెళ్లాం అయిపోతుంది అప్పుడు తను చేసేది ఏమిలేదు తన వాళ్లకు ఈ సంగతి తెలుస్తే ఏమంటారో! జగ్గారావు రౌడీ వాడ్ని ఎవరు ఆపగలరు? తన తండ్రి తనను చావబాదుతాడు జయలక్ష్మి అక్క తనను ఇంట్లోంచి గెంటివేస్తుంది జగ్గారావు తనని వాళ్లింటికి తీసుకునిపోతాడు శకుంతలత్త ఏమంటుందో! 'దర్జీవాడితో లేచి పోయిన దానివి నా ఇంటికి ఏ ముఖం పెట్టుకునికొడలివై వచ్చేవు? అని తిట్టి పోస్తుందేమో తనకీ ఆ చొక్కారావుకి ప్రేమ తప్ప మరే సంపర్కం లేదంటే శకుంతల నమ్ముతుందా? జగ్గారావు రౌడీ– నన్ను నమ్మి నాతో సరిగా కాపురం చేస్తాడా– లేక రోజూ ఆ పైడన్నలా తనని తంతాడేమో! ఆ పైడన్న పెళ్లాం వాడి దెబ్బలు పడలేక ఒకసారి నూతిలో పడితే ఆ సారా-కొట్టు పైడన్నే పైకి తీసి ఓ ఆర్నెల్లు శాంతంగ ఉండి మళ్లీ పెండ్లాన్ని తన్నడం మొదలు పెట్టేడు జగ్గారావు కూడ తనని అలా కొడ్తాడేమో ఏం చేయడం? ఈవిధంగా ఏమేమో తలచి ఏడవడం మొదలెట్టింది ఈ మారు గట్టిగా

సుమతి ఏడుపు చాలించు– మీ నాన్నకు ఏం బయం లేదులే ఈపాటికి కె జి హాస్పిటల్‌లో చేర్చుంటారులే దిగుదిగు విశాఖపట్నం వచ్చేసింది అని సుమతిని తొందరచేసి స్టేషనులో దించేసేడు


సుమతి బయంతో మెల్లగా వణకడం మొదలెట్టింది స్టేషను దాటుతుంటే మరోసారి అడిగింది–

జగ్గారావు ఎక్కడకు నన్ను తీసుకుని వెళుతున్నావు? అని

ముందు హోటలుకి వెళ్ళి బోజనం చేసి, తరువాత లాడ్జికి అని మెల్లగ చెప్పి మళ్ళీ ఏమనుకున్నాడో చిన్నగ నవ్వుతూ– చాల బాగుంటుందిలే లేచిపోవడంలో చాల సౌఖ్యముంది నీకేముందు ముందుకు తెలుస్తుందిలే-రా, అని సుమతి చెయ్యి పట్టుకుని మెల్లగ నడిపిస్తూ స్టేషను దాటించి ఆటో రిక్షాల స్టాండు వద్దకు తీసుకుని వచ్చేడు సుమతి బయంతో అలా నిశ్చేష్టురాలై పోయింది ముందుకు వెళ్ళి జగ్గారావు ఆటో రిక్షావాడితో ఏదో మాట్లాడుతున్నాడు

★ ★ ★ ★ ★ ★

కమలమ్మ తండ్రి శకుంతలత్త, ఇంటి నుంచి వచ్చి వార్త చెప్పినప్పటినుంచి ఏం చెయ్యడానికి తోచక చాల భయపడి పోయింది తండ్రి విశాఖపట్నం వెళ్ళమంటే మొండి కెత్తి వీది చావిడిలో కూర్చుండి పోయేడు ఎక్కడకు వెళ్ళనని తను ఎక్కడకని పోగలదు ఎవరైన స్నేహితులింటికి గాని బంధువుల ఇంటికి గాని వెళ్ళి చెప్దామంటే అసలు విషయం తెల్సుకోకుండ చెల్లెలు లేచిపోయిందని ఇంటి గుట్టు రచ్చ కీడ్వడమౌతుంది తమ్ముడు కృష్ణుడు వచ్చేవరకు చేసేదేమి లేదని కంట తడిబెట్టు హాలులో కూర్చుండి పోయింది



కాగితపు పడవలు

నాలుగు గంటలకి కృష్ణ విశాఖనుండి వచ్చేడు కొండంత ఆశతో కమలమ్మ వాడ్ని గదిలోకి తీసుకుని వెళ్ళి చెప్పింది

సుమతి అగుపించడం లేదురా మధ్యాహ్నం నుంచి

దాని కంత గాబరా ఎందుకు అక్కా

అది కాదురా– అది విశాఖపట్నం బస్సు ఎక్కి వెళ్ళడం మన మురళి చూచేడు

మేటనీ సినిమా చూడడానికి వెళ్ళిందేమో స్నేహితురాలితో

అలాగయితే నాతో చెప్పే వెళ్ళునుకదురా అసలు మా అనుమానమేమంటే ఆ శకుంతలత్త కొడుకుతో ఇది వెళ్ళిపోయిందని వెళ్తున్నప్పుడు నా రెండు వందల ఇరవై రూపాయలు, దాని బట్టలన్ని తీసుకుని పోయిందిరా

కృష్ణుడు నిర్ఘాంత పోయేడు మరే అనుమానాలు వాడికి మిగలలేదు సుమతి తెలివి తక్కువగ అట్లాంటి సాహసం చేయగల్గిందే! దానికి బుర్ర తక్కువని కృష్ణకి తెల్సు – పైగా జగ్గారావు జులాయి మనిషని అందర్కి తెల్సిన విషయమే

సరే అక్కా – నే నిప్పుడే విశాఖపట్నం వెళ్ళి తెల్సిన లాడ్జిలన్ని వెతుకుతాను

ముందుగా అక్క జయలక్ష్మి దగ్గర కెళ్ళి ఈ సంగతి చెప్పు అది కూడ నీతో వస్తుంది చిన్నవాడవి ఎక్కడని వెతగ్గలవు

సరేగాని నేను విశాఖపట్నం చేరేసర్కి అక్కయ్య ఆపీసు వదిలేస్తారు – సరే నేను తిన్నగ రైల్వే స్టేషనుకు వెళ్ళి అక్క అక్కడుంటే చెప్తా

కృష్ణారావు వాల్తేరు స్టేషనుకు చేరేసర్కి జయలక్ష్మి బండి ఇంకా వదలలేదు జయలక్ష్మిని బండి దిగమని చెప్పి జరిగిన విషయం అంతా చెప్పేడు జయలక్ష్మి వెంటనే రామారావుని బండి దిగమంది

అతనికి చెప్పకు అక్కా మన పరువు పోతుంది '

పరవాలేదురా తమ్ముడు – నేనెంతో అతనూ అంతే అతని సంగతి నీకు తెలియదు మన పరు వొకటి అతని పరు వొకటి కాదు

రామారావుకి జయలక్ష్మి అన్ని విషయాలు చెప్పింది

మనం స్టేషనుకు వచ్చేసర్కి గోదావరి ఎక్స్‌ప్రెస్ ఇంకా వదలలేదు వడు చెప్పిన టైమింగ్సు ప్రకారం వాళ్ళు ట్రెయినులో పోవాలంటే అదే బండి ఎక్కాలి మనకి ప్లాట్‌పారంమీద ఆ దర్జీ కుర్రాడు చౌక్కారావు అగుపించేడు-గాని జగ్గారావు కనిపించలేదు అంటే వాళ్ళిద్దరు విశాఖపట్నంలోనే వెలగబెట్టుంటారు అంది జయలక్ష్మి

బహుశా వాళ్ళు సింహాచలం వెళ్లేరేమో – అక్కడ దేవాలయంలో పెండ్లి చేసుకుందుకు, అన్నాడు రామారావు

నీకు తెలియదు రామారావు – వాడు వర్కి లాడీ మనిషి వాడికి పెండ్లి పెడాకులు వద్దు ఏదో మజాకి అమ్మాయిలు కావాలి

అయితే పద ఈ ఊరులో కొన్ని లాడ్జీలు వెదకుదాం

ఓ ఆటో తీసుకుని ఆ ముగ్గురు తొమ్మిది గంటలవరకు అనుమానస్పద-మైన లాడ్జీలు, హోటల్లు వెదికేరు ఎక్కడ సుమతి జాడగాని, జగ్గారావుగాని వచ్చినట్లు తెలియలేదు ఏమిచేయడానికి వాళ్లకి మరి తోచలేదు

అక్కా! పోలీసులకు రిపోర్టు ఇస్తేనో

వద్దు, వద్దు – పరువును బజారులో పెట్టుకోడమౌతుంది ఏం రామారావు నీ ఉద్దేశమేమిటి?

మనం తొందర పడకూడదు రేపు ప్రొద్దున్నవరకు వేచి ఉండడం చాల మంచిది ఎందుకంటే ఓ వేళ సుమతి సినిమాకి స్నేహితులతో వెళ్లి ఉంటే పది గంటలకు ఇంటికి చేరుతుందిగా

రాత్రి సినిమా అయేక కొత్త వలసకు బస్సులేదుగ పోనీ ట్రెయినులో వస్తుందంటే ఆ వేళకు కొత్త వలసలో ఆగే ట్రెయిను లేదు

అంతేకాదు అక్కయ్యా – అది వెళ్లిపోతున్నపుడు కమలక్క పెట్టెలోంచి రెండువందల ఇరవై రూపాయలు తీసుకుని మరీపోయింది

అయితే అనుమానమేలేదు - ఆ తెలివి తక్కువది లేచిపోయినట్లే

గాబరా పడకు – రేపటికి సంగతేమిటో ఖచ్చితంగ తెల్సిపోవచ్చు నువ్వు ధైర్యంగా ఉండు జయా పదండి కొత్తవలస ఈ ఆటోలోనే పోదాం అక్కడ నేను కంటకాపల్లి పోతాను

రామారావు నువ్వు మరోలాగనుక్కోకపోతే ఈ రాత్రి మా ఇంట్లోనే ఉంటే మా అందరికి ధైర్యంగ ఉంటుంది మా నాన్నగారు మరీ బెంబేలు పడిపోయుంటారు నువ్వు అతనికి నచ్చచెప్పాలి

'సరే పద – నేను వస్తాను ముందుగా కొత్తవలస చేరగానే స్టేషను-నుండి కంట్రోలు టెలిఫోనులో కంటకాపల్లి స్టేషను మాస్టరుకు నేను ఈ రాత్రికి ఇంటికి రావడంలేదని చెప్తాను అతను మా ఇంటికి కబురంపుతారు – లేకుంటే మా వాళ్ళు గాభరా పడతారు

* * * * *

ఆటో వాడితో బేరం కుదుర్చుకున్న తరువాత జగ్గారావు సమతివద్దకు వచ్చేడు సుమతికి భయం మరీ ఎక్కువైంది

సుమతి – ఆటో ఎక్కు పోదాం

ఎక్కడికి చెప్పు – నాకు చాల భయం వేస్తూంది

అంత భయస్తురాలవు ఇల్లు వదలిపెట్టి ఎలా వచ్చేవు ఈ స్టేషను ఆవరణలో గొడవ చేయకుండ ఆటో ఎక్కు, అని సుమతి చేతిని పట్టుకుని ఆటో వద్దకు తీసుకుని వెళ్లి ఎక్కించి, తను ఆమె ప్రక్కన కూర్చున్నాడు

రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రతి పక్షాల వారి ప్రణాళిక మునుపు యిది:

ఇందిరా గాంధీని ఓడించండి.

ఇందిరా గాంధీని ఓడించండి.

ఇందిరా గాంధీని ఓడించండి.

ఇందిరా గాంధీని ఓడించండి.

ఇందిరా గాంధీని ఓడించండి.

ఇందిరా గాంధీని ఓడించండి.

ఇందిరా గాంధీని ఓడించండి.

రాబోయే ఐదు సంవత్సరాలలో కాంగ్రెస్ (ఐ) యొక్క ప్రణాళిక యిది:

పెరుగుతున్నా లక్షలాది ప్రజలకు ఆహారం

• సాలీనా వ్యవసాయపు పెరుగుదలను 4% కి పెంచడం • తూర్పు ఉత్తర ప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, తూర్పు మధ్యప్రదేశ్, అస్సాము రాష్ట్రాలలో వరి ఉత్పాదను పెంచే ప్రగతి శీలమైన కార్యక్రమం • క్షారపు/చవిటి భూముల సాగుదలలోకి తేవడం • మెట్ట వ్యవసాయానికి మెరుగైన సాంకేతిక సౌలభ్యం • పప్పుదినుసులు, నూనె గింజల ఉత్పాదను పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు. • సన్నకారు రైతులకూ, సగటు రైతులకూ మరింత మద్దతు • భూమి, కౌలు సంస్కరణలను తప్పనిసరిగా అమలుపర్చడం

నిరుద్యోగులకు ఉద్యోగాలు

• భూమిహీన శ్రామికులు, పంటల్లో తప్ప పనిలేని కార్మికులు, విద్యార్హత గల నిరుద్యోగులు,వీరికి వర్తించే జాతీయ ఉపాధి కల్పన కార్యక్రమాలు • కీలకమైన రంగాలలో కొరతను భర్తీ చేసేందుకు తరిఫీదు కార్యక్రమాల విస్తరణ • గ్రామీణ వృత్తి పనివారి పనివాడితనాన్ని మెరుగుపరచడం • జాతీయమైన భత్యపు విధానాన్ని రూపొందించడం

నిరాశ్రయులకు ఇళ్ళు

• 170,00,000 కొత్త యూనిట్ల నిర్మాణం కోసం బృహత్తర జాతీయ కార్యక్రమం • గ్రామీణ ప్రాంతాలలో, విద్యుదీకరణ, నీటి సరఫరా, స్థానికంగా రోడ్లు, మురుగు నీటి పారుదల, చెత్త కుండీల ఏర్పాటు, వీటికోసం అత్యంత విస్తృతమైన కార్యక్రమం • మురికివాడల అభివృద్ధి కార్యక్రమాల విస్తరణ • ఇళ్ళు కట్టుకోడాన్ని ప్రోత్సహించేందుకు వీలుగా యిప్పుడున్న చట్టాన్ని తిరిగి రూపొందించడం

గ్రామీణ ప్రాంతాల వారికి మరింత మెరుగైన జీవితం

• ప్రతి గ్రామానికి మంచినీటి సౌకర్యం • ప్రతి గ్రామానికి విద్యుచ్ఛక్తి • మన ప్రజల్లో పనివాడితనాన్ని, సామర్థ్యాన్ని అభివృద్ధి పరచేందుకు, కొత్త సమాదార సాధనాలు

కుటుంబ సంక్షేమం, ఆరోగ్య సంరక్షణ:

• కుటుంబ నియంత్రణ, సంక్షేమ కార్యక్రమాల కోసం ప్రజల ఉద్యమం • మరిన్ని ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాలను తెరవడం, దాంతోబాటే కుష్టువ్యాధి, క్షయ, అంధత్వం, వీటిని నిరోధించేందుకు నిశితమైన కృషిని చెయ్యడం • గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, పిల్లలు, వీరికి, ముఖ్యంగా ఆర్థికంగా కుంటుబడ్డ ప్రాంతాలలో, ఆరోగ్యాహార కార్యక్రమాలు

ప్రతివారికీ విద్యాగంధం


• 1990 నాటికల్లా 6-14 మధ్య వయసు పిల్లలకు సార్వజనిక ప్రాథమిక విద్య • 600,00,000 పిల్లలు విద్యా సంస్థల్లో దాఖలయ్యేందుకు అదనపు సౌకర్యాలు • షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల వారికి చెందిన యువత, పిల్లల విద్యకోసం ప్రత్యేకమైన సౌకర్యాలు • సెకండరీ మరియు ఉన్నత విద్యాభ్యాసంలో ప్రగతిశీల పరిష్కరణలు • వయోజన విద్యా ప్రచారంకోసం ప్రజల ఉద్యమం

పారిశ్రామిక పెరుగుదలలో ఒక కొత్త శకం:

• గ్రామీణ మరియు లఘు పరిశ్రమలకు మరింత మెరుగైన సాంకేతిక సౌకర్యం • నేత మగ్గాల స్థానాన్ని విస్తరించడం. • మధ్యస్థమైన మరియు బృహత్తర పరిశ్రమలు మరింత సమర్థవంతంగానూ, పోటీకి తట్టుకునేందుకుగానూ, వాటిని క్రమగతిలో ఆధునీకరణ చెయ్యడం. • సామర్థ్యాన్ని ఉత్పాదనా శక్తిని మెరుగుపరచడం ద్వారా ప్రభుత్వరంగంలోని సంస్థల్ని బలవత్తరం చెయ్యడం

ప్రతి పక్షాలవారికి మునుపు వున్నది కేవలం ఏకసూత్ర కార్యక్రమం. అయితే కాంగ్రెస్ (ఐ) కి భవిష్యత్తుపై దూరదృష్టి, ఆ దూరదృష్టిని యదార్థంగా పరివర్తన చేసే నిశ్చయం ఉన్నాయి. ప్రగతిబద్ధమైన దూరదృష్టి. కాంగ్రెస్ (ఐ) కి బదులుగా యిక మిగిలేది తిరోగమనం. మీ వోటు నిర్ణయిస్తుందిక దాన్ని. అంతటి తేడాని తేగలుగుతుంది మీ వోటు. ప్రగతికీ, తిరోగమనానికీ మధ్యనగల ఆ తేడాని.

ప్రగతా ? తిరోగమనమా ?
దేన్ని నిర్ణయించేది మీ వోటు.



ప్రగతికి చేయూత నివ్వండి.

Issued by Chandulal Chandrakar, General Secretary, A I C C , 24, Akbar Road, New Delhi 110 011

Rediffusion/AICC/8r/TL

'మగ' తనం!

వంటింట్లో
పెళ్లాం సాయం చెయ్యమంటే
టెక్కు!
చేసే ఉద్యోగం మాత్రం
కేంటీన్లో కుక్కు!!

–"సింహం"

కాగితపు పడవలు

ఆటో కదిలింది రైల్వే కాలనీ దాటి, నేషనల్ హైవే బైపాస్ రోడ్డు మీదుగ గోపాలపట్నంచేరి తరువాత సింహాచలం దాటి కొత్తవలస వైపు ఆటో పోతూంది సుమతి గతుక్కుమంది మొదట విశాఖపట్నంలోనే ఏ హోటలుకో తీసుకుని వెళ్తాడని బయపడింది గోపాలపట్నం, సింహాచలం వైపు పోతుంటే కోవెలలో పుస్తెకట్టి బలవంతంగ పెండ్లాంగా చేసుకుంటాడనుకుంది నిర్లిప్తంగ ఏది జరిగితే అధి జరుగనీ అనుకుంది గాని ఇప్పుడు కొత్తవలస వైపు ఆటో పోతుంటే ఆమెగుండె విపరీతంగ కొట్టుకో నారంభించింది భయంతో ఏ ముఖం పెట్టుకుని మళ్లీ ఇంటికి చేరగలదు తండ్రి తనని నరికేయడు? అక్క జయలక్ష్మి కర్రతో తన ఒళ్లు హూనం చేయదు? అమ్మో! తను ఇంటికి వెళ్లడమే!

జగ్గారావు చెయ్యి గట్టిగ పట్టుకుని – జగ్గారావు చెప్పు – ఎక్కడకు నన్ను తీసుకుని వెళ్తున్నావు?

జగ్గారావుకు ఆమె బయాన్ని చూస్తుంటే జాలివేసింది

మనం కొత్తవలస వెళ్తున్నాం మీ వాళ్లంత నీ గురించి ఎంత ఆందోళన పడ్తారో తెలుసా? నువ్వు ఇంటికి చేరుతే వాళ్లకి ఏ బెంగలు లేకుండ నిద్రపడ్తుంది

వద్దు జగ్గారావు – ఇంటికి నన్ను తీసుకుని వెళ్ళొద్దు మానాన్న నన్ను చంపేస్తాడు

పరవాలేదు – నేనుంటాగా నిన్ను ఎవరు కొట్టకుండ చూస్తాను

మా అక్క జయలక్ష్మి సంగతి నీకు తెలియదు దయచేసి నన్ను విశాఖ-పట్నంలో ఏ హోటలుకైన తీసుకుని వెళ్లి అక్కడ ఉంచు నేనింటికి రాలేను

వెర్రిదానా – ఇద్దరం ఈ రాత్రికి హోటల్లో మకాం పెడ్తే మీ వాళ్ల పరువు ప్రతిష్టలు గంగలో కలుస్తాయి నేనుండగ నీకేం భయం లేదన్నాగ

కొత్త వలస దగ్గర పడ్తున్న కొద్దీ, సుమతిలో బయం ఏడుపు ఎక్కువయ్యేయి వాళ్లు చేరేసర్కి జయలక్ష్మి వాళ్లు పదిహేను నిముషాల ముందరే ఇంటికి చేరేరు ఇంటిలోపల వసారాలో సుమతి గురించే మాట్లాడుకుంటున్నారు ఇంటి ముందర ఆటో ఆగగానే కృష్ణుడు ఆతృతగ వచ్చి తలుపు తెరచేడు జగ్గారావును, సుమతిని చూచి ఆనందంతో ఒక్క పరుగున ఇంట్లోకిపోయి!

అక్కా, జగ్గారావు, సుమతి వచ్చేసేరు

అందరు నిశ్శబ్దులై ద్వారం వైపు చూస్తుంటే సుమతి చేతిని పట్టుకుని మెల్లగ జగ్గారావు లోనికి ప్రవేశించేడు సుమతి ఆ సరికే యేడుస్తుంది ఓ నిముషం తరువాత కమలమ్మ గొంతు పెగల్చుకుని అడిగింది

'ఏం జగ్గారావు – నీ కిదేం మర్యాదగ ఉందా అమాయకురాలైన సుమతిని అలా తీసుకుని పోయేవు?

ఈమాట కమలమ్మ అన్న తరువాత అందరు కోపంగ జగ్గారావును చూడ నారంబించేరు జగ్గారావు చెదరలేదు చిరునవ్వుతో అన్నాడు

నేనేమి ఎత్తుకో పోలేదు

సుమతి బ్రతిమాలుతున్నట్లు జగ్గారావు ముఖంలోకి చూసింది

ఎత్తుకోపోతే మళ్లీ తేవకపోదును కదా ఇంత ధైర్యంగ

అవును జగ్గారావు చెప్పింది నిజంగానే తోస్తుంది – గాని రేడా వెధ వాడ మాటల్ని నమ్మడమెలా జయలక్ష్మి ఈమారు అడిగింది

అయితే ఇద్దరూ ఇంతవరకూ రహస్యంగ ఎక్కడకి పోయేరు – ఏ చేసేరు?

అలా అడగేవు బాగుంది నేను మీకు బంధువుని కదా – ఆ హక్కుతో సుమతిని నాతో విశాఖపట్నం సినిమాకు రమ్మన్నాను వచ్చింది మీత చెప్ప రాలేదని నాకు తెలియదు

అవునయ్యా – సినిమాకి మధ్యాహ్నం మనగా పోతే ఇప్పుడా రావడం? కోపంగ అడిగేడు కుటుంబరావు అతడలో కోపం మెల్లమెల్ల రగుల్కొంటుంది జగ్గారావు మెల్లగా జవాబిచ్చేడు

మేము విశాఖపట్నం చేరేసర్కి సినిమా మొదలెట్టేసేరు – టిక్కెట్లు అమ్మడం కూడలేదు అందుకని సుమతి సరదాపడితే అలా బీచికి తీసుకుని వెళ్లి ఆరుగంటలకు మళ్లీ సంగమ్ హాలుకి వచ్చి అందమైన అనుభవం సినిమా చూసుకుని ఆటోలో ఇలా వచ్చేం ఇదిగో చూడండి సినిమ టిక్కెట్లు అని తన జేబులోంచి నాల్గురోజుల క్రిందట తను స్నేహితుడ సినిమాకి వెళ్లిన టిక్కెట్లు దూరంనుంచి చూపి జేబులో పెట్టుకున్నాడు

మాతో చెప్పకుండ అర్ధరాత్రివరకు ఎవడతోనో తిరిగి ఇంటికి వస్తావ – నీ కింత ధైర్యం వచ్చిందా – పో ముండా ఇంట్లోంచి పో – వీదిలోకిపోయి ముష్టెత్తుకుని బ్రతుకు అని సుమతిని గెంటడానికి కుటుంబరావు ముందుకు వచ్చేడు

జగ్గారావు సుమతిని కాస్త వెనక్కు నెట్టి –

చూడండి మామయ్య – మీరు తొందరపడకూడదు మేమిద్దరం చాల రోజులైంది ప్రేమించుకుంటున్నాం సుమతి నాకు కాబోయే బార్యని, ఆమెతో నేను చాల గౌరవంగానే ప్రవర్తిస్తున్నాను మీరు కొట్టి తిట్టే పాడుపనేమి సుమతి చెయ్యలేదు నాకు నిద్ర వస్తుంది నేనింటికి పోతే మీరు కేక లేసి సుమతినికొట్టి తిట్టి యేడిపిస్తే మీ గుట్టే రట్టవుతుంది మీ పరువే పోతుంది నేను రేపు వచ్చి కనుక్కుంటా, మా అమ్మకూడ నాతో వస్తుంది మీరు గొడవ చేస్తే నేను బలవంతంగానైన సుమతిని సింహాచలం తీసుకుని వెళ్లి పెండ్లి చేసుకుని వస్తా మీ ఇష్టం గొడవ చేయకుండ తలుపేసుకుని పడుకోండి చీకటి పడింది వస్తా అని నాలుగు మాటలు ఖచ్చితంగ అనేసి వెళ్లిపోయేడు జగ్గారావు

ఈడీ వెదవ – దీని బుధ్ధిపాడుగాను!


రామారావు కలుగజేసుకున్నాడు

కుటుంబరావుగారు! జగ్గారావు చెప్పిన దాంట్లో నిజంలేకపోలేదు ఆ అబ్బాయి ఈడీ లాగున్న నిజాయితి ఉన్నవాడుగ నాకు తోస్తుంది గొడవచేసి పరువు బజార్న పెట్టుకోడం మంచిదికాదు ఈ రాత్రికి వదిలేయండి రేపు ఆదివారం మాకు ఆపీసులేదు మనమంత సావదానంగ ఆలోచిద్దాం అమ్మా సుమతి! గదిలోకి పోమ్మా అన్నాడు

అంతా కల్సి ఏ గోతిలోనో పడండి – నాకేం అని విసుక్కుంటు పడుక్కుందుకు ముందు గదిలోనికి పోయేడు

ఆ రాత్రిక ఎవ్వరు సరిగా బోజనాలు చేయకుండానే పడుక్కున్నారు అందరిక కలత నిద్దర్లే పట్టేయి సుమతి సరిగా నిద్రపోలేదు ఆమె చిన్న మెదడులో ఏవేవో ఆలోచనలు మొలకెత్తేయి పదే పదే మనస్సులో అనుకోజొచ్చింది – జగ్గారావు ఎంతమంచివాడు అని

(ఇంకా ఉంది)



జలుబూ పడిశెంతో పాపకి కంటికి కునుకులేదు

విక్స్ వేపోరబ్‌తో యిక ఆ రాత్రె హాయిగా నిద్ర పట్టింది


(అప్పుడే మరి తల్లి మమత కనిపించేది)



ఈ జలుబుతో వచ్చిన తిప్పలేమిటంటే, తన దాకా వస్తేనేగాని తెలియదు మరి. అవడానికి మామూలు జలుబే, కాని దాంతో రాత్రంతా నిద్రకి నోచుకోరు. యిక ముక్కు దిబ్బెడ వెయ్యడం, కారడం. ఖళ్ళు - ఖళ్ళుమని దగ్గు, ఒళ్ళంతా నెప్పులూను పడిశెం పది రోగాల పెట్టు! పసిపాప ఎలా భరించగలదు గనక! అటువంటప్పుడేగదా తల్లి అపేక్ష, చల్లని చేతుల చమత్కారం కనిపించేది- పాప ముక్కుకీ, గుండెలకీ, గొంతుకీ, వీపుకి ఆ అపేక్షతో విక్స్ వేపోరబ్ రాసినప్పుడు.

ఆ వీపుమీద విక్స్ వేపోరబ్ రాయడం మర్చిపోకండేం? అలా చెయ్యకపోతే, మీరు పడ్డ శ్రమంతా అపూర్తంగానే ఉండిపోతుందిక. మమతతో నిండిన మాలీసుతో తన క్రియని ప్రారంభిస్తుందిక. దీనిలోని ఔషధీయుక్తమైన ఆవిరితో ముక్కుదిబ్బెడ పోతుంది. మరి దాంతోనే శరీరంపైన దీని ప్రభావంతో ఒంటి నెప్పినుంచి ఉపశమనం కలుగుతుంది.

ఈ రకంగా మమతతో నిండిన ఉపచారంతో పాప హాయిగా నిద్రపోతుంది. యిక ప్రొద్దున్నే కళ్ళు తెరవగానే మునపటిలాగా కులాసాగా వుంటుంది.




విక్స్ వేపోరబ్

ఇస్తుంది హాయిగా
ఊపిరి పీల్చుకునేలాంటి ఉపశమనం
ఇక కులాసాగా ఉండగలిగే అనుభవం.

ఒకటవ కథ:

పదయింది నేనిక ఆఫీసు కెళ్లాలా లేపోత ఉద్యోగం మానేసి అడుక్కుతినమన్నావా? సుబ్బారావు వంటగదిలోకి తొంగిచూస్తూ డీసిల్ ఇంజన్‌లా కూక వేసేడు



వంటగదిలో అంతా పొగ ఏం కనపడటంలేదు

ఇంతకీ ఎక్కడ చచ్చావు? రెండోసారి అరిచేడు

వంట గదిలోనే చచ్చాను! ఇంకా చావలేదు లెండి చచ్చానో లేదో చూస్తున్నారా? చావకపోతే కిరసనాయిలు మీద పోసి చంపుదామనుకుంటున్నారా? మీకే శ్రమ అక్కరలేదు – నేనే చస్తాను తర్వాత పోలీసోళ్ల చేతిలో మీరు చస్తారు ముప్పయిసార్లు ముక్కు చీది అంది కమల వలవల ఏడుస్తూ

చీ చీ! ఇది కొంపకాదు! సుబ్బారావు గుండెకు చిల్లులు పడేలా అరిచాడు

మీ మాటతో నేనూ ఏకీభవిస్తాను వంట గదిలోంచి విసురుగా బయటకొస్తూ అంది కమల

నీవల్లే కొంప యిట్లా అయింది! సుబ్బారావు కమల మీదమీదకు వెళుతూ అన్నాడు

కాదు మీ వల్లే అంది ఒకేలైనుమీద రెండు రైళ్లు ఎదురెదురుగా వెళుతున్నట్టు ఇద్దరూ దూసుకు పోతున్నారు

కాదు నీవల్లే రాక్షసీ

మీ వల్లే

నీవల్లేనే

నీవల్లనే

అన్నా నన్ను ఏకవచనంతో సంబోదిస్తావా? నేను నీ పతిని

పోవోయ్ దుర్మతీ!

అఁ!? ఎంతమాటన్నావు? నిన్నూ నిన్నూ

ఆగు! కాలు ముందుకేసావో మర్యాద్దక్కదు!

అమ్మో నాయనోయ్ మొగుడ్ని పట్టుకుని – కాదు పట్టుకో కుండానే ఎంతలేసి మాటలంటోంది! ఇదసలు పెళ్లాంకాదు వెనక్కి తిరిగి ఏడవటం మొదలెట్టాడు

అట్లా అయిదు నిముషాల తర్వాత మళ్లీ కమలకేసి తిరిగి అసలు దీనికంతటికీ కారణం కొంపలో 'అది లేకపోవటంవల్లనే ఇవాళ అదో నేనో తేల్చుకుంటాను దాన్ని ఇంట్లోకి తెచ్చేవరకు ఈ గుమ్మం తొక్కను అంటూ సుబ్బారావు శపదంచేసి, చేతిలోని ఆఫీసు కాగితాలు టేబులుమీద పారేసి విసురుగా బయటకెళ్లిపోయాడు

★ ★ ★

రెండవ కథ

ఏవిటీ మీ ఫైలు ఆయన దగ్గరుందా? అయితే మీ పని ఇక అయినట్టే చప్పరించాడు జవాను

అదేవిటయ్యా! ఎంత డబ్బయినా సరే పడేస్తాను కాయితం ఫైలూ, అన్ని కదులుతాయి రాజయ్య మీసాలు తిప్పాడు

కిచకిచమని నవ్వాడు జవాను రాజయ్య కంగారుపడి అదేవిటీ? ఎవరన్నా కితకితలు పెడుతున్నారా? అడిగాడు

అబ్బే అదేం కాదండీ? మీ అమాయకత్వానికి మురిసిపోయి నవ్వుతున్నాను అన్నాడు జవాను

ఇక చాల్లే ఆపు అన్నాడు రాజయ్య బస్సుకోసం చూసి చూసి విసిగిపోయిన వాడిలా

కావాలంటే వెళ్లి ప్రయత్నించండి ఆయన డబ్బు గిబ్బూ తీసుకునే మనిషికాదు నిప్పులాంటి మనిషి చలికాలంలో అంతా ఆయన చుట్టూ మూగి చలికాసుకుంటారు ఆ కాలంలో ఆపీసరయితే ఈయన్ని తనగదిలోనే కూర్చోబెట్టుకుని కాలక్షేపం చేస్తారు అన్నాడు జవాను

హు! ఈ రాజయ్యంటే ఏవనుకున్నావ్? ఎంతో మంది నిప్పులాంటి వాళ్లని బొగ్గుకింద మార్చేశాను ఈడో లెక్కా అని మీసాలు మెలేసాడు అవి ఎక్కువగా మెలి తిరిగిపోయి బిరుసెక్కి చర్మాన్ని లాగేసరికి, బాధగా మూలిగి మెలి తిప్పటం మానేశాడు 'జై అవినీతి మాతా' అంటూ అతని దగ్గరి కెళ్లాడు

అయ్యా, నేను రాజయ్యను అన్నాడు వినయంగా

అతను, అంటే నిప్పులాంటి మనిషి, అంటే సూర్యారావు తలెత్తి చూసి ఏం కావాలి? క్యాహో నా? అన్నాడు

నా కాగితం మీ దగ్గరుంది అది తొరగా కదిలిస్తే మొదట సూత్రంగా నసిగాడు

మీ కాగితమా? ఇదేనా? అంటూ ఓ కాగితం తీశాడు సూర్యారావు

మరేనండీ, ఇదేనండి సంతోషంగా వూగిపోతూ అన్నాడు రాజయ్య

మీ కాగితం తొరగా కదపాలి, అంతేగా' సూర్యారావు సూటిగా రాజయ్య కళ్లల్లోకి చూస్తూ అడిగాడు

అంతే, అంతేనండి అంతకంటే నేను కోరనండి' రాజయ్య అతి వినయంగా చెప్పాడు

సరే, అని ఆ కాగితాన్ని గాల్లో కదిపాడు చాలా? అడిగాడు

అబ్బే అది గాదండి నా మాట మీ కర్థం గాలే దండి మీరు తెలుగు సినిమా పాటలు వినరాండీ? రెండర్థాల పాటలు? నామాటలు మీరు అట్లా అర్థం చేసుకోవాలండి రాజయ్య సూర్యారావు, దగ్గర వంగిపోయి చెప్పాడు

సూర్యారావు ఆశ్చర్యపోయాడు తెలుగు పాటలకి రెండర్థాలు వున్నాయా? అసలు నాకు ఒక అర్థం కూడా వున్నట్టు తోచలేదే అన్నాడు

మీరు అట్లా మాట్లాడితే, గుండె చెరువయిపోద్ది తర్వాత బైపాస్ ఆపరేషను అవసరమవుద్ది రాజయ్య అన్నాడు

మీ బాధ సరిగా అర్థమయేట్టు చెప్పండి' సూర్యారావు తలపట్టుకుని అడిగాడు

అయ్యా, సూర్యారావుగారు! నేను మీ ఆఫీసులో ఒక దరఖాస్తు పెట్టాను అది మీరు వెంటనే దాని తాలుకు ఫైలులో పెట్టి నాకు అనుకూలంగా రాసి మీ ఆఫీసరుగారికి చూపించవలె దానికి నేను సంతోషంగా మీకు సంతోషం కలుగజేసే నిమిత్తం కొంత లంచం ఇవ్వగలను, ఇంతే సంగతులు – ఇట్లు రాజయ్య అన్నాడు

ఆ'? ఏమన్నావు? నేను నీకెట్లా కనిపిస్తున్నాను? నేను డబ్బుగానీ మరొకటిగానీ పుచ్చుకునే మనిషిని కాను నేను నిప్పులాంటి మనిషిని సూర్యారావు ఆవేశంగా అన్నాడు అతనికి బాగా చెమట పట్టేసింది . ఒళ్లంతా కాలిపోతున్నట్టు ఒకటే ఆవిర్లు

రాజయ్య తాపిగా సూర్యారావును చూస్తూ అయిదు నిముషాలు నిలబడ్డాడు తర్వాత–

చూడండి నిప్పులాంటి మనిషిగారూ, డబ్బుగానీ మరోటిగానీ మీరు పుచ్చుకోరు పోనీ 'అది ఇప్పిస్తాను సరేననండి అని దగ్గరి కెళ్లి చెవిలో చెప్పాడు

సూర్యారావు ఒళ్ళు చల్లబడింది ముఖం ముప్పాతిక ఎక్కువ వికసించింది

అట్లాగే, అట్లాగే మీ కాగితం ఇప్పుడే ఫైలులో పెట్టి ఇప్పుడే, ఇదిగో ఆఫీసరుగారికి పంపిస్తాను' అన్నాడు సూర్యారావు సంతోషంతో వణికిపోతూ

రాజయ్య గర్వంగా మీసాలుమెలేసుకో బొయ్యాడు గానీ, మళ్ళా నొప్పెడుతుందని మానేసి, మీసాలకు బదులు బుగ్గలు తిప్పుకుంటూ బయటి కొచ్చాడు

* * *

ముచ్చటగా మూడో కథ:

అదొక బహిరంగ సభ వేదిక మీద నలుగురు వున్నారు వాళ్లల్లో ఒకడు నాయకుడు మిగిలిన వాళ్ళు ఉపనాయకులు వేదిక చుట్టూ పదిమంది కార్యకర్తలు తప్ప అసలు సభకు జనమే లేరు

"వేళకి సభకి రావాలని తెలియదా ఈ జనానికి? నాయకుడు విసుక్కున్నాడు టైం చూసుకున్నాడు ఏడయింది అయిదు గంటల్నించి కాసుకుని కూర్చుంటే కనీసం అయిదుగురన్నా రాలేదు, కర్మ అనుకున్నాడు

పోనీ ఉపన్యాసం మొదలెట్టరాదా? ఉప నాయకుడు అన్నాడు

"జనం లేకుండా ఎట్లా మాట్లాడ్డం? సందేహంగా అడిగాడు నాయకుడు

"ఈ చీకట్లో జనం వున్నారనుకుని మాట్లాడ్డం మొదలెట్టు వచ్చేవాళ్లే వస్తారు అన్నాడు మరో ఉప నాయకుడు

"అసలయినా ఇంతపెద్ద నగరంలో జనమే లేకుండా పోయారా? నాయకుడు ఆవేశంగా అడిగాడు

"జనం ఎందుకు లేరు? వాళ్లంతా మరో సభకి అమ్ముడుబోయారు మరి మీరేమో సభకి జనాన్ని కొనటానికి పైసా లేదన్నారాయె! సభా కార్యకర ఎదురు తిరిగాడు

నాయకుడు ఎర్ర బడ్డాడు ఈ జనం ఎట్లారారో నేనూ చూస్తాను నా శక్తి ఏమిటో నిరూపిస్తాను అని శపథంచేస్తూ మైకు దగ్గర నిలబడ్డాడు

మరు నిముషంలో ఉపన్యాసం మొదలయింది అంతే – ఒకళ్ళు, ఇద్దరూ ముగ్గురు, ముప్పయి నాలుగొందలు, తొమ్మిది వందల ఇరవైఏడు, పదహారొందల ఎనభై తొమ్మిది , చివరకి మూడు లక్షలో ఏడు లక్షలో జనం వచ్చేశారు (మర్నాడు ఓ వార్తాపత్రిక మూడు లక్షలు అని రాస్తే మరో పత్రిక ఏడు లక్షలు అని రాసింది) ఒకాయన పక్కనే వున్న ఇసుక దిబ్బలోంచి గుప్పెడు ఇసుక తీసి జనం మీద చల్లాడు ఒక్క ఇసుక రేణువు కూడా నేలమీద పళ్లేదు

అంతమంది జనం వచ్చేసరికి గాలి ఆగిపోయి నట్టయింది శూన్యంలో తెల్లటి పొగ రావటం మొదలెట్టింది ఆ పొగ నాయకుడి నోట్లోంచి వస్తోందని అశేష ప్రజానీకం గమనించి విస్తుపోయారు ఆ పొగ అంతకంతకూ ఎక్కువయి సభలోని జనాన్ని కప్పేసింది జనంలో కొందరు ఆ పొగను కొద్దిగా వాసన చూసారు వాళ్ల మొహాలు విప్పారినయి అంతే, ఎంతో మంది జనం ఒక్కసారే లేచి చప్పట్లు కొట్టి మైదానంలోంచి బయటకు పరుగెత్తారు అంతా గంధరగోళం తొక్కిసలాట

నాయకుడు సభలో జరుగుతున్న కలకలానికి చలించకుండా ఉపన్యాసం ఇస్తూనే వున్నాడు ఉప నాయకులు ఉపన్యాసం ఆపేయమని నాయకుడ్ని ప్రార్థించారు మీదికెళ్లి మైకు లాక్కున్నారు కానీ నాయకుడు వూరుకోలేదు ఉప నాయకులని డిష్యూం డిష్యూం అని తలో పక్కకి విసిరేసాడు ఓ పక్క ఉపన్యాసం చెపుతూనే

బయటకు వెళ్లిన జనం మరి కొద్దిసేపట్లో తిరిగి వచ్చేశారు—ఖాళీ గ్యాసు సిలిండర్లతో. ఈ సారి ఆడవాళ్ళు ఎంతో మంది వచ్చారు గాల్లో వున్న



గ్యాస్‌కేమీ ఓటు

గ్యాసుని ఆత్రంగా సిలెండర్లలో నింపుకోవాలని గొడవపడి పోయారు కొందరు సంతోషంలో సిలెండర్ల పై మూతల్ని నోటితో లాగి పారేశారు ఆశ్చర్యం గాలిలోని గ్యాసు సిలెండర్లలోకి వెళ్ళిపోయింది- పాము బుట్టలోకి వెళ్ళినట్టుగా నిండిపోయింది అనుకున్న వాళ్ళు మళ్ళా సిల్లెండర్లకు, మూతలు పెట్టి సంతోషంగా అరిచారు చివరకు జనమంతా ఇట్లా గావు కేకలేసి శపథం చేశారు

నాయకుడు జిందాబాద్! నాయకుడు జిందాబాద్!! రేపు ఎలక్షన్లలో మా ఓట్లు పక్కింటి వాళ్ల ఓట్లు వూళ్ళోలేని వాళ్ల వోట్లు, వెయ్యలేని వాళ్ల ఓట్లూ, అన్ని రకాల ఓట్లూ మీకే వేస్తాం! గ్యాస్‌కే మన ఓట్లు! ఆడపడుచులారా గ్యాస్‌కే మన వోట్లు! (ఆడవాళ్లకి గ్యాస్ అంటే చాలా యిష్టం పొద్దస్తమానం దానితో నేకదా మరి పని)

ఇది జరిగిన వారం రోజుల తర్వాత వార్తా పత్రికల్లో ఇట్లా వచ్చింది

వాగుడు గ్యాస్‌తో వంట చెయ్యవచ్చు!

బహు రంగుల సబ జనవరి మూడు ఇప్పటి వరకు సైన్సు చరిత్రలో ఎంతోమంది మేదావులూ, శాస్త్రజ్ఞులు తమకు వచ్చిన ఆలోచనల్తో ప్రయోగశాలల్లో కుస్తీ పట్టి పలితాలు చూసుకుని, సైన్సు పత్రికల్లో వ్యాసాలు రాసి తర్వాత డాక్టరేటులు పుచ్చుకుంటారు ఆ ప్రయోగాలు, పలితాలు దేశం మీదకు వదులుతారు అప్పుడు జనం వాటిని ఉపయోగించుకుంటారు కానీ అందుకు బిన్నంగా ఇప్పుడు జరిగింది వేదిక మీద ఉపన్యసిస్తున్న నాయకుని నోట్లోంచి వస్తున్న గ్యాసు వంటకు పనికి వస్తుందని జనం పసిగట్టేశారు ఎంతోమంది ఖాళీ గ్యాసు సిలెండర్లను ఆ కొత్త గ్యాసుతో నింపుకున్నారు ఆ తర్వాత కొందరు శాస్త్రజ్ఞులు దీనిమీద పరిశోదనలు వెనువెంటనే జరిపారు అందులో తేలిన విషయాలు ఇవి

ఈ గ్యాసు మామూలుగా గ్యాసుకన్నా వెయ్యి రెట్లు శక్తి గలది చాలా చౌక.

దీనిని పీలిస్తే గుండెల్ని వూప పారేస్తుంది మతి భ్రమణ కలిగిస్తుంది

దీనిమీద వండిన వంటకాలు అతి రుచి కలిగి వాసనలు వెదజల్లుతాయి ఇది శరీరానికి ఆరోగ్యాన్నిస్తుందా లేదా అన్న విషయం మీద ఇంకా పరిశోదనలు చెయ్యాల్సి వుంది

* * *

ఎలక్షన్లు జరిగాయి శపదం చేసి జనం ఓట్లు వేసిన పార్టీ బ్రహ్మాండంగా గెలిచింది మంత్రి మండలి ఏర్పాటు జరిగింది అందరూ ప్రమాణ స్వీకారం చేశారు

మరునాడు జనం అంతా పెద్ద వూరేగింపుగా తమ నాయకుడి దగ్గరకు వెళ్లారు ప్రతి కుటుంబంలోనూ గ్యాసు ఒక ముఖ్యమయిన వస్తువు అది లేనిదే జీవితం గడవదు గ్యాసులేకపోతే మొగుడు పెళ్లాల మధ్య మనస్పర్ధలు ఏర్పడుతున్నాయి (ఉదా ఒకటవ కద) నిప్పులాంటి వాళ్ళు నీరుగారి పోతున్నారు (ఉదా రెండవ కధ) కాబట్టి ప్రతి కుటుంబానికి ఒక గ్యాసు పొయ్యి వుండేటట్టు చూడాలి దేశంలో సంపదంతా వున్న వాళ్ల దగ్గరే వుంది ఒక్కొక్కరి దగ్గరా రెండు మూడు గ్యాసు సలెండర్లు వున్నాయి అందువల్లే కొందరు గ్యాసు పొయ్యిలేక ఆకలి చావు చస్తున్నారు ఈ గ్యాసు దారిద్ర్యాన్ని రూపు మాపాలి మీ తొంభై సూత్రాల పథకంలో దీన్ని కూడా చేర్చి దీనికో మంత్రిని వెయ్యాలి అప్పటి గాని ఈ దేశానికి పట్టిన గ్యాసు దరిద్రం పోదు అని విజ్ఞప్తి చేశారు

దీని గురించి సబలో చర్చకు వచ్చింది ప్రజల విజ్ఞాపనలో ఎంతో నిజముందని దానికి ఒక మంత్రిని వెయ్యటంలో గల ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు

వెంటనే గ్యాసు మంత్రిత్వశాఖ ఏర్పాటుకు అందరూ ఆమోదించారు

మంత్రి పదవి రాలేదనుకున్న మందురావుకి గ్యాసు మంత్రిగా బాద్యతలను అప్పగించారు


ఆ మరునాటి నుంచే ఆయనకు గ్యాస్- ట్రిక్ ట్రబులు మొదలయింది ! □

కొత్త నాణెం


ద్వేషుల మీద ప్రేమతో
వంచకుల మీద విశ్వాసంతో
అపకారుల మీద ఓర్పుతో
రాత్రి నిద్రలో
మునిగి పోతున్నాను
అందుకే- ఉదయాన్నే
ప్రశాంతంలో తేలి
హృదయంలో ఏదో
మధుర గీతం వింటున్నాను-
సూర్య కిరణాలు అల్లుకుంటూ
పగలు
త్యాగం మీద నడుస్తున్నాను
అందుకే- అంత తేలిగ్గా
ఏ మధుర గీతాన్నీవినిపించలేని
ఈ ప్రపంచం
నా జేబులో
రూపాయి నాణెంలా వుంది!!


—ఆచార్య తిరుమల

శ్రీమతి శిరీషా అవార్డు (1984) బంగార పతకం మూడు కదల బంగారం' నవలకి లబించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అద్యక్షత వహించిన డా సి నారాయణరెడ్డి, నవలా రచయిత అవార్డు గ్రహీత శ్రీ రాచకొండ విశ్వనాదశాస్త్రి శ్రీ రాంషా శ్రీ ఆకెళ్ల సూర్యనారాయణమూర్తి గార్లని చిత్రంలో చూడవచ్చు



మీరు శరీరదార్ఢ్యం కావాలనుకుంటే, బుల్‌వర్కర్ దాన్ని మీకు సమకూరుస్తుంది- రోజుకు కేవలం 5 నిమిషాల్లో







ఇదిగో కండలుగల భుజాలను పెంచుకునే తీరు



ఈ వ్యాయామం వెనుక కండలను పెంచి కార్యసాధకుడు అనిపించేసే రూపాన్నిస్తుంది



ఇది ముంజేతులకు సరికొత్త బలాన్నిస్తుంది



ఈ వ్యాయామం లోతైన కండలుగల బలమైన ఛాతీనిస్తుంది



ఉబ్బిన పొట్టను కండగల గట్టి దానిగా తీర్చి దిద్దుతుంది



ఈ వ్యాయామంతో ఉక్కులాంటి గట్టి పిక్కలు రూపొందుతాయి

"శరీర దార్ఢ్యం కోసం తొందరగా, సులభంగా ఫలితాలు సాధించే వ్యాయామ కార్యక్రమం కావాలనుకుంటున్నారా? బుల్‌వర్కర్ ఆ వ్యాయామాలన్నిటినీ రోజుకు కేవలం 5 నిమిషాలకు కుదించి మీ శరీరానికి పూర్తి దార్ఢ్యం చేకూరుస్తుంది: మీ భుజాలు, వీపు, చేతులు, ఛాతీ, కడుపు, కాళ్లు దృఢంగా రూపొందుతాయి" అంటున్నారు శరీర దార్ఢ్య నిపుణులైన బాబ్ బ్రిటన్.

ఇట్టే అయిపోతుంది: ఒక్కొక్క వ్యాయామానికి కేవలం 7 సెకండ్లే! రోజుకు ఒక్కసారి!


ఎంతో సులభం: మామూలుగా ఆరోగ్యంగా వున్న 15 నుంచి 65 ఏళ్ల మధ్య వయస్సు గల మగవారెవరైనా ఈ వ్యాయామాలన్నిటినీ అలసిపోకుండా చెయ్యవచ్చు.

మొట్టమొదటి రోజునుంచే మీ శరీర దార్ఢ్యం పెరుగుతుంది. సాధనంలోనే అమర్చబడిన పవర్ మీటర్ గేజ్‌లో దాన్ని మీరు చూసుకోవచ్చు. రెండు మూడు వారాల శిక్షణ తర్వాత చాలా మంది పురుషుల్లో భుజాలు, ఛాతీ, దండల్లోని కండరాలు 2 నుంచి 5 సెం. మీ. పెరుగుతాయి. నడుము భాగంలో 2 నుంచి 5 సెం.మీ. కొవ్వు తగ్గుతుంది. అది కేవలం ప్రారంభం మాత్రమే! మీ శరీరంలోని ఏ భాగాన్నయినా మీరు పెంచుకోవాలన్నా, తగ్గించుకోవాలన్నా అందుకు ప్రత్యేక వ్యాయామాలు ఉన్నాయి. అంతేకాదు, బుల్‌వర్కర్ శిక్షణ కొనసాగుతున్న కొద్దీ, ప్రతిసారీ మీరు మరింత బాగా చేయగలుగుతారు. ఈ శిక్షణ మీకు ఎప్పుడు సులభంగానే ఉంటుంది. ఎందుకంటే ప్రతిసారికీ మీ శక్తి దాదాపు 1% పెరుగుతూ ఉంటుంది -అంటే మొదటి 3 నెలల్లో 50% వరకు పెరుగుతుందన్న మాట

అంతర్నిర్మితమైన పవర్ మీటర్



అంటే మీ కండబలాన్ని నిజంగా రోజు రోజుకూ పెరుగుతోందని చూసుకోవచ్చునన్న మాట! మీరు బుల్‌వర్కర్-3 ని దగరగా నొక్కగానే, మీ కండల శక్తి పవర్ గేజ్‌ని ప్రత్యేకంగా మాత్రిక రింపబడిన స్కేల్‌పై జారుస్తుంది దాంతో మీరు మీ శరీరంలోని ప్రతి కండ కూడా ఎంత బలంగా రూపొందిందో మీరే చూసుకోవచ్చు



ఉచితం

బుల్‌వర్కర్ వారి

పాకెట్ ఎక్సర్‌సైజర్

రూ 96/- విలువ గలది

బలాన్ని కండలను పెంచే గ్యారంటీ గలది



ఈ కానుక సదుపాయం కొది కాలానికే పరిమితం

ఉచితం

బుల్‌వర్కర్ క్యారీయింగ్ కేస్, బొమ్మలతో ఎక్సర్‌సైజ్ ఛార్ట్ మరియు న్యూట్రిషన్, ట్రెయినింగ్ గైడ్‌తో సహా 24 పేజీల పుస్తకం

బుల్‌వర్కర్
మెహతా మహల్ 15 మేథ్యూ రోడ్
బొంబాయి 400 004

త్వరపడండి! ప్రత్యేక సదుపాయం కొద్ది కాలానికే పరిమితం

ఈ కూపన్ ఇవాళే పోస్టు చేయండి!

బుల్‌వర్కర్-3 మెహతా మహల్ 15 మాథ్యూ రోడ్ బొంబాయి 400 004 — 263-PE TEL — SW 28

దయచేసి నాకు బుల్‌వర్కర్-3 వెంటనే పంపండి ఫలితాలు నాకు 14 రోజుల్లోగా పూర్తి సంతృప్తినివ్వకపోతే నేను వస్తువులన్నిటినీ తిప్పిపంపి దీని వెల డబ్బును (పోస్టు పంపకం ఖర్చులు మినహాయించి) వెంటనే వాపసు చేయమని కోరవచ్చునని గ్రహించాను

దయచేసి తగిన గడిలో ☑ టిక్కు పెట్టండి.

☐ రిజిస్టర్డ్ పోస్టు పార్సిల్‌లో పంపండి నేను రూ 314/- డ్రాఫ్టు/ఐ పి ఓ /ఎమ్.ఓ ద్వారా పంపుతున్నాను దాని నంబరు.... .. తేదీ ....
(బుల్‌వర్కర్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి చెల్లించవలసినది)

☐ వి పి పి ద్వారా పంపండి సరకు అందిన మీదట పోస్టుమన్‌కు నేను రూ 314 చెల్లించగలనని మాట ఇస్తున్నాను

పేరు ....

చిరునామా ....

.... పిన్ కోడ్ .... సంతకం ....

సీరియల్

దేదీప్య

కంచుమర్తి వెంకటేశ్వర రావు

(గత సంచిక తరువాయి)

ఊరునుండి వచ్చిన మర్నాడు సరళ దగ్గరకు బయలుదేరింది దేదీప్య సరళకు భర్త కనిపించాడని, అతనిలో మార్పు వచ్చిందని నీకోసం అతను వస్తాడని చెప్పాలి సరళను ఆనందంలో ముంచెత్తాలనుకుంది

రోడ్‌క్రాస్ చేస్తున్న దేదీప్య ఆగిపోయింది

శివప్రసాద్ కారు ఆమె దగ్గరకు వచ్చి ఆగింది

ఎక్కడకు బయలుదేరారు

సరళ దగ్గరకు

ఈపాటికి రాఘవగారు వచ్చే ఉండాలి లేకపోతే ఈ శుభవార్త ఆమెకు చెప్పాలి అంతేనా రండి నేను కూడా వస్తాను

దేదీప్య కాదనలేక పోయింది

కారులో కూర్చుందేగాని ఎంత తొందరగా సరళకు చెప్పాలా అని దేదీప్య మనసు ఆతృత పడుతుంది

చూసారా మీరు ముందు మాతో రానని చెప్పారు వచ్చిన తర్వాత మీ స్నేహితురాలి జీవితం చక్కబెట్టారు వచ్చినందుకు మంచి ఫలితం కనిపించింది యామె కరెక్ట్

దేదీప్య నవ్వింది

కారు ఇంటి ముందాగింది

కారులోంచి దిగిన శివప్రసాద్, దేదీప్య గుమ్మందగ్గరే ఆగిపోయారు

లోపల రాఘవ కుర్చీలో కూర్చుని కబుర్లు చెబుతున్నాడు సరళ అతని ఒడిలో తల ఉంచి వింటుంది సరళ బుగ్గలమీద కన్నీటి చారికలు స్పష్టంగా కనిపిస్తున్నాయి కొన్ని సంవత్సరాల ఎడబాటు వలన వాళ్ళకీ లోకంలో ప్రస్తుతం ఏవీ కనిపించడంలేదు

లోపలకు వెళ్ళబోతున్న దేదీప్యను గబుక్కున చేతులు పట్టుకుని ఆపాడు శివప్రసాద్

దేదీప్య నిర్ఘాంత పోయింది

మాట్లాడకుండా రండన్నట్లు దేదీప్యకు సైగచేస కారుదగ్గరకు తీసుకొచ్చాడు

దేదీప్య చేతులు తనచేతిలో

క్షమించండి ఎన్నో ఏళ్ళు ఎడబాటు అనుభవించిన ఆ దంపతుల ఏకాంతంకు భంగం కలిగించకూడదనే ఉద్దేశ్యంతో మిమ్మల్ని ఆపాను

నొచ్చుకున్నాడు శివప్రసాద్

దేదీప్య అతన్ని చురుగ్గా చూసింది

అప్పటికి కానీ గుర్తురాలేదు శివ ప్రసాద్‌కు తన చేతుల్లో ఇంకా దేదీప్య చేతులున్నాయని గబుక్కున వదిలేసాడు

"సారీ

"ఏలాగూ బయలుదేరారు ఇంటికి రండి శిరీష చూస్తుంది

కాదనలేదు దేదీప్య

"అక్క, శిల్ప వెళ్ళిపోవడంతో ఇల్లంతా వెల వెల బోతుంది ఇన్నాళ్ళు ఆ ఇంటిలో ఒంటరిగా బ్రతకడానికి అలవాటు పడ్డ నాకు అక్క, శిల్ప వాళ్ళతో బాటు వచ్చి సంతోషాన్ని, ఆనందాన్ని

> **జరిగిన కథ–10 : శిరీష తన అక్క కూతురా! కాదా! అనేది తెలుసుకొనే వరకు పెళ్ళి మాట తల పెట్ట కూడదను కొంటుంది దేదీప్య. శివ ప్రసాద్, శిల్ప, శిరీషలతో కలసి సుస్మిత వాళ్ళ ఊరు వెళుతుంది దేదీప్య. అక్కడ సరళ భర్త రాఘవను చూస్తుంది. అతడు దేదీప్యకు తన గత చరిత్రను చెప్తాడు. సరళ జీవించి ఉందని దేదీప్య ద్వారా తెలుసుకున్న రాఘవ ఆమెకు తన కృతజ్ఞతలు తెలుపుకొంటాడు.**

ఇచ్చారు ఇప్పుడు అందరూ వెళ్ళిపోవడంవలన పాత ఒంటరితనంలో బ్రతకడానికి, అలవాటు పడ్డానికి ఇంకాకొన్ని రోజులు పడుతుంధి

'ఆ ఇంట్లో నేను నవ్వుతూ ఉంటున్నానంటే శిరీషవలనే

శివప్రసాద్ మాటలు కొత్తగా ఉన్నాయి ఈ రోజు అనుకుంది దేదీప్య

అతని వైపు చూసింది

అతని ముఖంలో అలుముకున్న నీలినీడలు

అమాయకత్వం మూర్తీభవించిన అతని అందమైన ముఖాన్ని తన చేతుల్లోకి తీసుకుని చిలిపిగా నుదుటి మీద ముద్దులు కురిపించి నేనున్నాను అనాలనిపించింది దేదీప్యకు

ఆలోచన రాగానే దేదీప్య బుగ్గలు అరుణిమ దాల్చాయి

తలవంచుకుంది

తను ఇలా ఆలోచిస్తున్నానేమిటి?

అతన్ని ప్రేమిస్తున్నానా

అతన్ని చూడగానే తన తనువెందుకు పులకరిస్తుంది

అతనితో మాట్లాడాలనే తపన ఎందుకు కలుగుతుంది

అయితే తనెందుకు అతనితో ఫ్రీగా మాట్లాడలేక పోతుంది

'దిగండి'

శివప్రసాద్ పిలుపుతో వాస్తవానికి వచ్చింది

దేదీప్య లోపలకు వెళ్ళేసరికి శిరీషను ఆడిస్తుంది ఆయా

దేదీప్యను చూసి పరుగెత్తుకుని వచ్చింది

నమస్తే టీచర్ అంది ముద్దుగా

దేదీప్య ముద్దు పెట్టుకుని పుస్తకం తీసింది

శివప్రసాద్ డ్రెస్ మార్చుకుని వచ్చి వాళ్ళ కెదురుగా సోఫాలో కూర్చుని టీపాయ్ మీదున్న లెటరులను పేపరును చేతిలోకి తీసుకున్నాడు సాయంత్రం కాఫీ తీసుకున్న తర్వాత ఆ రోజు తనకు వచ్చిన లెటరులను పేపరును చదవడం అలవాటు అందుకే అతనికి లెటర్లు వస్తే టీపాయ్ మీద పెడుతుంటారు లెటర్లు వచ్చాయా లేదా అని అడగడు వచ్చిందని ఎవరూ చెప్పరు టీపాయ్ మీద లెటర్లుంటే వచ్చినట్లు లేదా రానట్లే

శివప్రసాద్ ఒక కవరు చదవగానే ముఖంలో రంగులు మారడం అప్పుడే అతనివైపు చూసిన దేదీప్య గమనించింది

ఆ కవరు పారిన్ లెటరు

కవరు పట్టుకుని లోపలకు వెళ్ళిపోయాడు శివప్రసాద్

గంటయింది

శివప్రసాద్ బయటకు రాలేదు

అతను వస్తే బాగుణ్ణు ఇంటిక డ్రాప్ చేస్తానంటే

ఆ రోజు అలా కోపంగా అన్నందుకు 'సారీ చెప్పాలి

కానీ రాలేదు

ఆయాతో అతనికి చెప్పమని చెప్పి ఇంటికి వచ్చేసింది దేదీప్య

33

ఆదివారం

వంట గదిలో అమ్మతో మాట్లాడుతూ కూర్చుంది దేదీప్య

దేదీప్యా సరళ వచ్చిందమ్మా '

బయట నుండి తండ్రి పిలువడంతో ఒక్క ఉదుటున బయటకు వచ్చింది

సరళ, రాఘవ

సరళ దేదీప్యను కౌగలించుకుంది

దేదీప్యా నీకు ఏమిచ్చి ఋణం తీర్చుకోవాలి నాజీవితంలో ఈ శుభగడియ మరిరాదని నిరాశతో బ్రతుకుతున్న నన్ను మళ్ళీ ఆనందమైన జీవితంలోకి అడుగు పెట్టినట్లు చేసావు

చిన్న పిల్లలా వెక్కి వెక్కి ఏడుస్తున్న సరళను ఓదార్చి లాలనగా తల నిమిరింది

సరళా నేనేం చేసాను అతను కనిపించారు కాబట్టి నీ గురించి చెప్పాను అంతే నేను చేసింది అందరి మగవారిలా కాకుండా నిజం తెలుసుకుని నిన్ను ప్రేమించే మనస్తత్వంతో అతను వచ్చారు క్షమించే మనసున్న భర్త ఉన్నందుకు నిన్ను అభినందించాలి అంది దేదీప్య

ఆ రోజు ఆ దంపతులకు ఇంటోనే భోజనం ఏర్పాట్లు చేసింది

భోనాలయిం తర్వాత రాఘవ చెప్పాడు సరళను తనతో తీసుకెళుతున్నట్లు దేదీప్య సంతోషంతో సరళను చూసింది

సరళ సిగ్గు పడింది

రాఘవ దేదీప్యను అదే పనిగ పొగుడుతుంటె బలరాం, పార్వతమ్మ కూతురును గర్వంగా చూసారు

మధ్యాహ్నం సరళ, రాఘవలతో స్టేషనుకు వెళ్ళి సెండాఫ్ ఇచ్చింది సరళ కన్నీటితో టాటా చెబుతుంటే దేదీప్య కళ్ళల్లో కూడా నీళ్ళు నిలిచాయి

ఆ రాత్రి

దేదీప్యా రెండ్రోజుల నుండి అవంతి కలలోకి వస్తుందమ్మా బంగారుతల్లి ఎక్కడుందో, ఏ కష్టాలు పడుతుందో ఒక్కసారి చూడాలని ఉంది

తల్లి మాటలకు చలించింది దేదీప్య

ఈ విషయంలో తనెలా ఓదార్చ గలుగుతుంది

శిరీష కళ్ల ముందు మెదిలింది

శిరీష అవంతి కూతురా, కాదా

శివప్రసాద్‌ను సూటిగా అడిగేయాలి

ఎన్నాళ్ళిలా మనసులో ఈ ఆరాటం ఉంచుకుని బాధపడాలి

శిరీష అవంతి కూతురైతే అక్క ఎక్కడుందో తెలుస్తుంది

శిరీష తల్లి ఎవరు?

ఎక్కడుంది

గట్టిగ అడగాలి

నిజం తెలుసుకోవాలి

ఒక నిర్ణయానికి వచ్చింది దేదీప్య

34

దేదీప్య వెళ్ళేసరికి ఇంట్లో శివప్రసాద్ లేడు శిరీష



కూడ కనబడక పోయేసరికి ఆయాను అడిగింది

"శిరీషకు ఉదయం నుండి జ్వరం అయ్యగారు ఆఫీసుకు వెళ్ళకుండా దగ్గరే కూర్చున్నారు ఇప్పుడే డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళారు ఎవరైనా వస్తే గదిలో కూర్చోమని చెప్పారు "

శిరీషకు జ్వరమనగానే కంగారు పడింది దేదీప్య

మేడమీదకు వెళ్ళింది

గదిలో అన్నీ పుస్తకాలే ఇంగ్లీషు, తెలుగు నవలలు సెల్ఫ్ నిండా ఉన్నాయి

గదిలోకి వెళ్ళిన తర్వాత గుర్తొచ్చింది

ఆ రోజు వానలో తడిసి వచ్చినప్పుడు ఈ గదిలోకి వచ్చి బట్టలు మార్చుకోవడం అర్ధనగ్నంగా ఉన్న తనను శివప్రసాద్ చూడడం

సిగ్గు పడింది

కొంత సేపయిం తర్వాత సెల్ఫ్‌లోని పుస్తకాలను వెదికింది దేదీప్య చేతులు పుస్తకాల మధ్య ఉన్న ఆల్బమ్ మీద పడ్డాయి

చూడాలా వద్దా

సంశయంలో పడింది

ఆల్బమ్ ఎవరైనా చూడవచ్చు

అనుకుని చేతుల్లోకి తీసుకుంది

అన్నీ శివప్రసాద్ ఫోటోలే ఫ్రెండ్స్‌తో ఉన్న ఫోటోలు ఎక్కువ ఉన్నాయి

అంతే

దేదీప్య చూపులు ఒక దగ్గర ఆగిపోయాయి

దేదీప్య కళ్ళు మెరిసాయి

ముఖంలో ఆనందం చోటు చేసుకుంది

ఆ ఫోటో

ఆ ఫోటోలో అక్క, తను

టెన్త్ క్లాసులో తీయించుకున్న ఫోటో

అదే అక్కతో ఆఖరున తీయించుకున్న ఫోటో

అక్కా అక్కా

గుండెల కదుముకుంది ఫోటోను

దేదీప్య కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి

అక్క బ్రతికే ఉంది

శిరీష అక్క కూతురే

తన అనుమానం నిజమైంది

ఇన్నాళ్ళూ తప్పించుకుంటున్న శివ ప్రసాద్‌ను అడిగేయాలి అక్క ఏదని?

దేదీప్య

ఆనందం అవధులు దాటింది

ఆరు సంవత్సరాల తర్వాత అక్క మళ్ళీ కనిపిస్తోంది

అంతకన్నా అదృష్టం ఏముంది?

మరో పేజీ త్రిప్పింది

మరింత ఆశ్చర్యంతో కళ్ళు తిప్పలేక పోయింది

అక్క ప్రక్కన ఉన్న అతను ఎవరు?

శివప్రసాద్ కాదు

శిరీష శివప్రసాద్‌ను 'డాడీ' అంటుంది

శిరీష అతని కూతురనుకుంది ఇన్నాళ్ళూ

కానీ కాదు

శిరీష శివప్రసాద్ కూతురు కాదు

శివప్రసాద్ అక్క భర్త కానే కాదు

అక్క ప్రక్కన ఉన్న అతనెవరు?

అతనే అక్క భర్త

అక్క ఏది?

అక్క భర్త ఎవరు?

అతను ఎక్కడ ఉన్నారు?

శివప్రసాద్ ఎవరు?

శివప్రసాద్ దగ్గర శిరీషను ఉంచి అక్కా, బావ ఎక్కడున్నారు? అన్నీ చిక్కు ప్రశ్నలుగా తోచాయి

కారు హారను వినబడడంతో ఆల్బమ్‌ను సెల్ఫ్‌లో ఉంచి క్రిందకు దిగింది

'నమస్తే టీచర్'

అంత నీరసంలోనూ విష్ చేసిన శిరీషను శివప్రసాద్ చేతుల్లోంచి తీసుకుని ఎత్తుకుంది దేదీప్య

శిరీష అక్క కూతురు

ఏదో తెలియని అభిమానం

గుండెలకు హత్తుకుంది

'నేను నీకు పిన్నినమ్మా' అని చెప్పాలన్నంత ఆవేశం వచ్చింది

చీకటి పడింది

శిరీషను వదలి వెళ్ళడానికి మన సొప్పటం లేదు

శిరీష నిద్ర పోయిం తర్వాత వరండాలో కొచ్చింది

ఇంటికి డ్రాప్ చేస్తారా

దేదీప్య అడిగింది శివప్రసాద్‌ను

శివప్రసాద్ ఆశ్చర్య పోయాడు ఎప్పుడు తను డ్రాప్ చేస్తానన్నా రానని ఖచ్చితంగా చెప్పే దేదీప్య తనంతట తానే అడుగుతుంది ఏమిటో ఇంత మార్పు

గేరేజ్‌లోంచి కారు బయటకు తీసాడు

కారులో కూర్చుందేగాని సంభాషణ ఎలా ప్రారంభించాలో తోచక ఆలోచనలో పడింది

ఆలోచన వచ్చింది

ఇంటికి కాదు ముందు ఒక హోటలు దగ్గర ఆపండి తల నొప్పిగా ఉంది టీ త్రాగి వెళ్దాం" అంది దేదీప్య

శివప్రసాద్‌కు మరింత ఆశ్చర్యం వేసింది

కారు హోటలు దగ్గర ఆపాడు

ఫ్యామిలీ రూంలో కూర్చున తనే స్వీట్‌కు ఆర్డరిచ్చింది

"దేదీప్యా

శివప్రసాద్ పిలుపులో క్రొత్తదనం

ఆ పిలుపులో కమ్మదనం

ఆ పిలుపులో అందమైన అనుభూతి

పారవశ్యమైంది దేదీప్య తలపులు చిగురింతలతో

తలెత్తి చూసింది శివప్రసాద్ చూపులు చిలిపిగా ఉన్నాయి

నో నో ఇప్పుడిప్పుడే మెత్తబడకూడదు అతనినుండి అక్క గురించి తెలుసుకోవాలి అంతవరకూ తన భావం వ్యక్తం చేయకూడదనుకుంది

స్వీటు తీసుకుని కాఫీ త్రాగిం తర్వాత దేదీప్య సూటిగా శివప్రసాద్ కళ్ళలోకి చూసింది

శిరీష తల్లి ఎవరని ఒకసారి అడిగేను జవాబు చెప్పకుండా తప్పించుకున్నారు ఇప్పుడు చెప్పండి అబద్ధం చెప్పితే నా కళ్ళల్లో కనిపిస్తున్న మీ బొమ్మకు మనసు లేదని ప్రేమించే అర్హత లేదని నిర్ణయించుకుని ఆ బొమ్మను చెరిపేసుకుంటాను మళ్ళీ ఆ బొమ్మ నా కళ్ళల్లో కనిపించకుండా ఉండడానికి దూరంగా వెళ్ళిపోతాను

దేదీప్య మాటలకు శివప్రసాద్‌లో కలవరం కలిగింది

ఏమిటి దేదీప్య ధోరణి?

ఆ మాటల్లో భావం లీలగా అర్థమైంది

శివప్రసాద్ మనసు ఆనందంతో గంతు లేసింది

అంతలోనే నీరుగారిపోయాడు

శిరీష తల్లి గురించి

ఎలా చెప్పాలి

చెప్పండి శిరీష తల్లి ఎవరు?

ఈసారి కూడా శివప్రసాద్ మాట్లాడలేదు

అవును మీరెందుకు చెబుతారు మీరే నిజంగా శిరీషకు తండ్రైతే తల్లి కోసం బాధ పడుతున్న ఆ చిన్న మనసు తపన అర్థమయ్యేది

శివప్రసాద్ చకితుడయ్యాడు

మీరే నిజంగా శిరీషకు తండ్రయితే

దేదీప్య ఎలా అనగలిగింది మాట తను శిరీష డాడీ కాదని ఎవరు చెప్పారు అంతా అయోమయంగా ఉంది

చాలా టైమయింది మీ ఇంటి దగ్గర డ్రాప్ చేస్తాను రండి అన్నాడు టాపిక్ మారుస్తూ

ఆ గౌరవం వద్దు దేదీప్యా అనండి చాలు "

కుర్చీలోంచి లేవబోతున్న శివప్రసాద్‌ను వారించింది

అతని చేతులను పట్టుకుంది

అతను దేదీప్యను చూసాడు సూటిగా

ప్లీజ్ చెప్పండి మీ రెందుకింత నాటకమాడుతున్నారో చెప్పండి మీరు అబద్ధం చెప్పడానికి ప్రయత్నిస్తే మాత్రం ఈ దేదీప్య మళ్ళీ మీ ఛాయలకు కూడా రాదు

అంది ఆవేశంగా

సారీ ఇప్పుడేం చెప్పలేను అయినా హోటలులో ఎందుకింత సంభాషణ బయటకు వెళదాం

దేదీప్య మాటలు వినకుండానే బయటకు వచ్చాడు


బిల్లు చెల్లించి బయటకు వచ్చింది దేదీప్య

కారులో కూర్చుని దేదీప్యను రమ్మన్నాడు

సారీ నేను రాను ఆటోలో వెళ్ళగలను

అనేసి శివప్రసాద్ మాట వినిపించుకోకుండా అప్పుడే అక్కడ ఆగిన ఆటోలో ఎక్కి పోనియ్యమంది దేదీప్య

(ఇంకా ఉంది)



“మీ గ్యాస్ సిలెండర్‌ని మార్చేటప్పుడు మొట్టమొదటగా మీరు చెయ్యవలసిందేమిటి ?”



మొట్టమొదటగా, వంటింట్లోని నిప్పు, మంటలనూ అన్నిటినీ ఆర్పెయ్యండి; దీపం, అగరువత్తి, కిరసనాయిలు స్టవ్, పొయ్యి, సిగరెట్లు, అన్నీను. తర్వాత ఎలక్ట్రికల్ ఉపకరణాలన్నిటి తాలూకు స్విచ్‌లనూ ఆర్పెయ్యండి; రిఫ్రిజిరేటర్‌ని కూడా. అలా చేసారుగా, మంచిది.

దాంతోబాటే, డెలివరీ మేన్ యివన్నీ చేసేలా చూడండిక.

1. ప్రెషర్ రెగ్యులేటర్ స్విచ్/ సిలెండర్ వాల్వ్‌నీ, మీ స్టవ్‌పైన గలగ్యాస్ ట్యాప్స్‌ని/మూసెయ్యడం.
2. కొత్త సిలెండర్‌పైన గల సీల్‌ని మీకు చూపించడం.
3. సిలెండర్ వాల్వ్ / రెగ్యులేటర్ జాయింట్, రబ్బర్ ట్యూబ్, వాటి కనెక్షన్లూ వీటికి లీకేజ్ అవుతోందేమో పరీక్ష చెయ్యడం.
4. రెండు బర్నర్లనూ వెలిగించడం, అవి ‘ఫుల్’ నుంచి ‘లో’ దాకా సరిగ్గా పనిచేస్తూన్నాయా అని పరీక్షించడం.
5. ఏ అవసరం అయినా కలిగితే, మెకానిక్‌కోసం కబురు పెట్టడం.

భద్రత దృష్టితో, యివి చెయ్యండిక.



కుకింగ్ గ్యాస్‌ని మీ నేస్తంగా చేసుకోండి.

ARTIG 4365 TEL

ప్రజల హితంకోసం భారత్ పెట్రోలియమ్ కార్పొరేషన్ లిమిటెడ్ వారిచే యిది విడుదల చేయబడినది.

అంటార్కిటికా అద్భుతాలు!

ఇన్నాళ్ళుగా తెర వెనుక ఉన్న అంటార్కిటికా **ప్రాంతం విశేషాలు** ఇప్పుడు తెర మీదికొచ్చాయి. **ప్రపంచ దేశాలు** అంటార్కిటికా ప్రాంతాన్ని తరచి తరచి పరిశోధిస్తున్నాయి. మానవ జీవితం సుగమ్యం కావడానికి ఏ కొఱతా అడ్డంకీ ఉండకూడదు. ప్రళయాంతకంగా పరిణమించబోయే ఆహార సమస్య, ఇంధన సమస్య ఇత్యాది వాటికి సమాధానం చెప్పడానికి వీలుగా అంటార్కిటికా గర్భంలోకి శాస్త్రజ్ఞులు ప్రవేశించారని చెప్పవచ్చు. ఇక్కడ ఆహార ప్రత్యామ్నాయాలు ఇంధన తైలాలు శక్తి వనరులు లభ్యం కాగలవని అంచనా. అది నిజమేనని పరిశీలనలు వెల్లడి చేస్తున్నాయి.

భారత దేశం కూడా అంటార్కిటికా పరిశీలనల పట్ల ఉత్సాహాన్ని చూపడం దాని అవసరాన్నే గురుతు చేస్తుంది. ఇప్పటి వరకు మూడు బృందాలు అంటార్కిటికా చేరుకొని పరిశోధనలు జరిపినట్లు భోగట్టా. ఈ బృందాలలో భూగర్భ శాస్త్రం, ఖగోళ శాస్త్రం, సాగర శాస్త్రం, జీవ శాస్త్రం భౌతిక శాస్త్రం, రసాయనిక శాస్త్రం ఇత్యాది రంగాలలో అత్యంత నిపుణులైన వారు ఉన్నారు. ఎంతో ప్రయాసతో ప్రాణాలకు తెగించి వారు జరిపిన పరిశోధనల వల్ల ఎన్నో ఆసక్తికరమైన అంశాలు తెలియవచ్చాయి. అంటార్కిటికా అంత ప్రమాదకరమైన స్థలమా అని ఎవరికైనా సందేహం రావచ్చును.


ఆర్కిటికాకు అభిముఖంగా ఉన్న అతి శీతల ప్రాంతం అంటార్కిటికా. ఉత్తర ధ్రువం వద్ద కేంద్రీయంగా ఉన్న సుదూర తీరం. భారత దేశం ఉపఖండానికి, ఈ అంటార్కిటికాకు పరిమాణంలో ఎంతో వ్యత్యాసముంది. అంటార్కిటికా ఇండియాకన్నా మూడున్నర రెట్లు పెద్దగా ఉంది. ప్రపంచ విస్తీర్ణంలో పదవ వంతు భాగాన్ని ఆక్రమించుకొని ఉందని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. 95 శాతం వరకు ఆ ప్రాంతమంతా మంచు చేత కప్పబడి ఉంటుంది. కొన్నిచోట్ల మంచు పొరలు బాగా దట్టంగా అలుముకొని ఉండి 4500మీటర్ల వరకు మందాన్ని కలిగి ఉంటాయి. భూగోళం మొత్తం మీద అపారమైన నీటి సంపద ఉన్న ప్రాంతమిదే! మంచు బాగా పేరుకొనిపోయి, 30 మిలియన్‌ల క్యూబిక్ కిలోమీటర్ల వరకు విస్తరించుకొని ఉంటుందని తెలియవస్తోంది. పైగా మంచు కురియడం మరింత ఎక్కువయ్యే అవకాశమున్నట్లు చెబుతున్నారు. కరడు కట్టించే ఇటువంటి ప్రాంతంలో మానవ మాత్రులుండడం అసాధ్యమే కదా! అయినప్పటికీ తెగించి వెళ్లారంటే మన శాస్త్రజ్ఞులకు కృతజ్ఞతలు చెప్పుకోకుండా ఉండలేము.

అంటార్కిటికా హిమ ఖండ దృశ్యం. పరిశోధిస్తున్న బృందాన్ని చూడవచ్చు.



జనవరి 9, 1982న 21 మందితో డాక్టర్ యస్. జడ్. ఖాసిమ్ నాయకత్వంలో మన దేశం నుంచి మొట్ట మొదటి బృందం అంటార్కిటికాకు బయలుదేరింది. ఇలా వెళ్లిన ఆసియా దేశాలలో మన దేశం రెండవది. మొదటిది జపాన్. భారత ప్రభుత్వానికి చెందిన సాగర శాస్త్ర విభాగం ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ ఖాసిమ్ సముధికోత్సాహంతో పలు రకాల పరిశీలనలకు నాంది పలికించారు. రెండవ బృందం మొదటి బృందం బయలుదేరిన పదకొండు నెలల తరువాత బయలుదేరింది. బృంద నాయకుడు భారతీయ భూగర్భ శాస్త్ర తనిఖీ విభాగం డయిరక్టర్ శ్రీ ఏ. కె. రయినా. ఇకపోతే మూడవ బృందం నవంబర్ 1983లో బయలుదేరింది. ఈ మూడు బృందాలవారు జరిపిన ఎన్నో రకాల పరిశీలనల ద్వారా అంటార్కిటికా స్వరూపం నేడు పూర్తిగా అవగాహనకు వచ్చింది. మనవారే గాక వేరే దేశాలవారు కూడ ఈ ప్రాంతంలో విశేషంగా పరిశోధనలు జరపడం వల్ల అంటార్కిటికా విశేషాలెన్నో వెలుగులోకి వచ్చాయని చెప్పవచ్చు. రెండు బృందాల కోసం భారత్ పెట్టిన 4 కోట్ల రూపాయల ఖర్చు భవిష్యత్తుకు పెట్టుబడి వంటిదని ఖాసిమ్ అనడం- అంటార్కిటికాలోని అపారమైన భూగర్భ జీవ సంపదలేపాటివో- తెలియజెబుతుంది.

అంటార్కిటికాలో ఏప్రిల్- సెప్టెంబర్ సీజన్‌లో అయితే ఉష్ణోగ్రత 40 నుంచి 70 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు పడిపోతుంది. ప్రపంచంలోనే అత్యధిక తక్కువ ఉష్ణోగ్రత 88.35 సెంటీగ్రేడ్ డిగ్రీలని, అది కూడ ఇక్కడ రికార్డ్ చేసిందేనని (1960లో) తెలుస్తోంది. భారతీయ బృంద నాయకుడు రయినా అంటారు- అక్కడ ప్రతి ఒకటీ గడ్డ కట్టుకొని ఉంటుంది. చివరికి కోడి గ్రుడ్లను పగలగొట్టాలన్నా సుత్తులు కావలసి వస్తాయి- అని! మంచు మయం ఆ ప్రపంచమని అక్కడికెళ్లి వచ్చిన డాక్టర్ ఏ. కే. బక్షీ అంటారు. భూగర్భ శాస్త్రవేత్తల అంచనా ప్రకారం ఈ ప్రాంతంలో ఉన్న మంచంతా ద్రవీభవించినట్లయితే ప్రపంచంలోని తీర ప్రాంతాలన్నీ వరదల్లో కొట్టుకొని పోతాయి. 50 మీటర్ల ఎత్తు వరకు తరంగాల తాకిడి 'ఉంటుందట! ఈ మంచు పొరల్లో 40 నుంచి 50 మిలియన్ సంవత్సరాల జీవ రసాయనిక చరిత్ర నిక్షిప్తమై ఉంటుందని బేరీజు వేస్తున్నారు. రశ్మ్యుద్ధారక ప్రవాహాలు కూడ నిగూఢమై ఉంటుందని సెలవిస్తున్నారు. ఈ వివరాలను గనుక పూర్తిగా తెలుసుకోగలిగితే పరిణామ ప్రవృత్తి జీవపరంగా ఏ విధంగా జరిగి ఉంటుందన్న సంగతే కాక భూమి స్థితి ఏ విధంగా మార్పు చెందుతూ వచ్చిందన్న అంశం కూడ తేటతెల్లమవుతుంది. అంతేగాక "గాండ్ వానాలాండ్ పరికల్పన"లోని నిజానిజాలు కూడ తెలుస్తాయి. ఈ పరికల్పన ప్రకారం గతంలో అంటార్కిటికా, భారత్, దక్షిణ అమెరికా,




అంటార్కిటికాలో ఎక్కడ చూచినా కనిపించే పెంగ్విన్ పక్షులు

ఆఫ్రికా ఆస్ట్రేలియా అన్నీ ఏకమై ఉండి కాలానుగతంగా వచ్చే విబిన్నమైన మార్పుల వల్ల వేటికవే ప్రత్యేకమైన ప్రతిపత్తి ఉన్న ఖండాలుగా విడిపోయాయి ఈ వాదంలో సత్యముందనే అనిపిస్తుంది!

భౌగోళికంగా అంటార్కిటికాకు ప్రశస్తమైన స్థానముంది మొత్తం భూగోళంలోని వాతావరణ పరిస్థితిని క్రమబద్ధం చేయగల స్థాయి అంటార్కిటికాకు ఉందని ధ్రువ ప్రాంతాల నిపుణులు అంటున్నారు సూర్య కిరణాలను అంతరంలోకి పరావర్తింపజేసి వాతావరణంలోని నీటి శాతాన్ని తగిన మోతాదులో ఉంచి ఉష్ణోగ్రతను భూగోళంలోని మొత్తం జీవస్థితికి అనుకూలంగా ఉండేలా అంటార్కిటికాలోని అద్దాలవంటి మంచు ఫలకాలు సహకరిస్తున్నాయని వారు చెబుతారు భౌగోళిక వాతావరణ పరిస్థితిపై సౌర సంబంధమైన ప్రబావం ఎలా ఉంటుందో ఇంకా బాగా తెలుసుకోవలసి ఉంది మొదటి బృందం ఈ దృగ్విషయాన్ని పరిశీలించడానికే దక్షిణ్ గంగోత్రి అనే వాతావరణ కేంద్రాన్ని- బ్యాటరీలు కంప్యూటర్ క్యాసెట్లద్వారా నడిచే కేంద్రాన్ని- రూపొందించి వచ్చింది ఈ సంవత్సరాంతంలోగా ప్రయోగించే సౌర ఉపగ్రహానిక ఈ వాతావరణ కేంద్రానికి అనుసందానం జరిపించాలని మనవారు అనుకొంటున్నారని మూడవ బృందం సభ్యుడైన అశోక్ కుమార్ తెలుపుతున్నారు

అంటార్కిటికా ప్రకృతిసిద్ధమైన అమోఘమైన ప్రయోగశాల ప్రపంచంలో ఎక్కడా కానంతటి అత్యంత పరిశుభ్రమైన పరిశోధనాలయం అది కాలుష్యం అనే మాట వినిపించదు లక్షలు ఖర్చు పెడితే వీలు కాని ప్రయోగాత్మక ప్రమాణాలు ఈ ప్రాంతంలో సునాయాసంగా స్వతః సిద్ధంగా లభ్యం కావడం ప్రకృతి వరం అయితే ఇటీవల రశ్మి ధార్మిక ప్రయోగాల పలితాలు పరిశీలించడానికి పలు దేశాలవారు ఈ ప్రదేశాన్ని ఎంపిక చేసుకొంటూ ఉండడం వల్ల ఇక్కడి వాతావరణం కూడ కలుషితమయ్యే ప్రమాదముంది ఏరోసాల్ ఏరో బయలాజికల్ సంబందిత పదార్థాలు- మొదలైన వాటి ప్రబావాన్ని కూడ పరిశోధించడానికి ఈ క్షేత్రాన్ని ఎన్నుకోవడం జరిగింది మన బారత్ కూడ ఈ కార్యక్రమంలో ఉంది!

అంటార్కిటికాలో జీవజాలానికి కొదవ లేదు అత్యంత శీతల మండలం గనుక అన్ని జంతువులూ లబ్యం కావు అలాగే సూక్ష్మ వృక్షజాలం తప్పనిచ్చి మహా వృక్షాలు ఉండే అవకాశం లేదు కనీసం చిన్న చిన్న మొక్కలు కూడ ఉండవు పెంగ్విన్‌లనబడే పక్షులు గుంపులు గుంపులుగా ఉండడం గమంచినట్లు శాస్త్రజ్ఞులు ప్రకటిస్తున్నారు క్రిల్ అని పిలువబడే చేపలు విస్తృతంగా ఉన్నట్లు దాఖలాలు ఉన్నాయి ఈ చేపలలో ఉండే గ్లైకోప్రొటీన్ వల్ల ఇవి అతి



అంటార్కిటికాలో మంచు పొరలు నిండిన భూతలం!

తక్కువ ఉష్ణోగ్రతలో సయితం (-1 9 సి వరకు!) ఉత్సాహంగా తిరుగాడుతూ ఉంటాయి 100 మిలియన్ మెట్రిక్ టన్నుల చేపలు అంటార్కిటికాలో ఉన్నట్లు అంచనా! 30-40 మిలియన్ మెట్రిక్ టన్నుల చేపలను ఏటేటా వాడుకొన్నా వాటి సంఖ్య తగ్గదని చెబుతున్నారు సాలీనా 70 మిలియన్ టన్నుల చేపలను పట్టుకోగలిగితే ఒక్కొక్కరికి 20 గ్రాముల ప్రోటీను చొప్పున పదివేల లక్షల మందికి

యూరోప్లేన్

ఏర్ బస్ ఇండస్ట్రీ కన్సోర్టియమ్ కొత్త జెట్ విమానాలను రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నది ప్రభుత్వ సహకారం గల ఈ సంస్థలో ఫ్రాన్సు జర్మనీ బ్రిటను స్పెయిన్ దేశాలలో ని విమాన తయారీ సంస్థలు ఈ కృషిలో పాల్గొంటున్నాయి ఒక్కొక్క దేశం ఒక్కొక్క బాగాన్ని తయారు చేస్తుంది ఫ్రాన్సు దేశం కాక్‌పిట్‌ను ఫ్యూజిలేజి ముందర బాగాన్ని జర్మనీ దేశం ఫ్యూజిలేజి వెనుక భాగాన్ని బ్రిటను రెక్కలను స్పెయిన్ తోక బాగాన్ని తయారు చేయగలవు ఈ కొత్త యురోప్లేన్ 1990 నాటికి విడుదల కాగలవని బావిస్తున్నారు

(గ్లోబల్)



అంటార్కిటికాలో లభ్యమయ్యే ఖనిజ జాలం!

ఇవ్వ వచ్చని శాస్త్రజ్ఞులు అంటున్నారు ఈ క్రిల్ చేపలేగాక వేరే జాతులవి కూడ 100 వరకు ఉన్నట్లు పరిశోధనలు వెల్లడి చేస్తున్నాయి వంటకాలకు ఉపయోగపడే నూనెలను పోషక సామర్థ్యమున్న మాంసకృత్తులను అందించే తిమింగలాలు కూడ అంటార్కిటికా పరిసరాలలో ఉన్నట్లు తెలుస్తోంది అయినా పరిశీలనలు ఇంకా కొనసాగవలసి ఉన్నాయి అంటార్కిటికా అంతా మంచు మయమే అయినా అక్కడక్కడా తీర ప్రాంతాల్లో మామూలు లోయలు కూడ ఉన్నాయట! ఈ లోయలలోని మట్టి అంగారక గ్రహంలోని మట్టిని పోలి ఉండడం కాకతాళీయం కాకపోవచ్చు ఈ అంశం సరికొత్త బావాలక ఊపిరి పోస్తుందని అనుకోవచ్చు

అంటార్కిటికాలో భూగర్బ సంపదకు కొదువ ఉండదని బావిస్తున్నారు ఇంత వరకు బొగ్గు, ఇనుము మాత్రమే లబ్యమైనా భవిష్యత్తులో సీసము, రాగి యురేనియమ్ లబ్యం కాగల అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి ఇందన వాయువుల కోసం ఇంధన తైలాల కోసం ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి ఇంధన వాయువులున్నట్లు ఏ ఆధారం లేదనుకొని ఇంధన తైలాలు మాత్రం దొరకవచ్చని భూగర్బ శాస్త్రజ్ఞులు అబిప్రాయపడుతున్నారు

అంటార్కిటికాకు మూడు సార్లు వెళ్ళి అమూల్యమైన వైజ్ఞానిక కృషి సలపిన బారతీయ శాస్త్ర నిపుణులు నాలుగవసారి కూడ వెళ్ళడానికి సమాయిత్తం కావడం ఎంతైనా అబినందనీయం అంటార్కిటికా హిమఖండం రహస్యాలను మరింత లోతుగా బేదించి మానవ ప్రయోజనాలకు తగిన విదంగా శాస్త్రవేత్తలు సలహా లివ్వవలసి ఉందని బారత ప్రదాని శ్రీ రాజీవ్ గాంధి ఒక సందేశంలో పేర్కొనడం ముదావహం

మొత్తం మీద అంధకారంగా ఉన్న భవిష్యత్తుకు ఆశాజనకంగా కనిపించే అంటార్కిటికా ఒక వెలుగు కిరణమని చెప్పవచ్చు పది చేతులూ కలిసి పరి పరి విధాలా పరిశ్రమిస్తే ఈ వెలుగు విప్పారి విశ్వ వ్యాప్తంగా ఉన్న భయ సందేహాలను కొంత వరకైనా తొలగిస్తుందని ఆశించటం కనీసపు బాధ్యతని బావించాలి □

–డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

టి. ఎస్. ఆర్. – కిచ్చాడ

మీరు స్త్రీలను వెనకేసుకొచ్చే మీ జవాబులు చూస్తే నవ్వు వస్తుంది ఎందుకంటే అర్థం పర్థం లేని రాతలు? రాజకీయాలలోకి ఉరికి, మంత్రి పదవి సంపాదించి స్త్రీలను ఉద్ధరించకూడదూ? అప్పుడు మీ చేవ ఎంతో తెలుస్తుంది నేనూ రాయగలను మీలాంటి చేతగాని రాతలు.

★ అలాగా? మరి ఎందుకు రాయడం లేదయ్యా తిక్క శంకరయ్యా!! ఎవరూ రాయమనడం లేదా పాపం!. నా చేవ నిరూపించడానికి రాయను నేను- నా మనసు తెలియ చేయడానికే రాస్తాను ఈసారి గమనించండి

ఏ. ఎస్. ఆర్. – బొబ్బిలి

నాకు వివాహమై ఆరు సంవత్సరాలైంది నాకు చిన్న వయస్సులోనే యిష్టంలేని పెళ్ళి చేశారు కాబట్టి యిటు కట్టుకున్న అమ్మాయితో సుఖపడలేక అటు ఇంకొకరితో సభ్యతగా వుండలేక చిత్రవధ అనుభవిస్తున్నాను.

★ మీరేనా? మిమ్మల్ని కట్టుకున్న అమ్మాయి పడడంలేదా చిత్రహింస? అమ్మాయికి తెలియని వయస్సులో పెళ్ళి చేశారంటే అర్థం వుంది?! . మనిషికి నైతిక బాధ్యతలు చాలా ముఖ్యం చేసుకోకుండా నైనా వుండాలి చేసుకున్నాక న్యాయంగా ప్రవర్తించాలి

బి. వి. ఆర్. – కొత్తపట్నం

ఆడదాని వయసు, మగవాడి జీతం అడగకూడదని అంటారు ఎందుచేత?

★ ఎందుచేతనేవిటి? మొదటిది ఎక్కువైనా రెండోది తక్కువ అయినా సిగ్గు పడతారు చెప్పడానికని!

ఎస్.ఎల్.పి. – విశాఖ

కె ఆర్ ఎల్ గారు, ఆడవారు అన్ని రంగాల్లోనూ ముందున్నారు కాని సినిమా పాటలురాసి వేటూరి అంత పేరు తెచ్చుకోలేదు ఎందుచేత?

★ అలా రాయడం చేతకాక!!

కె.వి.ఆర్. – కలిదిండి

మీ శ్రీవారు ఆరుద్రగారు ప్రశాంతంగా, గంభీరంగా అవసరమైతే చక్కని వ్యంగ్యంగా వుంటారని విన్నాము మీరేమిటి? ఎప్పుడూ చిటపట లాడుతూ దుమ్మెత్తి పోస్తూంటారు?

★ నాతో మాట్లాడిన వారెవర్నీ మీరు కలవలేదా?! లేక ఎవరూ మిగల్లేదనుకుంటున్నారా??

ఎం.పి. – హుబ్లీ

గాంధీగారు ఒక చెంప మీద కొడితే యింకో చెంప చూపించమన్నారు కదా? ఆ చెంప మీద కొడితే?

★ పలాయనం చిత్తగించ మనలేదుగాని- అహింస అంటూ చేతులు ముడుచుకు కూర్చోమన్నారు!

టి.ఎస్.ఆర్.– విజయనగరం

తెలిసి తెలియని వయస్సులో గమ్యంలేకుండా నాగరికత పేరుతో విదేశీ ఆచారాలను అనుసరిస్తున్న నేటి యువతకు మీ సలహా

★ మన సలహాలు వారికి అక్కరలేదు వారు తెలివైనవాళ్ళు విదేశీ సంప్రదాయపు స్వేచ్ఛ కోరుకుంటారు! స్వదేశీ సంప్రదాయపు పెద్దల రెక్కల కింద రక్షణా కోరుకుంటారు

జి.ఏ. – కదిరి


అక్కయ్యగారూ, భారత దేశంలో స్త్రీలు ఎక్కువగావున్నారా? పురుషులా?


★ గత లెక్కల ప్రకారం స్త్రీలే ఎక్కువ! చూడండి అన్యాయం - సంఖ్యా బలం వుండీ– అధికార బలం లేకుండా వున్నది ఒక స్త్రీ శక్తే అంతా కలిసి ఓ పార్టీ పెట్టి– స్త్రీలకే ఓటు వేస్తే– శాసన సభల్లో– సగం పైగా ఆడ వాళ్ళు రావాలి! ఏ ఆలిండియా విమెన్స్‌కాన్ఫరెన్సు వారో, ఇతర మహిళా సంఘాల వారో– ఒక వేదికపైచేరి యీ విషయం కాస్త తీవ్రంగా చర్చించడం మహిళాభ్యున్నతికి చాలా అవసరం

వై.ఎస్.ఎమ్. – యలమంచిలి

ఈ సంవత్సరం మన దేశానికి నీతి ఎంత? అవినీతి ఎంత?

★ ఫిఫ్టీ! ఫిఫ్టీ! □




శ్రీరాజలక్ష్మి సినీ
ఆర్ట్ పిక్చర్స్
సంపూర్ణ
ప్రేమాయణం
LAKSHMI PUBS
Bhaskar
నిర్మాత: మిద్దే రామారావు
దర్శకత్వం: యస్.బి.చక్రవర్తి

పెళ్ళిచూపులు

పద్మప్రియ



వేసవికాలపు మధ్యాహ్నం రూమ్‌లో ఒంటరిగా పడుకుని కునుకుతీస్తున్న శంకరం 'టెలిగ్రామ్' అన్నకేకకి గాబరాగా లేచి కూర్చున్నాడు చప్పున లేచి చొక్కావేసుకుని తలుపుతీశాడు ఎండలో వచ్చినందుకు కాబోలు, టెలిగ్రామ్ తెచ్చినతని ముఖం చిటపటలాడి పోతోంది ముభావంగా సంతకం చేయించుకుని వెంటనే వెళ్ళిపోయాడు శంకరం అసలే ఖంగారు మనిషి అందుకే టెలిగ్రాం అనేసరికి భయపడిపోయాడు అందులో ఏముందో చూడటానికి కూడా అతనికి ధైర్యం చాలలేదు "నాన్నకి ఆ మధ్య బాగా జలుబుచేసి రెండు రోజులు మిరియాల కషాయంకూడా తాగాడు కొంపతీసి ఆయన కేమయినా అయిందో ఏమో అన్న ఆలోచన వచ్చింది 'ఛ అంతలోనే ఏమవుతుందిలే' అని గుండె దిటవు చేసుకుని టెలిగ్రాం విప్పాడు

పెళ్ళి చూపులు అరేంజి చేశాను వెంటనే బయల్దేరు" తండ్రి యిచ్చిన తంతి సారాంశం యిది!

విషయం అర్థంకాగానే శంకరానికి అంతదాకా తండ్రిమీద కలిగిన సానుభూతి ఒక్కదెబ్బతో ఎగిరిపోయి, విపరీతమయిన కోపం ముంచుకొచ్చింది

'ఈయన కసలు బుద్ధిలేదు, ఏదో కొంప మునిగి పోయినట్లు పెళ్ళిచూపులకోసం టెలిగ్రాం యివ్వాలా' అని తనలో తనే విసుక్కున్నాడు 'పైగా వెంటనే బయల్దేరాల్ట వెంటనే అంటే యిదేమయినా పక్కకొట్టుకెళ్ళి పచ్చి మిఱపకాయలు తేవటమా?'

శంకరం ఆలోచనతోను, అశాంతితోను పడికొట్టుకుపోతుండగా మార్నింగ్‌షోకి వెళ్ళిన, అతని రూమ్మేటు, కొలీగ్ అయిన చలపతి ఉస్సూరుమంటూ అప్పుడే లోపలికి అడుగుపెట్టాడు

శంకరం ముఖభావాలు గమనించకుండా కుర్చీలో కూర్చుని బూట్లు విప్పుకుంటూ-

"సినిమా అనుకున్నంత బాగుండలేదోయ్. నిమిషానికోపాట పెట్టి దుంపతెంచేశాడు ఫొటోగ్రఫీ మాత్రం ఎక్సలెంట్ సంభాషణలు అక్కడక్కడా బాగున్నాయి నటీనటులు యధాశక్తి నటించారు కానీ, డైరెక్షన్ బాగుండనప్పుడు ఏం లాభం? మొత్తంమీద ఒకసారి చూడవచ్చు అంటూ రివ్యూ రాస్తున్నట్లు గబగబా చెప్పేసి తలెత్తిచూసి ఉలిక్కిపడి

"అదేమిటి? టెలిగ్రామ్‌లా వుంది? ఎప్పుడొచ్చింది?నాకు కాదు కదా? అన్నాడు కలవరంగా

"నాకు పెళ్ళి చూపులు! మా నాన్న వెంటనే రమ్మని టెలిగ్రాం పంపాడు" నీరసంగానే వున్నా అందులో కొంత నును సిగ్గుకూడా ధ్వనించింది శంకరం గొంతులో

చలపతి, హుషారుగా ఈలవేసి "ఇంకేం? శుభవార్తే! వెంటనే బయల్దేరు మరి మీ వూరి ట్రెయిన్ ఇంకో రెండు గంటల్లో వుంది కూడాను అన్నాడు ప్రోత్సాహిస్తూ

"అది కాదురా ఇలా వున్నట్టుండి పెళ్ళి చూపులంటే నాకు ఏదోలా వుంది" గొణిగాడు శంకరం

"మొదటిసారి అనుభవం కదా, అలాగే వుంటుంది అయినా యిలాంటివి అన్‌ఎక్స్‌పెక్టెడ్‌గా వుంటేనే థ్రిల్లింగ్‌గా వుంటాయోయ్! ఓ ఏడాది తర్వాత ఫలానా రోజున మనకి పెళ్ళి చూపులు అని ఇప్పుడే తెలిసిందనుకో, ఏం సరదాగా వుంటుంది చెప్పు కాబట్టి ఏమీ సందేహించకుండా రెడీ అవ్వు"

సందేహించకు అన్నకొద్దీ శంకరానికి అవి ఎక్కువయ్యాయి "మొన్నే క్రాఫ్ చేయించుకున్నాను ఇలా బోడి మొహంతో వెళ్తే వాళ్ళేమనుకొంటారు?"

"దీనిక్కూడా ఎందుకోయ్ వర్రీ? గుండు చేయించుకోలేదు కదా, నామాట విని వెంటనే షాంపూతో తలంటుపోసుకో జుట్టు ఒత్తుగా వుండకపోతే అడుగు లేమరి తొందరగా"

"ఇంత క్రితమె భోంచేసాను, ఇప్పుడు తలంటు పోసుకుంటే ఏమీ అవదా?"

"తల బాగుపడటం తప్ప యింకేమీ అవదు నేను హామీ యిస్తున్నాను సరేనా?"

"ఇప్పుడు నేను వెళ్ళలేదనుకో ఏమవుతుందంటావ్?" స్నేహితుడేమ యినా సపోర్టు చేస్తాడేమో మానేద్దామన్న ఆశతో అడిగాడు శంకరం

"మీ నాన్న విషయం నీ కన్నా నీ ద్వారా నాకే ఎక్కువ తెలుసు నువ్వు వెళ్ళకపోతే తనే వచ్చి లాక్కెళతాడు"

నిజమే తండ్రి అంతటి ఘనుడే! శంకరానికి తండ్రి భయం ఎక్కువే ఆయన చాలా రిజర్వ్‌డు మనిషి ఏ పనీ ఎవరికీ చెప్పి చేయటం, సలహాలడగటం ఆయనకి అలవాటు లేదు ఉన్నట్టుండి నిర్ణయాలు



kiron/apco/84g8

తీసుకుంటాడు చాలా ఏళ్ల క్రితమే భార్య పోవటం పిల్లలిద్దరూ చిన్నవాళ్ళవ్వటంవల్ల బహుశః ఈ రిజర్వుడు నెస్ సహజంగానే ఆయనకి అబ్బిందేమో!శంకరం కాసేపు ఆలోచించి వెళ్లటంకన్నా వెళ్లకపోవటంవల్ల వచ్చే నష్టాలు ఎక్కువ అని గ్రహించి,

సరే, నేను తలంటుపోసుకొస్తాను అని లేచాడు

వెరీగుడ్, పెళ్లి చూపులంటే హుషారుగావుండాలి గానీ వధ్యశిలకి తీసుకుపోతున్నట్టుగా వుండకూడదోయ్

అబ్బే అదేం కాదురా! నేను వూహించని దేదయినా హఠాత్తుగా ఎదుర్కోవలసి వస్తే ముందు నాకు ఏమీ తోచదు కాసేపటికి ఎడ్జస్టయి పోతా ననుకో అన్నట్టు, చలపతీ నేను స్నానం చేసి వచ్చేలోపు నీ బట్టల్లో నీకు నచ్చినవి రెండు మూడు జతలు ఏరి మంచం మీద పెట్టు అందులోంచి నేనొక జత ఎన్నుకుంటాను

అదేం? నీకు బ్రహ్మాండ మయినవి చాలా వున్నాయిగా?' చలపతి ఆశ్చర్యంగా అడిగాడు

అందులో ఏదీ నా స్వంత వ్యక్తిత్వంతో యిష్టపడి కొనుక్కున్నదిలేదు అన్నీ షాపువాడి మొహమాటంవల్ల కొనుక్కున్నవే అనేసి బాత్‌రూమ్‌లో దూరి, 15 నిమిషాల తర్వాత తల తుడుచుకుంటూ బైటకి వచ్చాడు శంకరం

ఈలోపు చలపతి కొన్ని దుస్తులు ఇస్త్రీ చేసేవాడిలా మంచం మీద పరిచి, శంకరం రాగానే,

చూడరా ఈ నీలం చొక్కా బాగుంటుందేమో అని చూపించాడు శంకరం మొహం చిట్లించి వద్దురా, ఆ నీలం చొక్కా చూస్తుంటే నాకెందుకో నీలి లిట్మస్ అన్న మాట గుర్తొస్తూ వుంటుంది అన్నాడు

పోనీ ఈ గంధం రంగు?

అది వేసుకుంటే మరీ గంధం గిన్నెలా వుంటానేమో

పెళ్ళిచూపులు

ఈ తెల్ల చొక్కా ఎలావుంది?

అది రాత్రిళ్ళు వేసుకోటానికి కొనుక్కున్నట్లుగా వుంది

ఒరేయ్ అసలు నువ్వెళ్లాల్సింది పెళ్లి చూపులకి కాదురా సైకియాట్రిస్టు దగ్గరికి విసుక్కున్నాడు చలపతి

అరగంట సేపు ఇద్దరూ తర్జన భర్జన జరిపి చివరికి నల్ల చుక్కలున్న గోదుమరంగు చొక్కా, నల్ల ప్యాంటు సెలెక్ట్ చేశారు దాంతో పాటు యింకో జతకూడా బ్రీఫ్‌కేస్‌లో పెట్టుకున్నాడు శంకరం బ్రష్ టూత్‌పేస్ట్‌తో పాటు చలపతి చూడకుండా స్నోబాటిల్ కూడా సర్దేశాడు

అద్దం ముందు నుంచుని తల దువ్వుకుంటూ నువ్వన్నది నిజమేరోయ్ ఇప్పుడు జుట్టు బాగానే వుంది అన్నాడు

నా బూట్లు కూడా వేసుకెళ్ళు నీకు సరిపోతాయి టక్ చేసుకుని అవి వేసుకుంటే దర్జాగా వుంటావు అని వెనకనించి చలపతి మరో సలహా యిచ్చాడు

సరే అన్నాడు వెంటనే అంగీకరిస్తూ

అన్నట్టు రెండు రోజులకి సి ఎల్ రాసి వెళ్లరోయ్! లేకపోతే మన సి యి గారు చంపేస్తాడు

ఓ అదొకటి వుంది కదూ మర్చిపోయాను అని శంకరం గబుక్కున చేతికందిన కాగితం తీసి, గబగబా రాయబోయాడు వెంటనే చలపతి దాన్ని లాక్కుని-

'నీకు బొత్తిగా బుద్ధిలేదురా, సరిగ్గా చూసుకునే రాయి ఇది కరెంటు బిల్లు అన్నాడు మందహాసంగా

అయ్యో అలాగా!అనిమరోతెల్ల కాగితం మీద లీవ్ అర్ధిస్తూ లెటర్ రాసి, చలపతి చేతిలో కుక్కి, మళ్లీ తలదువ్వుకోవటంలో నిమగ్నమయ్యాడు

మొత్తం మీద అతను తెమిలి బయల్దేరేసరికి 3 గంటలు అంది

విష్‌యూ బెస్టాఫ్ లక్ అని దీవించాడు చలపతి

* * *

అమ్మాయిని తీసుకొచ్చి ఎదురుగా కూర్చో-బెట్టారు శంకరం తలవంచుకుని కూర్చున్నాడు అమ్మాయి తండ్రి గంటసేపు బతిమాలాకా తలెత్తి చూశాడు వెంటనే కళ్ళు జిగేల్మన్నాయి ఆహా! ఎంతటి సౌందర్యరాశి? పాలు కారుతున్న చెంపల్ని ముందు చూడాలా? చిలిపిగా చూస్తున్న ఆ నీరజ నేత్రాల్ని ముందు చూడాలా? జరీ అంచు పట్టు పైటని చూడాలా? ముద్దు లొలుకుతున్న మువ్వల పట్టాల పాదాల్ని చూడాలా?

ఆమె అందానికి తట్టుకోలేక కళ్ళు మూసు-కున్నాడు

చూడండి మిస్టర్ మీ పేరు? ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు

పెళ్లి కూతురు సూటిగా చూస్తూ అడుగుతోంది

నా నా నా పేరా? శంకరం

"మీ పేరు నాకు నచ్చలేదు మార్చుకుంటారా?

అయోమయంగా చూశాడు

"పెళ్లయ్యాక ఉద్యోగం" చేయాలనుకుంటున్నాను ఒకపూట వంట మీరు చేస్తారా?

తలూపాడు

"బట్టలు చాకలి కెయ్యటంనాకు యిష్టముండదు మీరే శ్రద్ధగా ఉతకాలి తెలిసిందా?

సరే

"ఇంకో విషయం నాకు ఎప్పుడైనా కాళ్ళు నెప్పులు పుడితే నొక్కాలి

"అలాగే

ఆమె వెంటనే లేచి శంకరం చెంప చెళ్ళు మనిపించి, "నీలాటి వ్యక్తిత్వంలేని మొగుడు నాకెందుకు?" అనేసి వెళ్లిపోయింది

* * *

శంకరం ఉలిక్కిపడి కళ్ళుతెరిచాడు రైలు వేగంగా పయనిస్తోంది

మధ్యాహ్నం మంచి నిద్రలో లేవటంవల్ల రైలెక్కి సీటుకి ఆనుకుని కాస్త కళ్ళు మూయగానే నిద్ర ఈ కల! శుభమా అని పెళ్లి చూపుల కెళ్తుంటే ఈ వెధవ కలేమిటో? విసుక్కున్నాడు


అతను రెండు గంటలు తను చూడబోయే పెళ్లి కూతుర్ని వూహించుకుంటూ కాలక్షేపం చేయగానే స్టేషను వచ్చేసింది

ఇంటికి రిక్షా ఎక్కి వచ్చాడు తండ్రి ముందు వరండాలో కూర్చుని 'వచ్చావా అన్నట్టు ఓ చూపు విసిరేసి వూరుకున్నాడు చెల్లెలు ఆప్యాయంగా పలకరించి, మంచినీళ్ళు కాఫీ యిచ్చింది

ఆ రాత్రి భోం చేసి పడుకున్నాడన్న మాటే గాని తీయటి వూహలతో నిద్రరాలేదు శంకరానికి

* * *

భోపాల్‌లోని ఆంధ్ర సాంస్కృతిక పరిషత్ ఆధ్వర్యంలో దసరాలలో జరిగిన శారదాదేవి త్రిరాత్రి మహోత్సవముల సందర్భంగా తీసిన అమ్మవారు శారదాదేవి ఫోటో శ్రీ జి రామమూర్తి (ప్రస్తుత కార్యదర్శి) శ్రీ కె ఏ భద్రయ్య (పూర్వపు కార్యదర్శి)గార్లని చిత్రంలో చూడవచ్చు



ఉదయం ఆరు గంటలకి లేచి, స్నానం ముగించాడు 9 గం కి చూపులని నాన్న వంటావిడతో అనటం విన్నాడు అందుకే తన గది తలుపులు బిగించుకుని 7 గం నుండే ముస్తాబు ప్రారంభించాడు పెట్టో వేసుకొచ్చిన స్నో ముఖానికి పట్టించి కాసేపు ఫ్యాను గాలికి ఆరనిచ్చాడు తర్వాత పౌడర్ దూదూపుగా అద్దుకున్నాడు తల దువ్వుకుని అద్దంలో మొహం యిటూ అటూ తిప్పి చూసుకున్నాడు ఒక వైపు నుంచి చూస్తే శోభన్‌బాబులా వున్నట్టు యింకోవైపు నుంచి చూస్తే రాజబాబులాగా వున్నట్టు అని"పిం-చింది 'ఛీ హెయిర్ స్టయిల్ బావుళ్లేదు అని విసుక్కుని తలంతా చెరిపేసుకుని మళ్ళీ దువ్వు-కున్నాడు అలా ఐదారు సార్లు దువ్వెనతో దువ్వు-కుంటేనేగాని అతకి సంతృప్తి కలగలేదు చలపతి యిచ్చిన బట్టలు తొడుక్కుని, బూట్లు, సాక్సు దరించి టక్ చేసుకుని మళ్ళీ అద్దంలో చూసు-కున్నాడు వెనక చొక్కా సరిగ్గా అమిరిందో లేదో చూసుకుందామంటే మెడ నెప్పి పుడుతోంది తప్ప కుదరటంలేదు నానా తంటాలు పడి టక్ సరిచేసు-కుని, మళ్ళీ రెండు మూడుసార్లు అన్ని కోణాల్లోనూ తన్ను తను పరిశీలించి చూసుకుని సంతృప్తిపడి, మంచం మీద అలవోకగా పడుకుని ఆలోచించ-సాగాడు

అమ్మాయి ఎలా వుంటుందో? పేరేమిటో? పాత పేరయితే ఒప్పుకోకూడదు నల్లగా వుంటే అసలొప్పుకోకూడదు ముక్కుమరీ సంపెంగలా లేక-పోయినా కనీసం సింహం ముక్కులా లేకపోతే చాలు కళ్ళు పద్మాలు కాకపోయినా ఏనుగువి కాకపోతే పర్వాలేదు

డిగ్రీ చదువుకుని వుంటే బాగుంటుంది సంగీత సాహిత్యాలు మొదలయిన కళలలో అభిరుచి కలిగినదో కాదో తెలుసుకోవాలి

అయినా, యిప్పుడిన్ని ఆలోచిస్తున్నాడుగానీ, అక్కడికి వెళ్లాక నోరు పెగుల్తుందో లేదో?

శంకరం ఆలోచనలలో తేలుతూ, గడియారం-తొమ్మిది కొట్టేసరికి ఉలిక్కి పడ్డాడు

అరే? తొమ్మిదయి పోయిందా? వీళ్లేమిటి యింకా తెమలలేదు అనుకుంటూ తలుపుతీసి హాలులోకి వచ్చాడు తండ్రి తాఫీగా చుట్ట కాల్చుకుంటూ కూర్చుని వున్నాడు కొంచెం ధైర్యంచేసి

ఏం నాన్నా ఎప్పుడు బయల్దేరటం?" అన్నాడు

ఆయన తలెత్తి చూసి-

మనం బయల్దేరట మెందుకు? వాళ్లే వస్తారు అన్నాడు

వాళ్ళు రావట మేమిటి? మనం కదా వెళ్లాల్సింది ఆశ్చర్యంగా అడిగాడు

ఆయన చిరాగ్గా "చదవేస్తే వున్నమతి పోవటమంటే యిదే! ఆడపిల్లని అక్కడికి తీసుకెళ్లి చూపిస్తామా? వాళ్లే వచ్చి చూస్తారు-గాని, ఆ మాత్రం తెలియదూ? అన్నాడు



ఆడపిల్లని చూపించటమా? ఏ ఆడపిల్ల?

ఇంకెవరు నీ చెల్లెలు

శంకరం నిశ్చేష్టుడయ్యాడు

ఏమిటీ? ఈ పెళ్లి చూపులు చెల్లిలికా?

ఏం? లేక పోతే నీ కనుకున్నావా? వెటకారంగా అడిగాడాయన శంకరం ఏడుపు మొహం పెట్టి, మరి టెలిగ్రాం అలా యిచ్చారో? అన్నాడు

ఎలా యిచ్చాను? పెళ్లి చూపులు అరేంజ్ చేశాను వెంటనే రమ్మన్నాను అంతేగా? పెళ్లి చూపులు నీకేనని అనుకోవటం నీ తెలివి తక్కువ-తనం ఈడొచ్చిన చెల్లెలు వుండగా నీకు పెళ్లి చూపులు అరేంజ్ చేసేంత చవటననుకున్నావా నన్ను? తీక్షణంగా చూశాడు తండ్రి

శంకరం షాక్కొట్టినట్టు నిలబడి పోయాడు నిన్న మధ్యాహ్నం నుంచి అతను కన్న కలలు, ఊహలు, చేసుకున్న ముస్తాబు అన్నీ తండ్రి ఒక్క క్షణంలో భగ్నం చేసేశాడు

నీరసం ముంచుకొచ్చి కుర్చీలో కూలబడ్డ శంకరం ఆ షాక్ నుంచి తేరుకొనేలోపే పెళ్లివారు రావటం, చెల్లిలికి పెళ్లి చూపులు, వాళ్ళు వెళ్లి పోవటం అన్ని జరిగి పోయాయి □

సినిమా విశేషాలు

— జి.వి.జి.

కోడి రామకృష్ణ దర్శకత్వంలో ఎస్ గోపాలరెడ్డి నిర్మించే రెండు చిత్రాలు

మంగమ్మగారి మనమడు – చిత్రంతో అత్యుత్తమమైన చిత్రాలనే నిర్మించాలనే బాధ్యతను ఎక్కువగా పెట్టారు ప్రేక్షకులు ఈ స్థాయికి తగ్గకుండా రెండు చిత్రాలను ప్లాన్ చేశాం మొదటిది నా 5 వ చిత్రం రసవత్తరమైన ప్రేమ కథ ఈ కథను మా డైరెక్టరూ నేనూ ఎన్నాళ్ళుగానో చిత్రంగా రూపొందించాలని అనుకుంటూ హీరో పాత్రకోసం ఎంతో మందిని చూశాం చివరికి నేటి యువతరానికి చెందిన ప్రేక్షకుల దృష్టిలోఒక యాక్షన్ హీరోకి అవసరమైన అన్ని అర్హతలూ ఉన్న అర్జున్ అనే యువకుని ఎంపిక చేశాం ఇతను కరాటే ఫైటింగ్ లోనూ డాన్సులోనూ సిద్ధహస్తుడు డిసెంబర్ 17 నుంచి రాజమండ్రి ప్రాంతాలలో ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తి చేస్తాం అన్నారు భార్గవ ఆర్ట్ ప్రొడక్షన్స్ అధినేత ఎస్ గోపాలరెడ్డి ఈ చిత్రంలో పూర్ణిమ హీరోయిన్ గొల్లపూడి వై విజయ రాళ్ళపల్లి ఇతర ముఖ్య భూమికలు ధరిస్తారు గణేశ్ పాత్రో మాటలు సి నారాయణరెడ్డి గీతాలు కె వి మహదేవన్ సంగీతం ప్రసాద్ ఛాయ సాయి – కోటి సహకార దర్శకత్వం ఆర్ సి దొరై ప్రొడక్షన్ కె సత్యం కూర్పు నిర్వహిస్తారు వీరి 6వ చిత్రంలో బాలకృష్ణ సరసన ఒక ప్రముఖ తార నటిస్తుంది వచ్చే జూన్ 15 నుంచి జూలై 5 వరకు మొదటి షెడ్యూల్ జరుగుతుంది

వీరి మంగమ్మగారి మనవడు చిత్రం 20 కేంద్రాలకు పైగా దిగ్విజయంగా ప్రదర్శింపబడుతూన్న సందర్భంగా డిసెంబర్ 16 న మద్రాసు విజయాశేషమహల్‌లో భారీ ఎత్తున శత దినోత్సవం ఏర్పాటైంది

క్రియేటివ్ కమర్షియల్స్ రాక్షసుడు

యండమూరి వీరేంద్రనాథ్ నవల రాక్షసుడు మా తదుపరి చిత్రం ఇది కూడా చిరంజీవి ఎ కోదండ రామిరెడ్డి కాంబినేషన్‌లో తయారవుతుంది అని తెలిపారు ఛాలెంజ్ శత దినోత్సవ చిత్రం నిర్మాత కె ఎస్ రామారావు

"భలే తమ్ముడు" లో బాలకృష్ణ, ఊర్వశి





ఇల్లాలూ వర్ధిల్లు ... – మహావాస

కృష్ణ, శ్రీదేవితో తాతినేని రామారావు దర్శకత్వంలో మిద్దె రామారావు నిర్మించే చిత్రం

మా హీరోతో మా డైరెక్టర్‌తో నేను నిర్మించే రెండవ చిత్రం హీరోయిన్‌తో మూడవ చిత్ర మిది జనవరి ఫిబ్రవరి మార్చి నెలల్లో 1–10 తేదీల మధ్య జరిగే మూడు షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తయిపోతుంది అన్నారు శ్రీ రాజలక్ష్మి ఆర్ట్స్ అధినేత మిద్దే రామారావు ఈయన నిర్మించే కొత్త చిత్రానికి సత్యానంద్ మాటలు వేటూరి పాటలు రాస్తున్నారు చక్రవర్తి సంగీత దర్శకుడు

తెలుగులో రాయపరాజు సమర్పించే తొలి 'త్రీ – డీ' చిత్రం

ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తుతూ తాదాత్మ్యం చెందేలా చేసే వినోద ప్రక్రియ త్రి – డిలో రూపొందించడానికి నిశ్చయించాం ఈ చిత్ర నిర్మాణంలో కొందరు అమెరికన్ టెక్నీషియన్‌లు కూడా పాల్గొంటారు వారితో సంప్రదించేందుకు మా సినిమటోగ్రాఫర్ అశోక్‌కుమార్ నేను అమెరికాకు వెళ్తున్నాం మన ప్రేక్షకులకు ఇదొక సరికొత్త అత్యద్భుతమైన కను విందు అన్నారు రాయపరాజు ఈయన ఎం ఎల్ ఏ ఏడుకొండలు దండయాత్ర అనంతరం సమర్పించే ఈ త్రి – డి చిత్రానికి డి హిమబిందు నిర్మాత

నిర్మాత అర్జునరాజు కొత్త చిత్రాలు

కె రాఘవేంద్రరావు దర్శకత్వంలో శ్రీదేవి జితేంద్ర నాయికా నాయకులుగా బావా మరదళ్ళు హిందీ చిత్రం సొహగన్ షూటింగ్ పూర్తయింది ఇదే జంటతో వచ్చే జూన్‌లో మరో చిత్రాన్ని ప్రారంభిస్తారు ఆ తర్వాత అక్టోబర్‌లో మొదలెట్టే తెలుగు చిత్రానికి కృష్ణంరాజు కె రాఘవేంద్రరావు అనంతరం చిరంజీవి కోదండరామిరెడ్డి కాంబినేషన్‌లో మరో చిత్రం తయారవుతాయి

శోభన్, బి ఏ ప్రసాద్‌లతో స్వామి పిక్చర్స్ చిత్రం

చాలా భాగం గోదావరీ తీరంలోని రమణీయ ప్రాంతాలలో షూటింగ్ ప్లాన్ చేశాం అన్నారు బి ఏ ప్రసాద్ ఈయన దర్శకత్వంలో పరశురామయ్య సీతా రామయ్య నిర్మించే చిత్రానికి ఇటీవల పాటల రికార్డింగ్‌తో ప్రారంభోత్సవం జరిగింది శోభన్‌బాబు విజయశాంతి రావు గోపాలరావు శరత్‌బాబు నూతన్ ప్రసాద్ రమాప్రభ నిర్మల మాడా వేలు వీరభద్రరావు ప్రభృత తారాగణం సత్యమూర్తి సంభాషణలు చక్రవర్తి సంగీతం చెంగయ్య ఛాయ కె ఎల్ ధర్ శిల్పం కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పు సలీం నృత్యాలతో ఈ చిత్రానికి నిర్మాణ సారధి సహ నిర్మాత అయిన పాలడుగు సత్యనారాయణ డిసెంబర్ 17 న షూటింగ్ మొదలిడుతున్నాం ఫిబ్రవరికి పూర్తవుతుంది అన్నారు

చంద్రశేఖరరెడ్డి దర్శకత్వంలో ఉక్కు సంకెళ్ళు"

సుమన్ సరసన ఇద్దరు కొత్త హీరోయిన్‌లను పరిచయం చేస్తున్నాం అన్నారు పి చంద్రశేఖరరెడ్డి ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో చందన్ సిగార్స్ ఎన్ అబ్దుల్ ఖాదర్ సమర్పించే ధర్మ విజయ పిక్చర్స్ ఉక్కు సంకెళ్ళు చిత్రం షూటింగ్ నవంబర్ 15 న మొదలైంది రాజా కోటి సంగీత దర్శకులు లీలా చంద్రశేఖరరావు షేక్ రహంతుల్లా షేక్ షంషుద్దీన్ సహ నిర్మాతలు కె ధ్రువకుమార్ సి హెచ్ కృష్ణకుమార్ నిర్వహణ బాధ్యతలు వహిస్తున్నారు డిసెంబర్‌కు షూటింగ్ పూర్తవుతుంది అన్నారు నిర్మాత షేక్ వజీరుల్లా





శోభన్‌బాబు, సుహాసిని, "జాకీ"

చిరంజీవి, రాధ "దొంగ"

"ఓటుకి సెలవివ్వండి" బదులు "ఓటుకి విలువివ్వండి" డిసెంబర్ రెండవ వారంలో విడుదల

ఎన్నికలకు ముందుగా డిసెంబర్ రెండవ వారంలో విడుదల చేస్తున్నాం గనుక తదనుగుణంగా పేరు మార్చవలసి వచ్చింది నేడు దేశంలో నిత్యం కనిపిస్తున్న రాజకీయ విపరీతాలను వ్యంగ్య దోరణిలో చెప్తూ డి వి నరసరాజు చేసిన రచనకు మా 'త్రిజయ్' యూనిట్‌లోని ప్రతి ఒక్కరూ చక్కగా రూప కల్పన చేశారు అన్నారు ఎం ప్రభాకరరావు ఈయన నిర్మించిన ఓటుకి విలువివ్వండి చిత్రంలో రంగనాథ్, శరత్‌బాబు, సుధాకర్, రాజేంద్రప్రసాద్, విద్యాసాగర్, రాజ్యలక్ష్మి, రాజేశ్వరి, జయమాలిని, మహిజా, రావి కొండరావు చిట్టిబాబు, ధమ్ వంకాయల, భీమేశ్వరరావు నవనాథరావు చక్రపాణి, చందు వెంకటరావు ముఖ్య తారాగణం జె వి రాఘవులు స్వరకల్పనలో నెల్లుట్ల, గోపి గీతాలు రాశారు ఆర్ కె రాజు ఛాయ, చలం శిల్పం, మహేశ్వరరావు కూర్పు, రాజు నృత్యాలతో వేజెళ్ల సత్యనారాయణ స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించారు

"చట్టంతో పోరాటం"లో సిల్క్ స్మిత



కృష్ణ, విజయ బాపినీడు కాంబినేషన్‌లో "కల్లు కొండయ్య"

"కృష్ణ, జయప్రద హీరో హీరోయిన్‌లు వచ్చే ఏప్రిల్, మే, జూన్ నెలలో షూటింగ్ పూర్తి చేసి ఆగస్ట్‌లో విడుదల చేస్తాం,' అన్నారు శ్రీనివాసా ప్రొడక్షన్స్ అధినేత అట్లూరి రాధాకృష్ణమూర్తి ఈయన 'పట్నం వచ్చిన పతివ్రతలు, భార్యామణి అనంతరం నిర్మించే కల్లు కొండయ్య చిత్రానికి పరిచూరి సోదరులు స్క్రిప్ట్ తయారు చేస్తున్నారు

"బుల్లెట్"లో కృష్ణంరాజు, ఆషా

"ఆలయ దీపం" సుజాత, కల్పన







"రుణానుబంధం" మోహన్ బాబు, నళిని



గొల్లపూడి, జ్యోతి లక్ష్మి, "మిష్టర్ ఎక్స్"

"సంసారం ఓ సంగీతం" లో చిరునవ్వు ఖరీదు

ఆపీసులో కొత్తగా ఉద్యోగంలో చేరిన (విజయ) శాంతికి, పని నేర్పించమని (చంద్ర) మోహన్‌కు పురమాయించాడు రాజ్‌కమార్ (శరత్‌బాబు)

మోహన్‌ను చూసి శాంతి చిరునవ్వు విరజిమ్మింది అందుకు మోహన్ లోలోన పొంగి పోయినా పైకి మాత్రం గంభీరంగా మీరు రోజుకి ఎన్నిసార్లు నవ్వుతారు? పర్ ఎగ్జాంపుల్ – మీరు రోజుకి యాభైసార్లు నవ్వారనుకోండి నవ్వుకి ఒక నిమిషం చొప్పున 50 నిమిషా లవుతుంది ఈ ఆఫీసులో పది మంది మీ నవ్వుల పంక చూశారనుకోండి – అయిదు వందల నిమిషాలు– అంటే ఎమిది గంటల 20 నిమిషాలు ఆపీసులో పని కుంటుపడుతుంది ఆపీసులో ఒక గంట వర్క్ విలువ వంద రూపాయ లన్నమాట 8 గంటల 20 నిమిషాలకి 833 రూపాయల 33 పైసలన్నమాట ఆ లెక్కన నెలకు 21 వేల ఆరు వందలు " అంటూండగా–

శాంతి "ఆపం డాపండి అంత నష్టం అయితే నేను నవ్వనే నవ్వను," అంది

మోహన్ ఉలిక్కి పడ్డాడు, అమ్మమ్మ! మీరు నవ్వాలి మీ నవ్వు విలువ కోట్లలో ఉంటుంది లాభం కోట్లలో ఉంటే నష్టం వేలలో ఉన్ననాడు మీ నవ్వు మాకు లాభ దాయకమే అంచేత మీరు నవ్వుతూనే ఉండాలి,' అన్నాడు


విజయ మందహాసం చేసింది

ఎన్ కృష్ణంరాజు నిర్మించే నవత పదవ చిత్రం సంసారం ఓ సంగీతం" షూటింగ్ పూర్తయింది రేలంగి నరసింహారావు దర్శకుడు



"పగపట్టిన పాంచాలి"లో కె. ఆర్. విజయ

"అమ్మాయి మనసు"లో చంద్రమోహన్, జయసుధ



"దర్జాదొంగ" సుమన్, విజయశాంతి





"మాంగల్య బంధం"లో ఘన సన్మానం

అరుగు మీద కెవికె (చంద్రమోహన్) ఏడ్పు ముఖంతో కూర్చుని ఉండగా సైకిల్‌పై రాజా (రాజేష్) వచ్చాడు నీ కోసం బస్ స్టాండంతా వెతికాను. మావా అరే దెబ్బల్నాగున్నాయి! ఎక్కడైనా పడ్డావా?"

"నే నెక్కడాపడలేదురా బాబూ ! దెబ్బలు నా మీద పడ్డాయి." మూల్గాడు కెవికె

"ఏమయింది ? ఎక్కడ ?"

"మీ ఊళ్లో అడుగు పెట్టగానే మొదలయ్యాయి సన్మానాలు ఈ ముందు వీధిలో ఏకంగా ఘన సన్మానం నీ ఇంటి దగ్గరెవరో తాగుబోతువాడు చత దొంగశ్రీ అనే బిరుదు ప్రధానం అబ్బో! అన్నీ తర్వాత చెప్తాగాని ముందు ఏమన్నా తినిపించు ఆకలి దీనంగా చూశాడు కెవికె

బ్రహ్మచారి కొంప ఇక్కడేముంది. మావా!హోటల్‌కి పోదాం పద

రా"

ఇద్దరూ బయలుదేరారు

కట్టా సుబ్బారావు దర్శకత్వం వహించిన వి కె ఇంటర్నేషనల్స్ మాంగల్య బంధం చిత్రానికి వేగి రామకృష్ణ, వేగి జగదీశ్ నిర్మాతలు

"ఇల్లాలూ! వర్ధిల్లు"లో ఇంట్లో నాటకం

పార్వతి (సుమలత) రావడమే విసురుగా వచ్చింది భర్త దేవదాసు (మురళీ మోహన్)తో మీ నాన్న తోనూ, మా నాన్నతోనూ ఏం చెప్పారు ?' అంది

దేవదాసు తడబడ్తూ, "నువ్వు ఉత్త మనిషివి కాదు ఒంట్లో వెరుషం ఉన్న మనిషివి చేతిలో పుస్తకం ఉన్న మనిషివి– అని చెప్పాను చిన్న నాటకం ఆడుతున్నాను " అన్నాడు

అది నాటకం కాదు నేను గర్భవతినని ఎందుకు చెప్పారు?"

"లేకపోతే– నువ్వు మంగళగిరి మహారాణిలా మంచం ఎక్కి కూర్చుంటే, సేవకుడిలా నేను సేవలు చేయాలా?"

ఏం మనం చేసుకున్న ఒప్పందం గురించి ఎందుకు చెప్పలేక పోయారు?"

"అలా చేస్తే– మీ నాన్న నన్ను చెడామడా చెరిగేస్తారు కనీసం వాళ్లు బయట వెళ్లే వరకైనా బుద్ధిగా ఇంటి పనులు అన్నీ నువ్వే చూడు!"

ఇవాళ నేను ఏ పనీ చెయ్యను "

చెయ్యక పోతే తప్పేదేముంది ? నేను చేస్తాను కాకపోతే ఖచ్చితంగా నీకు గర్భమేనని కన్‌ఫర్మ్ చేసేస్తాను ఆ తర్వాత నీ ఇష్టం నా ఖర్మ అంతే! అన్నాడు దేవదాసు

పార్వతి కొయ్యబొమ్మలా నిలుచుండి పోయింది

రాజా చంద్ర కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహిస్తూ సమర్పించే బొమ్మరిల్లు ఆర్ట్ ప్రొడక్షన్స్ ఇల్లాలూ! వర్ధిల్లు! చిత్రానికి వడ్డే బాలాజీరావు నిర్మాత

ఎలెక్షన్ల వలన కలెక్షన్లు తగ్గుతాయని మా చిత్రాన్ని విడుదల చేయటంలేదు !



కొన్ని చిత్రాల పేర్లు

మోహన్‌బాబు హీరోగా బి భాస్కరరావు దర్శకత్వంలో ఆర్ వి గురుపాదం సమర్పించే గోదాలయ ఆర్ట్ పిక్చర్స్ "ఋణానుబంధం చిత్రానికి ఆర్ సురేష్‌రెడ్డి నిర్మాత

శోభన్‌బాబు, సుహాసిని నాయకా నాయకులుగా విజయ బాపినీడు దర్శకత్వంలో కె వి వి సత్య-నారాయణ సమర్పించే "కొంగు ముడి చిత్రానికి ఆనం గోపాల కృష్ణారెడ్డి, కందేపి సత్యనారాయణ నిర్మాతలు రాఘవేంద్ర సినీ క్రియేషన్స్ నిర్మాణం

సుమన్ ద్విపాత్రాభినయంతో బత్తుల వెంకట నారాయణ సమర్పణలో ఎ సారధి నిర్మించే నాగార్జున ఆర్ట్ పిక్చర్స్ చిత్రం దొంగల్లో దొర చిత్రానికి విజయబాపినీడు దర్శకుడు



ఇటీవల విజయవాడలోని తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జరిగిన శ్రీ ఈడ్పుగంటి లక్ష్మణరావు షష్టి పూర్తి మహోత్సవం సందర్భంగా ప్రముఖ దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు ద్వారా మొమెంటోని అందుకుంటున్న లక్ష్మణరావు దంపతులని చిత్రంలో చూడవచ్చు



పూర్ణిమ, "పుత్తడి బొమ్మ"

రేలంగి నరసింహారావు దర్శకత్వంలో ఎ ఎన్ ఆర్ పెద్ద అల్లుడు యార్లగడ్డ సురేంద్ర డిసెంబర్ నుంచి నిర్మించే చిత్రం ముచ్చటగా ముగ్గురు"

వేజెళ్ళ దర్శకత్వంలో ఆర్. ఎస్. రాజు చిత్రం "నాలుగిళ్ళ చావిడి"

ఇంతవరకు సమస్యలు ప్రధానంగా తీసిన నేను ఇప్పుడు పూర్తిగా హాస్య భరితమైన చిత్రాన్ని అందిస్తున్నాను రావి కొండలరావు రచించిన 'నాలుగిళ్ళ చావిడి'కి చిత్ర కథ, మాటలు కూడా ఆయనే సమకూర్చారు నవంబర్ 10 నుంచి పాలకొల్లు దరిదాపుల్లో షూటింగ్ ప్రారంబించాం అన్నారు వేజెళ్ళ సత్యనారాయణ ఈయన దర్శకత్వం నెఱపే లక్ష్మీ జ్యోతి ఫిలిమ్స్ వారి పై చిత్రంలో-చంద్రమోహన్, రాజ్యలక్ష్మి, వేలు, రావి కొండలరావు, సాక్షి రంగారావు, పొట్టి ప్రసాద్, రాధాకుమారి వగైరా నట వర్గం నెల్లుట్ల, పప్పు గీతాలకు కృష్ణ చక్ర బాణీలు కూర్చారు ఆర్ కె రాజు ఛాయాగ్రాహకుడు ఆర్ ఎస్ రాజు నిర్మాత

"బుల్లెట్"

కృష్ణంరాజు సరసన సుహాసిని నాయికగా నటించే తొలి చిత్రం, అన్నారు ముళ్ళపూడి వెంకటరమణ ఈయన స్క్రిప్ట్ సమకూర్చి నిర్మించే చిత్రకల్పన ఫిలిమ్స్ బుల్లెట్ చిత్రం షూటింగ్ అక్టోబర్ 11న ప్రారంభమైంది తొలి షెడ్యూల్‌లో శంకరంబాడి సుందరాచార్య విరచిత మా తెలుగు తల్లికి మల్లెపూదండ వేటూరి రచించిన రాదాకృష్ణుడికి ఏమిస్తుందో నడుముమీద పుట్టుమచ్చ పాటలు చిత్రీకరించబడ్డాయి థామస్ క్జేవియర్ చాయ, కె వి మహదేవన్ సంగీతం భాస్కరరాజు శిల్పం, శివ-సుబ్రహ్మణ్యం నృత్యాలు, ఎమ్మెల్-కె వి రావు సహకార దర్శకత్వంలో బాపు డైరెక్ట్ చేసే ఈ చిత్రంలో కొందరు నవ నటీనటులు పరిచయం గావింపబడతారు □

సుకుమార్ ఆర్ట్ పిక్చర్స్ "నేరస్థుడు" షూటింగ్ ప్రారంభంనాడు నిర్మాత సుకుమార్, హీరో మోహన్‌బాబు దర్శకుడు కె యస్ ఆర్ దాస్



పదవీణ మ్రోగిన వేళ

సీరియల్

"కృష్ణజ"

(గత సంచిక తరువాయి)

ఇంట్లో టిఫిన్, కాఫీ సిద్ధం అయ్యేప్పటికి సమావేశం ముగిసింది గింజ ఒలిచిన చింత పండు బేసిన్‌తో విమలమ్మా, ఏరిన బియ్యం చేటతో కాంతమ్మా, వైరు బ్యాగూ వైరు ముక్కలూ సర్దుకుని వనజా లేచి వెళ్ళారు

తండ్రీ కొడుకులకు టిపిన్ సర్ది షాపులో ఉండే కుర్రాడి చేతికిచ్చి పంపించింది సాకేత

వంటా వార్పూ పూర్తిచేసుకుని స్నానం ముగించి, తెల్లచీర కట్టుకుని, తల దువ్వుకుని దొడ్డో మల్లె తీగకు పూచిన మల్లెపూలు కోసి గిన్నెలో పోసుకుని శ్రద్ధగా మాలకడుతున్న కోడలివంక చిత్రంగా చూసి మూతి విరుచుకుంది జానకమ్మ

ఆడబిడ్డకు నెల తప్పిందనగానే తనకూ చురుకు పుట్టినట్లుంది అనుకుంది సాకేత అల్లిన మాలలో సగం తుంచి అత్తగారి కివ్వబోయింది

నాకు వద్దులేమ్మా నువ్వు పెట్టుకో సాగతీసింది జానకమ్మ

ఫరవాలేదు పెట్టుకోండత్తయ్యా నాకూ ఉన్నాయిగా అంది సాకేత కొంచెం ధైర్యం చేసి

వద్దంటుంటే నీక్కాదూ ?

మరి మాట్లాడకుండా వెళ్ళి ఆ దండ దేవుడి ఫొటో కి వేసి వచ్చింది సాకేత

జరిగిన కథ–7 : సాకేత మాధవ్‌ల పెళ్ళి జరిగిపోయింది. సాకేత మాధవ్‌లు బయట ప్రపంచానికే భార్యా, భర్తలు కాని వారి మనస్సులు కలవలేదు. సాకేత అత్తగారి గురించి వేసుకొన్న అంచనాలన్నీ తారుమారు అయ్యాయి. అల్లుణ్ణి, కూతుర్ని దీపావళి పండుగకు పంపించమని రాజారావుగారు అడుగుతారు. జానకమ్మ అంగీకరించదు. జానకమ్మ కూతురుపై చూపించే ప్రేమ కోడలిపై చూపక పోవడం అమె భర్త మోహనరావుకి నచ్చదు. భర్త ఆదరణకు నోచుకోని సాకేత మనస్సు నిరాశ చెందింది. కూతురు గర్భవతి అని తెలుసుకున్న జానకమ్మ ఆనందానికి పట్టపగ్గాలు లేకుండా పోయాయి.

రాత్రి పదిగంటలు దాటాక వచ్చారు తండ్రీ కొడుకూ లిద్దరూ షాపునుండి

మగవాళ్ళిద్దరి భోజనాల తరువాత అత్తగారికి వడ్డించి, తను వడ్డించుకుంది సాకేత

భోజనాలు పూర్తయి వంటగది శుభ్రం చేసుకుని రాత్రి పదకొండు గంటలకు పడకటిల్లు చేరింది

తెల్లచీర తెల్లజాకెట్, బారెడు జడలో దోసెడు పూలతో, రతీదేవిలా శోభన వధువులా పడక గదిలోకి వెడుతున్న సాకేతను చూస్తూ మూతి ముప్ఫై ఆరు వంకర్లు తిప్పుకుంది జానకమ్మ

గదిలో మంచం మీద పడుకుని పేపరు చదువుకుంటున్న భర్త దగ్గర ఆ విషయం కక్కేవరకూ ఆమెకు శాంతి లేకపోయింది

చూశారా! మీ కోడలి బుద్ధి

ఏవిఁటీ ? పేపరులోనుండి తలఎత్తకుండానే అడిగారు మోహన్రావు-గారు

స్వాతి నెల తప్పిందని తెలీగానే

ఏవిఁటీ ?

అయ్యో, నామతి మండిపోనూ, మీకు చెప్పనే లేదు గదండీ

స్వాతి నెలతప్పిందట అల్లుడుగారు వ్రాశారు వేవిళ్ళతో చిక్కి-పోయిందట

మోహన్రావుగారికి చాలా ఆనందం కలిగింది

అతనికి స్వాతి అంటే చాలా ప్రేమ

మొద్దూ ఇప్పుడా చెప్పటం ? అన్నారు ముద్దుగా భార్యను కసురుతూ

అయితే తమరు అమ్మమ్మగారు అవుతున్నారన్నమాట అన్నారు చిలిపిగా భార్య వంక చూస్తూ

'మీరు మాత్రం తాత కావడంలా అంది నవ్వుతూ అతని ఆనందం చూస్తున్న జానకమ్మకు కూడా ఆనందం కలిగింది ఆ ఘనకార్యమేదో తానే చేసినంతగా పొంగిపోయింది

మీ కోడలి బుద్ధి చూశారా ?"

ఏమైంది ?"

"అమ్మాయికి నెలతప్పిందని తెలిసి మొహం ఇంత లావున పెట్టుకుంది టింగరంగా అని తయారై మొగుడి గదిలో దూరింది '

"ఛట్ నోర్మూయ్ కసురుకున్నారు మోహనరావుగారు క్షణం క్రితం భార్యమీద కలిగిన మమత ఇప్పుడు అసహ్యంగా మారింది

'మీ కోడలు మీకు మంచే నేనే పనికి రానిదాన్ని అదన్నమాటలు మాత్రం బావుంటాయి "

'ఏవన్నది ?

"శుభమా అంటా అమ్మాయి నెల తప్పిందే సత్యా అని చెబితే, "ఆడపిల్ల పుట్టాలి అంది అది బాగుందా ? ఆ కుళ్ళుబోతుతనం ఎందుకుటా తనకు ?'

తనకు ఆడపిల్ల ఇష్టమేమో ."

'దానికి కాదు మీకు ఇష్టమైతేసరి ఎంతైనా వెనవేసుకు రావచ్చు కసిగా అంది జానకమ్మ

మోహనరావుగారు పేపరులో తలదూర్చారు కానీ, అందులో సంగతులేవీ ఆయన బుర్రకు ఎక్కడంలేదు

భార్య ప్రక్కనుంటే ఆమె మీది చిరాకుతో అతనికి అసలు ఏమీ అర్థంకాదు

విషం కక్కే పాము ప్రక్కనున్నట్టుగా అసహనంగా ఫీలవుతుంటారు ఒక్కోసారి ఆయనకే అనిపిస్తుంటుంది ఇన్ని సంవత్సరాలు ఈ మనిషితో ఎలా కాపురం చేశానా ?' అని

చూశారా ?"

మళ్ళీ ఏమొచ్చింది ?

పునిస్త్రీ పువ్వు కదా ? పెట్టుకో అత్తయ్యా అని నాకు నాలుగు పువ్వులిస్తే ఏం పోయింది ? అన్నీ తనేపెట్టుకోకపోతే '

పోనీ ఆ పిల్లయినా కాసిని ఇస్తే ఏం పోయింది అనిపించిందతనికి

'చెట్టుకు చాలా పువ్వులున్నాయిగా నువ్వు కోసి పెట్టుకోరాదూ ? ఆ పిల్లే ఇవ్వాలా ఏం ? అన్నారు పైకి

"అహఁ పూలకోసం అనికాదు బుద్ధి తీరు గురించి చెబుతున్నాను'

'ఏమ్మా! మీ అత్తగారికి కాసిని పూలు పెట్టలేక పోయావా ? అని ఆయన కోడలిని ఎలాగూ అడగరు' ఆ విషయం జానకమ్మకు తెలుసు

ఇక్కడిలా ఉంటే

ఎన్నెన్నో ఊహలతో, కోటి కోర్కెలతో, ఊపిరి పోసుకున్న క్రొత్త క్రొత్త ఆలోచనలతో గదిలోకి అడుగు పెట్టిన సాకేత ఒక్కసారి గాలి తీసిన బంతిలా చప్పబడిపోయింది

గదిలో మాధవ్ లేడు

తెల్లని దుప్పటి పరచిన మంచం ఖాళీగా ఉంది

నిరాశగా మంచం మీద కూలబడింది సాకేత

'మీకో శుభవార్త చెప్పనా?

మీకు మేనకోడలు కావాలా ? మేనల్లుడు కావాలా ?

ఔనండీ మన స్వాతి నెల్తతప్పిందట అన్నగారు ఉత్తరం వ్రాశారు ,

స్వాతికి పుట్టే పాపాయి ఎంత ముద్దుగా ఉంటుందో కదండీ

'పాపాయికి ఏం పేరుపెడితే బావుంటుందండీ' ?

ఇలాఎన్నెన్నో కబుర్లతో అతన్ని సమీపించాలనుకుంది

ఏరీ ఆయన ?

ఆమె ఉత్సాహపు పొంగు మీద ఈ నిరాశ నీళ్ళు చిలకరించినట్టయినా ఉత్సాహం పూర్తిగా చచ్చిపోలేదు

ఓ చిలిపి కోరిక మనస్సులో తారట్లాడింది

రోజూ మాధవ్ మంచం మీదా తాను క్రింద చాపమీదా పడుకుంటుం-



టారు ఈ రోజు మాధవ్ వచ్చేసరికి తను మంచం మీద పడుకుంటుంది అప్పుడు అప్పుడాయన ఏం చేస్తారు ? తన ప్రక్కన పడుకుంటారా ?

నిజంగా అప్పుడు అలా జరిగినట్లే సాకేత గుండెలు జల్లుమన్నాయి . సిగ్గుతో చెక్కిళ్ళు ఎఱ్ఱబడ్డాయి మధురమైన కోరికలతో శరీరం బరువెక్కింది

తనువులోని అణువణువునా కోరికలు మనస్సు నిండుగా పులకరింతలు

తొలిరేయికి ఆహ్వానం పలుకుతున్నట్టుగా ఉన్నాయి మనస్సూ శరీరం కూడా

అలవోకగా దిండుమీదికి వాలింది

జడతో పాటుగా దిండుమీదికి జారిన మల్లెదండ పరిమళాలు వెదజల్లుతోంది పవిట చెంగు జారి నడుమును ఆశ్రయించింది కళ్ళు బరువుగా మూతలు పడ్డాయి

ఎదవీణ మ్రోగిన వేళ

మగత నిదుర

ఎవరో తన చెంపలను మృదువుగా తాకుతున్నారు అలవోకగా- తన పెదవులను స్పృశిస్తున్నారు

పులకరించిన తనువుతో ఉలిక్కిపడి కళ్ళు తెరిచి చూసింది సాకేత

చాపమీద గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు మాదవ్

తన చెక్కిలిని తాకింది మల్లెదండ

తన అధరాన్ని స్పృశించింది దండలోని ఓ కొంటె కోణంగి మల్లె

ఉస్సురని నిట్టూర్చింది సాకేత

తాను అనుకున్నది జరగనప్పటి నిరాశ

ఆమెతో ఏదో తొందరపాటు ఆపుకోలేని ఉద్వేగం కాంక్ష బలీయమైన కోరిక ముప్పిరిగొన్న ఆవేశం

నెమ్మదిగా లేచి వెళ్ళి అతని ప్రక్కనే చాపమీద పడుకుంది సిగ్గూ ఆవేశం బయం ఆరాటం కోరికా ఆమెను స్వాదీనం చేసుకున్నాయి

ప్రక్కకు తిరిగి అతని గుండెలమీద చేయి వేసింది

నిద్రలో అతని చెయ్యి ఆమె గుండెలను తాకింది

గుండె జల్లుమన్నది

ఎద వీణ మధురంగా మ్రోగింది

తమకంతో మోహంతో ప్రేమావేశంతో తల మునకలయ్యింది సాకేత ఈ స్థితి ఆమెకు చాలా క్రొత్త

తన తనువులోని అణువణువూ అతని స్పర్శకోసం తపించిపోగా కొంచెంగా మరి కొంచెంగా మరి కాస్త జరిగి అతన్ని హత్తుకు-పోయింది ఉలిక్కిపడుతూ లేచాడు మాదవ్

అతన్ని కదలనీకుండా హత్తుకుపోయింది సాకేత

ఊపిరి ఆడనట్లుగా ఉక్కిరి బిక్కిరి అవుతున్నట్లుగా ఎలయిస మాదవ్ గబుక్కున లేచి కూర్చున్నాడు ఆమెను నెట్టివేస్తూ ఊహించని ఏదో జరిగినట్లుగా అతని కనుబొమలు విచిత్రంగా కదిలాయి

గుబాళిస్తూ గుబులు పుట్టించే మల్లె దండలతో మల్లె లాంటి మెత్తని నీలి చీరలో దాచినా దాగని వరస్తు మాత్రమే చూపగలిగే అందాలతో రతిదేవిలా శోభన వదువులా మెరిసిపోతోంది సాకేత

కాటుక దిద్దిన విశాలమైన సోగకళ్ళల్లోని కోరికలు చదువుతున్న మాదవ్ క్షణం మౌనంగా ఉండిపోయాడు

ఆ తరువాత బార్యవంక పరిశీలనగా చూస్తూ అన్నాడు- ఇలాంటి బోగం వేషాలు నాకు నచ్చవ్

ఈ మాట అని అతడు చాలా తాపీగా వెళ్ళి మంచంమీద పడుకుని ఐదు నిముషాల్లో తిరిగి నిద్రలోకి జారిపోయాడు

తుప్పు పట్టిన మొండి బాకు ఏదో గుండెల్లో దిగబడినట్లుగా రక్తం కార్చింది సాకేత హృదయం

* * * * *

సత్యా ఏమిటే కూర్చునే నిద్ర పోతున్నావ్ ? అత్త గారి కేకతో ఉలిక్కిపడింది సాకేత ప్రొద్దు వాలిపోయింది

సాయం ప్రార్థననుండి తిరిగి వచ్చింది జానకమ్మ దూరంనుండి శిష్యులు చేస్తున్న ప్రమాణ వచనాల మంద్ర స్థాయిలో వినిపిస్తున్నాయి

మేమందరము ప్రేమాభిమానములతో ఒక కుటుంబము వలె కలిసి కట్టుగా ఉందుము

మేమందరము దీరులమై క్రమ శిక్షితులమై అంతర్భావర్గతములగు నీచబావములను అసత్యపు విలువలను ఎదుర్కొని పోరాడుటకు సంసిద్ధులమై ఒక సేనవలె సేవ చేయుదుము

మేమందరము భుజించు దానికన్న అధికముగ ఉత్పత్తి చేయుద

తిసుకొన్న దానికన్న అధికముగా నిచ్చుచు త్యాగ – సేవామయమ్మైన ఉత్తమ జీవితము గడుపుదుము

మేము వివేకవంతమ్మై, నిర్భయమ్మైన మంచి మార్గమున నడచుటకు భగవంతుని కృప నాకాంక్షింతుము

నీ కృప ఆశీర్వచనములు మా ద్వారా ప్రపంచమునకు నలువైపుల ప్రవహించు గాక!

మేము దేశ సేవయే దేవాధి దేవుని సేవయనియు మానవాళి యెడల భక్తి సర్వోత్కృష్టమగు అంతరాత్మ యందలి భక్తి యనియు నమ్ముదుము

మా బాధ్యతలు మాకు దెలియును

వాటిని నిర్వహించుటకు మాకు శక్తిని, ధైర్యమును కటాక్షింపుము

ప్రమాణ వచనాలను వింటూ స్తబ్ధంగా కూర్చుండిపోయింది ఈ ఆశ్రమం ఈ శిష్యగణం, ఈ స్వామీజీ అత్తగారూ అంతా కలలోని మనుష్యుల్లా ప్రపంచమంతా శూన్యంగా అనిపించింది సాకేతకు

గోడకు ఆనుకుని కూర్చుని పిచ్చి చూపులు చూస్తున్న కోడలిని వింతగా చూసింది జానకమ్మ

ప్రపంచంలో తా నొంటరియైనట్లూ, తనకెవరూ లేరనే భావం మదిలో తోచగా నిర్లిప్తంగా నిశ్చలంగా కూర్చుండి పోయింది సాకేత

* * * * *

వర్షం కురిసే సూచనగా గాలి చల్లగా ఉంది ఆశ్రమం ప్రశాంతంగా, ఆహ్లాదకరంగా ఉంది ప్రశాంత వాతావరణంలో తోటలో తిరుగుతూ పొన్నచెట్టు క్రిందికి వచ్చింది పొన్న పూల పరిమళం గాలిని సుగంధ భరితం చేస్తోంది

పొన్నచెట్టు క్రింద అరుగుమీద పద్మాసనం వేసుకుని నిశ్చలంగా ధ్యాన మగ్నంలో ఉన్నారు స్వామీజీ

ఏకాగ్ర చిత్తంతో అలా ప్రశాంతంగా ధ్యానమగ్నమ్మైన స్వామీజీని చూసిన ఆ సమయంలో ఎవరికైనా భక్తి భావం కలిగితీరుతుంది

అప్రయత్నంగా చేతులు జోడిం /

కళ్ళు తెరిచి చూడని స్వామీజీకి తను నమస్కరించినట్లు ఎలా తెలిసింది ? ఆశ్చర్య పోయింది సాకేత

కళ్ళు తెరచిన స్వామీజీ చిన్నగా నవ్వారు

ఆ నవ్వు అప్పుడే విరిసిన మల్లెలా స్వచ్ఛంగా, నిర్మలంగా, మృదువుగా ఉంది

సాకేతకు తను అక్కడ ఉండాలో వెళ్ళాలో అర్థం కాలేదు

'కూర్చో

ఆమె కక్కడ కూర్చోవాలని లేదు

అయినా సిమెంటు అరుగుకు ఒక మూల చివరగా కూర్చుంది "ఉదయం ప్రార్థనకు రాలేదేం ? మృదువుగా అడిగారు స్వామీజీ 'నాకు నమ్మకం లేదు " సాకేత ప్రప్రథంగా నోరు విప్పి స్వామీజీతో మాట్లాడిన మొదటి మాట అది

ఆమెకు అతన్ని స్వామీ" అని పిలవాలనిపించలేదు అందుకే అలా తుంచినట్లు చెప్పింది

స్వామీజీ చిన్నగా నవ్వారు

నమ్మకం లేనిది దేనిమీద ? భవవంతుడి మీదనా ? భగవద్వాణిని అందిస్తున్న మా మీదనా ?

"మనుషులు చేసిన ఈ దేవుళ్ళ మీదా, మనుషులను మోసగిస్తున్న ఈ స్వాములవార్ల మీద కూడా నమ్మకం లేదు

ఓం స్వయం ప్రకాశ రూపోహం

చిన్మయోహం పరోస్మ్యహమ్!

అద్వైతానన్ద రూపోహం

అహమే వాహ మవ్యయః=

సూర్య చంద్ర విద్యు నక్షత్రాదుల ఆపేక్ష లేకయే వెలుగుచున్న చైతన్య జ్యోతిస్సు నా స్వరూపము గాన, స్వయం జ్యోతిస్స్వరూపుడను, సర్వ ప్రపంచమునకు కారణమ్మైన మాయ కార్యముకంటే శ్రేష్ఠము మాయకు ఆశ్రయమ్మైన బ్రహ్మము మాయకంటే శ్రేష్ఠము ఆ బ్రహ్మము నేను నిర్వి-కారుడను అహం ఏవ అహం

కాబట్టి అట్టి జ్యోతిస్స్వరూపుడైన పరమేశ్వరుని నమ్మితే సుఖం ఉంటుంది

"అజ్ఞానంవల్ల కలిగే సుఖం మత్తుమందువల్ల కలిగే సుఖం శాశ్వతం కావు

జ్ఞానము దైవ స్వరూపము ' పరిపూర్ణానంద స్వరూపము బ్రహ్మము ఆనంద స్వరూపము బ్రహ్మము "

"నాకు ఇవన్నీ తెలీవు పండితులు తలలు బద్దలు కొట్టుకునే తర్కం నాకొద్దు కానీ, మనిషి ప్రకృతిలో ఒకభాగం మాత్రమే అనేక జీవరాసుల్లో మనిషీ ఒక రకమ్మైన జంతువు మాత్రమే ఈ చరాచర ప్రకృతిలో ఏ జీవికీ, ఏ జంతువుకీ లేని భగవంతుడు అనే ఈ మూఢ విశ్వాసం మనిషికే ఎందుకు కలిగింది ?

అంటే తెలివైన మనుషులు కొందరు తమ స్వప్రయోజనాలకొరకు అమాయకుల కొరకు సృష్టించిన ఓ వితండ వాదమే ఈ వేదాంతం

సాకేతా! నువ్వు చాలా తెలివైన దానవు కానీ భగవంతుడి ఉనికిని శంకించడం తెలివిగల పని మాత్రం కాదు

"హుఁ తెలివి అదే ఉంటే ఈ ఆశ్రమానికి వచ్చి ఉండేదాన్నే కాదు - తెలివిగా జీవితాన్ని మలచుకుని ఉండేదాన్ని

"ఎందు కంత నిరాశ ?"

"ఆశలేని బ్రతుకు నిరాశవైపే మొగ్గు చూపుతుంది "

"జీవితాన్ని సుఖమయం చేసుకోడం మనచేతిలోనే ఉంది "

కావచ్చు . కానీ, అది అందరికీ చేతనయ్యే పని మాత్రం కాదు "

సంధ్యావందన ప్రార్థనా సమయం కావడంతో ప్రధాన శిష్యురాండ్రు ఇద్దరూ అక్కడికి వచ్చారు

స్వామీజీ శిష్యురాండ్రతో ఆ ప్రదేశంనుండి నిష్క్రమించారు

* * * * *

ఇటీవల హిప్నో థెరపిస్ట్ డాక్టర్ వాసు విజయవాడలో అయిదు రోజులు బేసిక్ హిప్నాటిజంలో శిక్షణ తరగతులని నిర్వహించిన సందర్భంగా శిక్షణ పూర్తి చేసిన వారు ఇచ్చిన ప్రదర్శనలో ఒక దృశ్యం హిప్నాసిస్‌లో ఉన్న వ్యక్తి మధ్యలో ఏ ఆధారం లేకుండా మరో మనిషి తనపై నిలబడినా తట్టుకుని పడిపోకుండా ఉండగలగటాన్ని చిత్రంలో చూడవచ్చు



ఎదవీణ మ్రోగిన వేళ

కాటేజ్ ముందు అందంగా పెంచిన జాజి తీగను చూస్తూ కూర్చుంది సాకేత తీగ నిండుగా గుత్తులు గుత్తులుగా జాజి మొగ్గలు సాయంవేళ తోటపైనుండి వచ్చే చల్లని గాలి హాయిగా మత్తుగా ఉంది మల్లెలు జాజులు విరబూస్తున్నాయి

పక్షులు గూళ్ళకు చేరడం ఆలస్యం అయిందని రివ్వు రివ్వున ఎగి రెగిరి పోతున్నాయి

తోటలో పూచిన సంపెంగలపై నుండి గాలి అలలు అలలుగా తేలి వస్తూ మత్తు కలిగిస్తోంది

జాజి తీగ నిలువెల్లా వయ్యారాలు ప్రదర్శిస్తూంది . జాజి తీగె ఎంతో సుందరమైనదని అనుకుంటే, దానికి పూచిన పూవు మరింత సుందరమూ సౌగంధ భరితమూ అయినది

స్వామీజీ మిమ్మల్ని దేవీ పూజకు ఆహ్వానిస్తున్నారు

ఎక్కడో, ఏదో సౌందర్య లోకంలో విహరిస్తున్న సాకేత ఉలిక్కి పడింది స్వామీజీ ప్రధాన శిష్యురాండ్రిద్దరూ సాకేత వంక పరీక్షగా చూస్తూ తిరిగి అవే మాటలు చెప్పారు

"ఎక్కడ ?"

"అభ్యంతర మందిరంలో

"పూజ ప్రారంభం అయిందా

"ఇంకా లేదు

"మా అత్తగార్ని తీసుకువస్తాను మీరు వెళ్ళండి

"అమ్మాయ్ సత్యా నేను రాలేను గానీ నువ్వెళ్ళిరామ్మా మధ్యాహ్నం పురాణం దగ్గర కూర్చున్నానా నడుం పట్టేసింది కాస్త నడుం వాలుస్తాను

సాకేతకు కూడా వెళ్ళాలని లేదు


స్వామీజీ అక్కడ ఏదో చెబుతారు అది అర్థం కాదు అంతా వేదాంతం ? హేతువుకు అందని డొంక తిరుగుడు సిద్ధాంతం ? కానీ వెళ్ళనంటే అత్తగారు ఊరుకోదనే భయం

కోడలి అయిష్టతను గమనించిన జానకమ్మ అంది, స్వామీజీ ఆహ్వానించారు వెళ్ళకపోతే బావుండదు కాసేపు కూర్చుని వచ్చేయ్

సాకేత అయిష్టంగానే కదిలింది

ప్రధాన శిష్యురాండ్రిద్దరివెంట నడుస్తూ ఎన్ని గదులు దాటిందో తెలీదు ఆ బంగళాలో ఎన్ని సార్లు తిరిగినా, దారి తెలీనట్లు అయోమయంగా ఉంటుంది సాకేత కెప్పుడూ

ఎంత పెద్ద బంగళానో అనుకుంటూ ఆశ్చర్య పోతుంటుంది ప్రతిసారీ



– ఆ బంగళాలో ప్రతి గదీ ఒక కళా వేదిక

పాలరాతి ప్రతిమలతో తైల వర్ణ చిత్రాలతో, పట్టు పరదాలతో విశాలంగా అందంగా తీర్చిదిద్ది నట్లుంటాయి ఆ గదులన్నీ

అభ్యంతర మందిరాంతర్భాగంలో ఒక శిలా వేదికపై కూర్చున్నారు స్వామిజీ

తెల్లని పట్టు వస్త్రాల్లో దేవతామూర్తిలా ఉన్నారు స్వామీజీ

ఆమె నక్కడ వదిలి వెళ్ళిపోయారు ప్రధాన శిష్యురాండ్రిద్దరూ

కూర్చో

అతనికి ఎదురుగా తివాచీపైన కూర్చుంది సాకేత

ఆ గదిలో దేవీ పూజా సామగ్రిగానీ భక్తులుగానీ లేకపోవడంతో ఆశ్చర్యంగా అడిగింది, 'దేవీ పూజ అన్నారు

అవును దేవికి పూజ పూర్తయింది ఏకాంతసేవ మిగిలింది ఈ వేదాంత భాష సాకేతకు ఎప్పటికీ అర్థం కాదు అందుకే ఆదేం సేవో లే అన్నట్లు మౌనంగా ఉండిపోయింది

సాకేతా! దేవీ ప్రసాదం తీసుకో

సాకేత చేతిలో ప్రసాదం ఉంచారు స్వామీజీ

ప్రసాదం చాలా రుచిగా అనిపించింది

ఆ తరువాత స్వామీజీ కమండలంలో ని తీర్థం సాకేత పుడిసిలి నిండుగా పోశారు

ఒకటి, రెండు, మూడు మూడు సార్లు సాకేత ఇష్టంగా తాగింది తీర్థ జలాన్ని

పచ్చ కర్పూరపు పరిమళం గుబాళిస్తూ, కమ్మగా ఉంది తీర్థం చల్లగా, హాయిగా ఉంది గొంతు దిగుతూంటే

స్వామీజీ ఆమె వంకే చూస్తూ అడిగారు

"సాకేతా! ప్రేమంటే ఏమిటి ?

సాకేతకు నవ్వు వచ్చింది

తీరి కూర్చుని ఈ సన్యాసి తనతో ప్రేమను గురించి చర్చిస్తున్నాడు

సాకేత మౌనంగా ఉండటం చూసి స్వామిజీయే అన్నారు తిరిగి,

"పోనీ, నేను చెప్పనా ?'

"చెప్పండి"

"స్త్రీ పురుషులు పవిత్రంగా, కాంక్షగా ఒకరి నొకరు ఆత్మార్పణ చేసుకోవడం ఔనా ?

ఔను అంతే అంది ఆనందంగా

లోకంలో ప్రేమకు ఎందరో ఎన్నో నిర్వచనాలు చెబుతుంటారు ప్రేమ గుడ్డి దంటారు

స్త్రీ పురుషుల మధ్య యవ్వనంలో కలిగే కామ పరమైన ఆకర్షణే ప్రేమ అని కొందరంటారు

కానీ, ఈ సన్యాసి అచ్చు తను అనుకుంటున్నట్లుగానే చెప్పాడు

ఎంత విచిత్రం

విచ్చుకున్న ఆమె ముఖంలోని ఆనందాన్ని చూసి స్వామీజీ చిరు నవ్వు నవ్వారు సాకేత కళ్ళు అరమోడ్పు లయ్యాయి

సాకేతా! నువ్వెప్పుడైనా, ఎవరినైనా ప్రేమించావా

సాకేతకు చప్పున శ్రీధర్ గుర్తుకు వచ్చాడు

ఎందుకో ఆమెకు అబద్ధం చెప్పాలనిపించలేదు

ప్రేమించాను అంది

ఎవరిని ?"

శ్రీధర్ అని నా చిన్ననాటి స్నేహితుడ్ని

'కానీ అతడిని పెళ్ళి చేసుకోలేకపోయావ్ అంతేనా

ధర్మపథం



ముఖస్తుతులకు లొంగిపోయి, అవి యధార్థాలని గర్విస్తే అవమానం, అనర్థం తప్పవు అందువల్ల ముఖస్తుతులకు ఎంత మాత్రం లొంగిపోకూడదు

ఇంద్రుణ్ణి జయించిన రావణుడు, తన్ను మించిన బలపరాక్రమాలు గలవాడు లేడని గర్వించి ఊర్ధ్వలోకాల పైకి దాడి వెడలడానికి పూనుకున్నాడు అతనికి తగిన శాస్తి జరగాలని సంకల్పించిన నారదుడు, రావణుని చూచి "దనుజేంద్రా ముల్లోకాలలోను నిన్ను మించిన పరాక్రమశాలి మరొకడులేడు

త్రివిష్టపాధిపతి అయిన ఇంద్రుణ్ణి జయించావు నీవు ఊర్ధ్వలోకాల పైకి యుద్ధానికి బయలుదేరిన వార్త విని, అక్కడివారు మిక్కిలి భయపడి యితర ప్రదేశాలకు వలసపోతున్నారు నీ కెదురెవ్వరూ లేరు" అని పొగడాడు రావణుడు "అయితే, మన సంగతి వాళ్ళకు బాగా తెలిసిందన్నమాట పారిపోయే వాళ్ల మీదికి దాడి వెడలడం ఎందుకూ? ఇక ఆ ప్రయత్నం మానుకుంటాను నాతో యుద్ధం చెయ్యగలవాళ్ళు ఎక్కడున్నారో చెప్పు" అని అన్నాడు "శ్వేత ద్వీపానికి వెళ్ళు అక్కడివారు శ్రీహరితో సమానులు యుద్ధానికి తగిన వారు" అని నారదుడు ప్రోత్సహించాడు రావణుడు తన బలగంతో కూడా పుష్పక విమానంపై ఆ ద్వీపానికి బయలుదేరి, ఆ ద్వీపం వద్దకు చేరేసరికి విమానం తటాలున ఆగి పోయింది ముందుకు సాగలేదు వారందరికీ ఎంతో ఆశ్చర్యం కలిగింది మంత్రులు "ప్రభూ! ఇది ఏదో గొప్ప మహత్తు గల ప్రదేశం వెనుకకు పోవడమే మేలన్నారు కాని, అతని ఆజ్ఞ ప్రకారం ముందుకు అడుగులు వేశారు కాళ్ళు వణకగా వెనకకు వచ్చారు "సరే, నేనే పోతాను లేండి" అని రావణుడు ఆ ద్వీపాన్ని ప్రవేశించాడు. భూతాలవలె పెద్ద శరీరాలు గల స్త్రీలు తనికి ఎదురయారు! పురుషులు కనబడలేదు ఒక వనిత అతణ్ణి అర చేతిలోనికి తీసుకుని "నువ్వెవరవు? ఎందు కిక్కడికి వచ్చావు!" అని అడిగింది "నేను రావణుడను ఇక్కడి వారితో యుద్ధానికి వచ్చా"నని అతడన్నాడు ఆమె నవ్వి "అరచేతికి నిండా లేడు వీడట! యుద్ధం చేస్తాడట!" అని ప్రక్కనున్న ఆమెతో అన్నది ఆమె రావణుని తీసికొని, పిడికిటిలో ఉంచి బాధించినది ఇలా, మహిళ లందరూ మార్చి మార్చి అతణ్ణి చేతిలో పెట్టుకుంటూ హింసించారు వారి బాధ పడలేక, తప్పించుకొనే మార్గం తోచక రావణుడు ఒకరైతే చేతిని గట్టిగా కరిచాడు ఆమె అతణ్ణి నేలపై పడవేసింది " మా చెలిని కరుస్తావా, వింతపురుగా?" అని అంటూ మరొకతె అతణ్ణి సముద్రంలోకి విసిరి వేసింది

చచ్చీ, చెడీ రావణుడు ఎలాగో ఒడ్డు చేరుకుని, మరి ఆ వైపు చూడకుండా, తన వారితో కూడా పుష్పక విమానం ఎక్కి లంకకు దారి తీశాడు దీనినంతా దూరంగా ఉండి చూస్తున్న నారదుడు "వీడికి తగిన శాస్తి అయింది గర్వం అణిగింది" అని అనుకొంటూ సంతోషంతో గంతలు వేశాడు

ముఖస్తుతివల్ల పొంగిపోయిన రావణునికి కలిగిన ప్రతి ఫలం యిది ముఖస్తుతులకు చాలా దూరంగా ఉండవలసి ఉంది □

—బులుసు వేంకటరమణయ్య.

ఎదవీణ మ్రోగిన వేళ

అంతే వాళ్ళు అడిగినంత కట్నం మేమివ్వలేకపోయాం

ఇంతకూ శ్రీధర్ నన్ను ప్రేమించలేదు

పిచ్చిపిల్లా! ఎందుకలా అనుకుంటున్నావ్ ? అతను నిన్ను ప్రేమించనిదే నువ్వతన్ని ప్రేమించి ఉండేదానివే కాదు అయినా వెన్నెల జాలునూ పసిపాప నవ్వునూ, మల్లె పూవునూ, మంచి మనస్సునూ ప్రేమించని వాళ్ళెవరుంటారు ?"

ఔను కానీ, శ్రీధర్ నన్ను ప్రేమించివుంటే తల్లి దండ్రులను కాదని నన్ను తప్పకుండా పెళ్ళి చేసుకుని ఉండేవాడు

పోనీ, ఇప్పుడు శ్రీధర్ నీకోసం వస్తే ?'

ఛీ ఛీ అలా ఎన్నటికీ జరగదు కొంత కాలం బాధ పడ్డా నేను శ్రీధర్‌ను మరిచిపోయాను

స్వామీజీ ఏదో అర్థం అయినట్టుగా చిన్నగా నవ్వారు

సాకేతా! ఇప్పుడు నీ భర్తను ప్రేమిస్తున్నావా ?

అవును

స్త్రీ ఒక్కసారే జీవితంలో ఒక్కరినే ప్రేమిస్తుందంటారే

చిన్నగా నవ్వుతూ అడిగారు స్వామీజీ

మూతలు పడుతున్న కనురెప్పలను బలవంతంగా ఎత్తి స్వామీజీ వంక చూస్తూ మౌనంగా ఉండిపోయింది

'సాకేతా! నీ భర్త నిన్ను ప్రేమిస్తున్నాడా ?

సాకేత మౌనంగా ఉండిపోయింది

వారం రోజుల క్రితం భర్తతో తను పెట్టుకున్న వాగ్వివాదం గుర్తుకు వచ్చింది తను అంత దుఃఖపడుతోంటే ఓదార్చడం కాదు కదా కనీసం ఓ చల్లని మాట కూడా రాలేదు అతని నోటి వెంట

గాయం కెలికినట్లయింది

కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి

'సాకేతా! నీకు పాపాయిలంటే ఇష్టమా ?

ఊఁ మత్తుగా నిద్ర వస్తున్నట్టుగా అనిపించింది

బూరి బుగ్గలతో, చక్రాల్లాంటి కళ్ళను చిలికిస్తూ బోసి నవ్వులు కురిపిస్తున్న స్వాతి చిన్నారి కూతురు కళ్ళముందు కనిపించి నెమ్మదిగా నవ్వుకుంది ఆ నవ్వు పెద్దదిగా మరీ పెద్దదిగా మారి పడీ పడీ నవ్వుకుంది

ఆ నవ్వు పూర్తి కాకుండానే ఎందుకో సాకేతకు దుఃఖం ముంచుకు వచ్చింది నేలమీద పడుకుని వెక్కి వెక్కి ఏడుస్తూండి పోయింది

(ఇంకా ఉంది)

అశ్రుతర్పణం

అమ్మా! ఇందిరమ్మా!
మరి లేవా? ఉన్మాదానికి బలైనావా?
నీది ఏక చత్రాదిపత్యం
అదే ఈనాటి ప్రజకు సరైన పథం
నీ ప్రజల్ని అనాధుల్ని చేసి పోయినావా?
ఏ బయం, భక్తి లేక నీ బిడ్డలు బ్రతికేదెలా?
చూసేవు కదా ఎందరు మతోన్మాదులో,
ఎందరు రాజకీయ ఉన్మాదులున్నారో!
అట్లాంటి మతిభ్రష్టులు తమ పవిత్ర దేవాలయంలో
అబలలను, అమాయకులను దారుణంగ చంపవచ్చు,
తమ సిద్ధాంతాలను కాదన్నవారిని
అమానుషంగ హత్య చేయొచ్చు- కాని
ఆ అరాచకాన్ని అరికట్టడానికి నీ పనుపుపై
రక్షక భటులు గురుదేవులకి నమస్కరించి
ఆలయ ప్రవేశం చేస్తే దోషముకునే
సంకీర్ణ మనస్కులుండడం యెంత దారుణం!
అట్లాంటి దుండగుల రాక్షసత్వానికి
తల్లీ బలైపోయేవా?
అమ్మా! నువ్వు ఏ మత సామరస్యానికి,
ఏ దేశ ఏకత్వానికి, ప్రగతికి
జీవితమంత శ్రమించేవో-
ఆ సామరస్యం ఈనాడు రక్త ధారలతో
కలసి, నేలకొరిగి మట్టిపాలై
కలుషితమౌతూంది
నీ మీద అనంత ప్రేమ ఉంది ఈ ప్రజకు,
గాని అట్లాంటి పవిత్ర ప్రేమను, ఆరాధనను
దుర్వినియోగపరుస్తు- ఆవేశపరులై
అమాయక సిక్కులను బలికొనడం
నీ ప్రలోభాలను, నీ జ్ఞాపకాలను
పంకిలం చేయడమే కదా?
అమ్మా! నీవు చూపిన సరైన
దారిని చూడలేని అంధులౌతున్నారు
తల్లీ! ఈ మూడులకు, ఆవేశపరులకు ఈ ఉన్మాదులకు
జ్ఞానోదయం కల్గించు
నీవు ప్రబోధించిన మత సామరస్యాన్ని, దేశ సమగ్రతను
కాపాడడమే, ప్రజలు నీకర్పించే సరైన నివాళులని చెప్పు

—యర్రగుంట్ల వరలక్ష్మీదేవి



జలగ

'ఒసే! దౌర్భాగ్యం.... ఎక్కడ చచ్చేవే! నువ్విచ్చింది కాఫీయా... లేక వాయుకాటు నీళ్లా! కాస్త పంచదార దీంట్లో తగలెయ్యి..." మేఘంలా గర్జించేడు జలగశాస్త్రి.

లోపల్నుంచి నిమ్మళంగా నడుస్తూ వచ్చింది జలగశాస్త్రి అర్ధాంగి సౌభాగ్యం.

"ఏంవిటా గావు కేకలు.... అరవ మీద వాళ్లా.... మెల్లగా పిలవకూడదు." అర్చిందామె.

"నేను గట్టిగా నిన్ను పిలుస్తే నీకు గావు కేకలా వినబడ్తాయ్! అదృరే! ఆ కాఫీ తీస్కుని వెళ్లి అందులో కాస్త పంచదార తగలెయ్యి- వేగంగా తీస్కురా..." కాఫీ గ్లాసును ఆమెకు అందిస్తూ అన్నాడు జలగశాస్త్రి.

"ఊఁ. మీకొక్కరికే కాఫీలోకి పంచదార నెలకి కేజి అవుతోంది" విసుక్కుంటూ వంటింట్లోకి దారి తీసింది సౌభాగ్యం.

ఉసూరమంటూ పడక్కుర్చీలో కూలబడ్డాడు జలగశాస్త్రి.

* * *

జలగశాస్త్రి, అంటే "జనుల మంచి లక్ష్మీగణపతిశాస్త్రి" ఆ పేరుతో అలా అతడ్ని ఎవరూ పిలవరు. అంతా జలగశాస్త్రీ అనే పిలుస్తారు.

జలగశాస్త్రి... పుట్టిన నక్షత్రం ఏంవిటోగాని ఆ నక్షత్ర మహాత్యం వల్ల పురిటిలోనే అతడి తల్లి పోయింది. జలగశాస్త్రి తండ్రి సోమన్నకు పౌరోహిత్యమే అతని ఆస్తి. జలగశాస్త్రి, ఆరేళ్లు వచ్చేంత వరకూ ఆటపాటల్తో గడిపేడు. చదువుకోరా అని తండ్రి పోరు పెడ్తే ఆ పోరు భరించలేక వీధిబళ్లో అయిదో క్లాసుదాకా చదువుకొని, అంతటితో చదువుకు కుండ కొట్టి గంట వాయించేడు. తండ్రి సోమన్న పౌరోహిత్యంలో మంచి దిట్ట. సంపాదించిన ఆస్తిని అభివృద్ధి చేయటం అంటే అతనికిష్టం లేదు. అతనికిష్టమైనవి ఏంవంటే- మగువులు, మందు- ఆ విషయంలో చాలా డబ్బు ఖర్చు చేసేడు. పేకాట అంటే ఆయనకు ఆరో ప్రాణం- అంతే కాదు సోమన్నకు పెళ్లి మంత్రాలు ఎంత బాగా వచ్చో, అంతకు రెట్టింపుగా బూతులు కూడా వచ్చు. ఆయనకు నాల్గు ఎకరాలు భూమి, పెద్ద యిల్లు ఆస్తి. ఏదైనా పండుగ వచ్చిందంటే చాలు ఆయనిల్లు పేకాట రాయుళ్లతో నిండి పెళ్లివారిల్లులా వుండేది. భోగి రేపనగా 'పేకాట' యజ్ఞం మొదలై ముక్కనుముదాకా సాగేది. ఆ ఆటలో సోమన్న డబ్బును నీళ్లలా ఖర్చు చేసేవాడు. ఓసారి, జలగశాస్త్రి మేనమామకు- సోమన్నకు గొడవ అయింది సోమన్న- జలగశాస్త్రిని తీస్కుని తన వూరెళ్లిపోయాడు

* * *

మూడు సంవత్సరాలు గడిచేయ్

ఎన్నో మార్పులు జరిగేయ్!

సోమన్న వరువుకోసం పేకాట ఆడి ఆ ఆటలోనే వున్న భూమిని- ఇల్లును అమ్మేసి- బెంగతో మంచమెక్కి నెలలోపునే తనువు చాలించేడు

జలగశాస్త్రి!

సామవేదం పెళ్లి మంత్రాలు క్షుణ్ణంగా నేర్చుకున్నాడు ఆ మంత్రాల్తో పాటు అపర కర్మలకు పనికొచ్చే మంత్రాలూ నేర్చుకున్నాడు ఆ వూళ్లో పెళ్లిళ్లు చేయించే పురోహితుల రాసి పెరిగిపోయింది ఫలితంగా జలగశాస్త్రికి బేరాలు తగ్గేయ్ (ఆర్నెల్ల క్రితమే మేనమామ కూతుర్ని (సౌభాగ్యాన్ని) పెళ్లి చేస్కున్నాడు) ఆ వూళ్లో బతకటం కష్టమైపోయింది ఆ వూర్నుంచి మకాం ఎత్తేసి విశాఖపట్నానికి మార్చేడు జలగశాస్త్రి

జలగశాస్త్రి పట్నం వచ్చేక తన వద్దున్న అపరకర్మల విద్యను ప్రవేశపెట్టేడు పెళ్లి మంత్రాలకు నీళ్లొదిలేడు అనతికాలంలోనే పేరు మాటిలా వున్నా అపర కర్మల విద్య వల్ల డబ్బు ధారాళంగా రాసాగింది జలగశాస్త్రి చేతి కింద నల్గురు శిష్యులు-కం-అసిస్టెంట్లు తయారయ్యేరు లంకంత యిల్లు కాక మూడు మేడలు కట్టించేడు ఆ మేడల్ని ఎక్కువ అద్దెలకు అద్దెకు ఇచ్చేడు

జలగశాస్త్రికి ముగ్గురు కొడుకులు ముగ్గురూ ఉన్నతమైన హోదాలోనే వున్నారు పెళ్లిళ్లు అయ్యి వేరే చోట వున్నారు పెద్దబ్బాయి ఇంజనీర్ రెండో అబ్బాయి లాయర్. మూడో అబ్బాయి డాక్టర్

* * *

నాన్నా!" నెమ్మదిగా పిల్చేడు రామం

ఏరా!

నువ్వు నా మాట విని

వూఁ విని ఏం చెయ్యమంటావ్ పొడుం పిలుస్తూ అడిగేడు జలగశాస్త్రి

ఇక ఈ అపర కర్మల వృత్తి మానెయ్యి సంపాదించిందాన్తో హాయిగ్గా రామా కృష్ణా అనుకో నాన్నా అన్నాడు జలగశాస్త్రి పెద్దబ్బాయి రామం

ఒక్క క్షణం ఏవీ అన్లేదు జలగశాస్త్రి గదిలో గడియారం శబ్దం తప్ప ఇంకేవీ శబ్దం లేదు

ఒరే రామం

ఏంనాన్నా

నా వృత్తి మీద నీకు చిన్నతనంగా వుంటే వుండొచ్చు కానీ- నాకు మాత్రం ఆ వృత్తే ఇంత వాణ్ని చేసింది ఆ వృత్తే మీకు ఈనాడు పెద్ద చదువు హోదా కల్పించింది మొన్న మీ తముడు యింటికి వెళ్తే ఏంవైందో తెల్సా కోపంగా అన్నాడు జలగశాస్త్రి

"అక్కడు ఏంవైందీ?

వాడి స్నేహితులు నన్ను చూసి ఎవరని అడిగేరు మీతమ్ముణ్ణి మీ తమ్ముడు యింట్లో వంట వాడని వాళ్లకి పరిచయం చేసేడు"

"నాన్నా మా పరువు కోసమైనా నువ్వు మారాలి ఆ వృత్తి వదలాలి" దృఢంగా అన్నాడు రామం

నేను మారను. ఆ వృత్తి వదలను చచ్చేంత వరకూ ఆ వృత్తి చేస్తాను మీ ఉద్యోగాలు మీకెంత గొప్పో నా వృత్తి మీద నాకు అంత గొప్ప గౌరవం వున్నాయ్- నా యింటికి బిల్లు కలక్టర్ నుంచి జిల్లా కలక్టర్ దాకా అన్ని తరగతుల వారూ వస్తారు ఒరే మన ఇంటి పేరు ఏంవిట్రా జనులమంచి అంటే జనులను మంచి కోరటం నా ధర్మం నా వృత్తే నా దైవం అన్నాడు జలగశాస్త్రి

జలగశాస్త్రి తన వృత్తి విషయంలో ఖరా ఖండిగా వుంటాడు కరుగ్గా వుంటాడు మొగమాటానికి చోటివ్వడు ఓసారి ఓ ఇంట్లో పదవ రోజు చేయిస్తున్నాడు తంతు అంతా యధావిధిగా చేయించేడు 'కర్మ'కాండ పూర్తయింది

శాస్త్రిగారూ! నెమ్మదిగా పిల్చేడు ఇంటి పెద్ద పొడుం పట్టు ముక్కుకు దట్టిస్తూ ఏంవిటన్నట్టుగా ఆయన వేపు చూసేడు జలగశాస్త్రి

"మీరు మాతో ముందుచెప్పినట్టుగా రేటు లేదు రెండు రెట్లు రేటు పెంచేరు కాస్త రేటు తగ్గించండి అసలే గడ్డు రోజులు అన్నాడు ఇంటి పెద్ద

మనం అనుకున్నట్టుగా అనుకున్నట్టు ఏంవీ జరగవు బాబూ అంతా శంకరుడి దయ నువ్వు ఎక్కువ యిచ్చేవని బాధపడకు మరోసారి (కార్యక్రమంలో) తప్పకుండా రేటు తగ్గిస్తాలే పదండ్రా" అని శిష్యులను కేకేసాడు జలగశాస్త్రి

2

'—కాఫీ తీస్కోండి' కాఫీ గ్లాసునందిస్తూ అంది సౌభాగ్యం

కాఫీ తాగటం పూర్తి చేసేడు జలగశాస్త్రి

"సిగతరగా కాఫీ బ్రహ్మాండగా చేసేవ్ సౌభాగ్యం" నవ్వుతూ అన్నాడు జలగశాస్త్రి

మౌనంగా కాఫీ గ్లాసునందుకొని లోపలకెళ్లిపోయింది సౌభాగ్యం

సూర్యుడు బయట నిప్పులు చెరుగుతున్నాడు

పోలీసులు, కేసుల కోసం- ప్రభుత్వ ఉద్యోగులు పార్టీలు తెచ్చే లంచాల కోసం, స్మశానంలో పిడాల కోసం కాకులు ఎలా ఎదురు చూస్తూ వుంటాయో అలాగే జలగశాస్త్రి చావు కబురు కోసం ఎదురు చూస్తున్నాడు

. జలగశాస్త్రి చేతికి కేసు దొరికితే అంత వేగంగా పోనివ్వడు సరుకులని కొంత, గ్రహశాంతులని కొంత, గోదానం అని సువర్ణ దానం అని లెక్కలకు, వడ్డీలు చక్ర వడ్డీలు కట్టి మధ్య తరగతి వాళ్ల దగ్గర వెయ్యిలోపు, ధనవంతులు

అయితే వెయ్యిపైన వసూలు చేసా్తడు

జలగ నీట్లో వుంటుంది నీట్లో దిగిన మనిషిని పట్టి నిర్ధాక్షిణ్యంగా రక్తం పీలుస్తుంది జలగకు ఉన్నవాడు లేనివాడు అనే తేడాలు వుండవు

అలాగే మన జలగశాస్త్రీనూ!

ఆ కారణాన- అతణ్ణి ఆ వూళ్లో అంతా జనుల మంచి లక్ష్మీగణపతిశాస్త్రి అని పిలువరు

జలగశాస్త్రి అనే పిలుసా్తరు- అయ్యా/అమ్మా అదీ సంగతి

*   *   *

గురువుగారూ గురువుగారూ

వగర్చుకుంటూ లోపలకొచ్చేడు జలగశాస్త్రి ప్రియ శిష్యుడు యాజులు

ఏరా! ఎక్కడకెళ్లేవ్

"మీరు భోంచేసేరా!

నేల మీద చతికలపడూ్త అడిగేడు యాజులు

నీ మొహం కాల్చా! ఉదయం నుంచి కేసులు లేక నే చస్తుంటే భోంచేసేవా అంటావా అట్లవెధవ" అర్చేడు జలగశాస్త్రి

అది కాదండీ గంట క్రితం ఓ కేసు తగిలింది

గంట క్రితం కేసు వస్తే ఇప్పుడా రావటం బుద్ధి లేదూ "

గంట క్రితం నేను అరోమాలో టిఫిన్ కాఫీ పూర్తి చేసి పేవ్‌మెంట్ మీద కూర్చున్న నాతోపాటు చంటిగాడు మెల్లి శంకరం శర్మా వున్నారు మాక్కొంచెం ఎడంగా సొట్ట పంతులు- శిష్యులు వున్నారు అంతలో ఆటోలో ఓ ఆయన వచ్చేడు అయిన,పింతల్లి పోయిందట పది రోజులు తంతు యధావిధిగా చేయాలట ఖర్చు ఎంత అవుతుందని అడిగేడు సొట్టపంతులు నోటిన లెక్కలు కట్టి వెయ్యి నూట పదహార్లు అవుతుందన్నాడు నేను ఆయన్తో ఎనిమిది వందలకు చేయిసా్తనన్నాను ఆయన ఒప్పుకొని మన వాళ్లని ఆటోలో తీసు్క-పోయేడు ఆగి వూపిరి తీసు్కన్నాడు యాజులు-

అఘోరిచేవ్! అప్రాశ్చపు వెదవ! కేసు దగ్గర ఎడ్వాన్సు పుచ్చుకోకుండా వాళ్లని ఎలా పంపేవురా! నీకెన్నిసార్లు చెప్పినా ఇంతే! అర్చేడు జలగశాస్త్రి

అది కాదండీ- కేసుల్లు వస్తే ఆ సొట్ట పంతులు గెద్దలా తన్నుకుపోతున్నాడు అందుకే వాడన్న రేటుకు నేను తగ్గించి కేసు రైట్ చేసేను సరుకులకని చెప్పి ఆయన దగ్గర రెండొందలు వడికేను. మీరు బయల్దేరండీ అన్నాడు యాజులు

ఒసే! సౌభాగ్యం కేసు వచ్చింది నే వెళ్తున్నా తలుపు వేసు్కో అన్నాడు జలగశాస్త్రి

3

లాభం లేదమ్మా ఈ జబ్బు ముదిరిపోయింది ఇక మీ ఆయన్ని మందులు బతికించవ్! బతకడు మీ వాళ్లకి కబురు చేయండి విచారంగా అన్నాడు డాక్టర్

మంచమ్మీద నీరసంగా పడుకొని వున్నాడు జలగ-శాస్త్రి

ఈమధ్య జలగశాస్త్రి కేసులు మీద కేసులు ఒప్పుకొని డబ్బు సంపాదనే లక్ష్యంగా పెట్టుకొని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసేడు

పూర్వం- అంటే

జలగశాస్త్రి పెళ్లిళ్లు చేయించే రోజుల్లో! పందిట్లో పెళ్లి మంటపం పీట మీద కూర్చుని మంత్రాలు చదువుతూ వుంటే, ఆయన నోట్లోంచొచ్చే మంత్రాలు శ్రావ్యంగా- మధురంగా- సంగీతంలా వుండేది అందమైన మొహంలో వింత తేజస్సు కన్పించేది

కానీ!

ఈనాడు

అవర కర్మలు చేపట్టేక, అతగాడిలో ఆ మొహంలో ఆ నాటి తేజస్సు పోయి- ప్రేత కళ ఆవరించింది గొంతులో శ్రావ్యత పోయింది గట్టిగా అరుసు్త-న్నట్టుగా మంత్రాలు చదువుతూ వుంటే శ్మశానంలో పిండాల కోసం వచ్చే కాకులు అతడి అరుపులకు బెదరి జలగశాస్త్రి వున్నంత వరకూ స్మశానంలోకి వచ్చేవి కావు

ఎప్పుడూ ధారాళంగా గట్టిగా పలికే జలగశాస్త్రి గొంతు మూగైపోయింది డాక్టర్లు అతనికి "త్రోట్ కేన్సర్" అని నిర్ధారణ చేసేరు

అతడి పరిస్థితి రోజు రోజుకు క్షీణించసాగింది

*   *   *


పాపం ఎంతమందికో కర్మలు చేయించాడు ఈయన కర్మకే ఎవ్వరూ రాలేదు" నెత్తి మీద పైను పంచ సర్దుకుంటూ అంది ఒక బామ్మగారు

జలగశాస్త్రి కొడుకులు, కోడళ్లు వచ్చేరు ఏడుసు్తన్న అత్తగార్ని ఓదార్చసాగేరు

ఏమైంది రామ్మూర్తి యాజులు వసు్త-న్నాడా? ఆత్రంగా అడిగేడు రామం

వెయ్యిరూపాయలు ఇస్తే కాని కర్మ చేయించ-డానికి రానన్నాడు విచారంగా అన్నాడు మూర్తి.

అదేమిట్రా వాడు మన నాన్న దగ్గర విద్య నేర్చు-కున్నాడు ఎంతో వృద్ధిలోకొచ్చేడు అలా



అంటాడా?" అన్నాడు రామం.

"వాడే కాదు మిగిలిన బ్రాహ్మలు నాన్నని నా మొహం మీదే తిట్టేరు. సొట్ట వంతులు ఏంవన్నాడో తెల్సునా "

* * *

"బాబూ మీ నాన్న బ్రతికున్నంత కాలం దుర్మార్గంగా ప్రవర్తించేడు కేసుల దగ్గర్నుంచి ఎడ్వాన్సు ముడితేనే కర్మ మొదలెట్టేవాడు ఈ యాజులుగాడు మీ నాన్న దగ్గర విద్య నేర్చుకొని గొడ్డులా చాకిరీ చేసేవాడు వీడి తండ్రి పోయినప్పుడు వీడి చేతిలో ఎర్రని ఏగానీ లేదు

"గురువుగారూ . నా చేతిలో ఎర్రని ఏగాని లేదు మీరే నన్నీ గండం నుంచి గట్టెక్కించాలి. దీనికి అయ్యే ఖర్చు ముందు వచ్చే కేసుల్లో తీసుకోండి" అని యాజులు గోలపెడ్తే-

"ఒరే! యాజులు డబ్బు అప్పు చేసి మీ నాన్నకు కర్మ చేయరా నీ తండ్రి ఋణం తీర్చుకోరా అతని ఆత్మకు శాంతి కల్గించు " అన్నాడు మీ నాన్న

"మేం అంతా మీ నాన్నకు చెప్పేం విన్లేదు అప్పుడు మా వాళ్ళు చందాలేస్కుని యాజులుగాడి తండ్రిని బూడిద చేసేం." అన్నాడు సొట్ట వంతులు

* * *

"బాబూ వున్న నాల్గు రోజులూ నల్గురితోనూ మంచిగా వుంటే, పోయినప్పుడు నల్గురూ సాయపడ్తారు " అన్నాడొక బంధువు.

అర్హతలు

బొటనవేలు
బూకరింపు
బుర్రమీసం
ఖాళీ హస్తం
కాళ్ళు పట్టుడలి
ఊద్దు తన్నుడం
పై అర్హతలుంటే
మా దేశంలో జరిగే ఎన్నికల్లో
నిలబడొచ్చు!

—మోదు రాజేశ్వరరావు (కుసుమ)

జలగ

"మీ నాన్న చేసే పనులు అయన మొహం మీద అన్లేక కొందరు వెనకాతలే తిట్టుకొనేవారు.. ఇప్పుడు బాహాటంగా తిట్టుకుంటున్నారు.." అన్నాడొక ఆసామి

జలగశాస్త్రిని వరండా మీదకు చేర్చేరు

జలగశాస్త్రి గదిలో మంచం కింద ఓ కవరు పడి వుంది ఆ కవరును రామం భార్య చూసింది భర్త చేతికిచ్చింది

ఏంవండీ. వీలునామా రాసేరా?" ఆత్రంగా అడిగింది రామం భార్య

రామం కవరు విప్పేడు అందులో ఓ కాగితం, కొన్ని వంద రూపాయల నోట్లు ఇంకా చిల్లర నోట్లు వున్నాయ్ రామం ఉత్తరం చదివేడు

"ఏంవిటండీ కాగితం " అంది రామం భార్య

రామం బయటకు వెళ్ళి తమ్ముళ్ళను, తల్లిని, మరదళ్ళను పిల్చి ఉత్తరం చదవసాగేడు అంతా వినసాగేరు

అబ్బాయిలూ!

నా వృత్తి మీద నాకు ప్రేమ, నమ్మకం వుంది నేను వృత్తిలో కరుగ్గా కర్కశంగా వుండేవాడిని అలాగే బధువులకు, మా వృత్తి వాళ్ళకు చెడ్డ అయ్యేను వాళ్ళకే కాదు- మీకు, మీ అమ్మకు చెడ్డ అయ్యేను నేను చచ్చేక నన్ను సాగనంపడానికి కర్మ చేయిండానికి ఎవరూ అంత సులువుగా రారు నా 'కర్మకు' మీరు డబ్బు ఖర్చు చేయరు మీ అర్హన మీది అందుకే యీ కవర్లో నా కర్మకాండ కోసం డబ్బు వుంచుతున్నా యిందులో ఏమైనా మిగుల్తే. ఆ రోజు తిండి లేని వాళ్ళకు దానం చేయండి

—మీనాన్న

"ఒరే మూర్తి ఆ డబ్బు తీస్కుని వేగంగా యాజులు దగ్గరకెళ్ళి మనుమ్యలను- సామానుల్తో వేగంగా రమ్మను మీ నాన్నను సాగనంపాలి " ఏడుస్తూ అది సౌభాగ్యం కాదు కాదు దౌర్భాగ్యం


ఫాల్గుణి జోతి

హత్యకి దారితీసిన ఆట !

తిరుపత్తూరు చెందిన 24 ఏళ్ల హరికృష్ణన్, 27 ఏళ్ల పురుషోత్తమన్, ఆతని తమ్ముడు 24 ఏళ్ల కులోత్తుంగన్, 23 ఏళ్ల శేఖర్ అనే నలుగురూ ఒక ఆట ఆడారట ఆ ఆటలో పోట్లాట వచ్చి ఒకళ్లనొకళ్ళు తిట్టుకుని, ముగ్గురో జతగాజేరి హరికృష్ణన్ మీదే తప్పంతా మోపి అతన్ని తన్నబోతే అతను తప్పించుకు పారిపోయాడట ఆ మర్నాడు ప్లే గ్రౌండులో కనబడేసరి కాముగ్గురూ అతన్ని కర్రలతోనూ, ముష్టి ఘాతాలతోనూ కొట్టి చంపేశారట

పాడుపడ్డ ఇంట్లో స్త్రీ అస్తి పంజరం!

కడప జిల్లా రాయచోటిలో బాలాంజి అనే వో సంపన్నుడు మూడేళ్ల క్రితం ఆ వూరొదిలి పోయిన్నాటి నుంచి ఆతడి యిల్లు అంటేవాడూ, ముట్టేవాడూ లేక అలాగే తాళం తాళం లాగానే వుందట మొన్న 18వ తేదీన రాత్రి దొంగలు ఆ యిల్లు తాళం పగలేశారట పొద్దున్ని తలుపులు తీసున్న ఆ యింటిని చూసి యిరుగు పొరుగు లాశ్చర్యపడి, లోపలకు వెళ్లారట బూజుతో, దుమ్ముతో దుర్గంధాలతో నిండిన ఆ యింట్లోని వో మంచం మీది శిధిలావస్థలో నున్న పరుపు మీద పడుకున్న పోజులో ఒక



అస్థిపంజరం వున్నదట దాని మెడలో మంగళ సూత్రాలూ, చేతికి బంగారు, గాజు గాజులూ, కాళ్లకు పట్టాలు, మట్టిలూ వున్నా యట ఆరేళ్ల క్రితం ఆ బాలాంజిగారి భార్య చనిపోయి నాటి నుంచి ఆయన చిల్లర తిరుగు ళ్లారంభించాడట అనక శంకరమ్మ అనే వో వివా హితతో సంబంధం పెట్టుకున్నాడట ఇది తెలిసిన ఆ శంకరమ్మ మొగుడామెను వదిలేశాడట దాంతో ఆమె అతనితో కాపురమే పెట్టేసిందట అన క్కొన్నాళ్లకు ఆ యిల్లు తాళం పడ్డదట, బహుశా ప్రేమికు లిద్దరూ ఏ వూరో చెక్కేసుంటారని వూరు జన మనుకున్నారట ఇప్పుడీ అస్తి పంజరం ఒహవేళా శంకరమ్మదా అని పోలీసు అని పోలీసు అనుమానిస్తోందట

భర్త పోరు పడలేక ఆత్మహత్య!

గోదావరి ఖనికి చెందిన 25 ఏళ్ల విజయ అనే ఆమెను ఆమె భర్త అప్పుడప్పుడు చితక బాదుతుండే వాడట ఒక రోజు పిల్లల విషయంలో అతడామెను బాది, నిద్ర కుపక్రమించి, అంత పనీ చేశాడట మధ్య రాత్రిలో పిల్లాడి ఏడుపుకు మేలకువవచ్చి, 'ఎక్కడ చచ్చావే పిల్లాడేడుస్తున్నాడు చూడు' అని అతడు గావు కేకలేశాడట ఆమె ఆ గావుకేకలు వినబడని స్థితిలో యింటి దూలానికి నిర్జీవంగా వ్రేలాడుతూ వుందట

ఆస్తి కోసం తండ్రిని హత్య చేసిన కొడుకు !

మెహబూబాబాదు తాలూకా చిన్న గూడూరుకు చెందిన సోమయ్య అనే ఒకతను ఆస్థి కోసం తన అయ్యను పీక నులిపి చంపేశాడట చంపాక అతను తన భార్య జగదంబతో కలసి శవాన్ని పొలంలోని వో బావిలో పడేశాడట శవం తేలాక పోలీసు కలుగజేసుకుని, "ముందు ఆత్మ హత్యయో, ప్రమాదమేమోనని అనుకున్నా, అనక కూపీలు లాగి చూస్తే ఆ సోమయ్య భార్యా సమేతంగా పరారీలో వున్నాడట ఇంతకూ ఆస్థి కోసమీ హత్య చేశాడట!

శవం ఆడా? మగా?

హైదరాబాదు కవాడిగూడా ప్రాంతంలో పుట్‌పాత్ మీద 68 ఏళ్ల వృద్ధుని శవం నవంబరు 12వ తేదీన పోలీసులు కనుగొన్నారట ఈ విషయం పోలీసుల వద్ద నుంచి ప్రెస్‌కు (వార్తా పత్రికలకు) రోడ్డుమీద 65 ఏళ్ల వృద్ధురాలి శవం అనీ శవం వంటి మీద తెల్లని షర్టు, కాఫీరంగు ప్యాంటూ వున్నాయని 172 సెంటీమీటర్ల పొడవుంది శవమనీ రిపోర్టు వెళ్లిందట ఒహవేళ చనిపోయింది పారెన్ మహిళయా అని కొందరు పోలీస్‌కు పోనుచేసి అడిగితే ఎబ్బె అది మా పోలీసు కానిస్టేబులు వెంకయ్య శవం– అన్నారట దాంతో వెర్రెత్తినట్టయిన ప్రెస్ నేరుగా యీ విషయాన్ని చూసి ముక్కున వేలేసుకున్నారట

వింత తీర్పు!


టిహరాన్‌కు చెందిన వో వ్యక్తి తన భార్యను గృహ బహిష్కరణ గావించి, అంతతో వూరుకోక ఆమెను వూరి చివరి ఎడారిలోకి తీసుకు వెళ్లి వో కత్తితో ఆమె కళ్ళు పెకలించేశాడట ఈ కేసు ఇస్లామిక్ కోర్టులో విచారించి, న్యాయమూర్తి తీర్పు యిచ్చారట ఆ తీర్పు ప్రకారం మద్యమ్ జువారి అనే ఆ యిల్లాలు తన భర్త రెండు కళ్ళూ తానూ పీకెయ్యొచ్చునట కళ్ళు పీకడానికి కావల్సిన ఆయుధం ఏదైనా ఆమె తన యిష్టానికి ఎన్నుకోవచ్చునని కూడా న్యాయమూర్తి తీర్పులో చెప్పారుట అంతేగాక యీ తీర్పు శిక్ష అమలు టిలివిజనుల్లో కూడా చూపవచ్చునని అభిప్రాయపడ్డారట

అత్యాచారానికి గురైన అబల ఆత్మహత్య!

నిజామాబాదు యానాంపల్లికి చెందిన లక్ష్మిబాయి అనే 17 ఏళ్ల వివాహితను అదే వూరికి చెందిన గంగాదర్ గౌడ్ అనే వ్యక్తి బలాత్కరించి అనుభవించాడట తత్ఫలితంగా ఆమె ఆత్మార్పణ చేసుకుందట

ఫైన్ కట్టిన మహారాణి!


స్పెయిన్ మహారాణి సోఫియా మల్లోర్కా దీవికి ఉల్లాస ప్రయాణంగా వెళ్లి, అక్కడ ప్రకృతిని చూస్తూ సంబర పడిపోతూ తన కారును 90 కిలో-



మీటర్ల వేగంతో పోనిచ్చేసరికక్కడ పోలీసులు రూలు ప్రకారం మీరు 55 కిలో మీటర్లకన్నా వేగంగా కారు నడిపారు గనుక మీరు శిక్షార్హులు అని మర్యాదగా ఫైను వేశారట– వెరీఫైన్

మొట్ట మొదటి భూగర్భ రైలు మార్గం!

భారత దేశంలో మొట్ట మొదటి భూగర్భ రైలు మార్గం కలకత్తాలో వేశారట 420 కోట్ల రూపాయల ఖర్చుతో యిప్పటికి యీ రైలు మార్గం సగానికి పూర్తయిందట ఈ రైలు మార్గం 17 కిలో మీటర్లట డమ్ డమ్ నుంచి టాలీగంజ్ స్టేషనుకు ఈ మార్గం ఈ మార్గంలో రోజుకు లక్షా యిరవై వేల మంది ప్రయాణం చేస్తున్నారట ఈ మార్గ మధ్యమింకా సంపూర్ణమవడానికి 1987వ సంవత్సరాంతం అవుతుందట □



జి. బి. ఎమ్. – రేపల్లె

నా కుమార్తె వయస్సు 30 సం లు వివాహమై పదేళ్ళు అయినది వివాహమైన మరు సంవత్సరములోనే గర్భం వచ్చినది తొమ్మిదవ మాసములో నా భార్య ఆముదం త్రాగించగా విరోచనములై పిండము కదిలి ప్రేగులోనికి ప్రవేశించటంతో 20 మాసముల వరకూ ప్రసవించలేదు పిండము గర్భంలో ఎదగనూ లేదు ఈ లోపు ఎన్నో హాస్పటల్స్‌లో చూపించినా ఆపరేషన్ చేసి లోపల పిండాన్ని తీయాలన్నారు ఆపరేషన్ అంటే భయముతో ఈ ఆపరేషన్ చేయించలేదు ఒక రోజు విపరీతముగా ఫైల అయి చాలా బాధ పడుతున్న సమయాన హాస్పిటల్‌లో చేర్చాము చివరకు మేజర్ ఆపరేషన్ చేసి పిండాన్ని తీసివేసినారు నెల నెల బహిష్టు వస్తున్నది ఇటీవల చిన్న ఆపరేషన్ చేయించినాము మరల గర్భం రాలేదు

★ మీరు మీ అమ్మాయిని నిపుణులైన లేడీ డాక్టర్ల వద్దకు తీసుకువెళ్ళి చూపించండి వారు పరీక్షించి లోపం ఏమిటో కనిపెట్టి తగిన చికిత్సా విధానం (వీలు ఉంటే!) తెలియ చేస్తారు

సిహెచ్. ఎన్. ఆర్. – సత్తెనపల్లి

హెయిర్ డ్రెసెస్ విధానంలో తల వెంట్రుకలను వేడి చేయుట, క్లిప్పులు బిగించుటవలన మెదడు, వెంట్రుకలు మొదలైనవి ఏమైనా దెబ్బ తింటాయా?

★ వెంట్రుకలకు ప్రమాదమేమీ లేదుగాని, తలనెప్పి మొదలయినవి వచ్చే అవకాశం ఉంటుంది

ఎ. కె. ఆర్. – బొందమందు

నా కుమార్తె వయస్సు 22 సంవత్సరములు గత 6 నెలలుగా ఆమె ప్రవర్తన విచిత్రముగా వున్నది వారమునకు, 2, 3సార్లు పిచ్చిగా కేకలు వెయ్యటమూ తనను ఎవ్వరో పీక నొక్కుతున్నట్లుగా వున్నదని చెప్పుచున్నది ఒకొక్కసారి నేను దేముడను నన్ను ఎవ్వరూ ఏమీ అనవద్దు అని ఏడుస్తూ చెప్పుచున్నది

★ మీరు వెంటనే సైకియాట్రిస్టులను కలవటం అవసరం కొన్నాళ్లపాటు మందులు వాడితే పరిస్థితి మెరుగవుతుంది □

హిప్నాటిజం వల్ల వంచన చేయగలరా?

'హిప్నాటిజం- వింతలు' అనే శీర్షిక క్రింద ఆంధ్ర సచిత్ర వారపత్రిక హిప్నో రవి శంకర్‌గారి వ్యాసం ప్రచురించింది

సెన్సేషన్‌కోసం, సర్క్యులేషన్ పెరగడంకోసం కొన్ని పాశ్చాత్య పత్రికలు ఇటువంటి వింతలను విద్భూరంగా ప్రచురిస్తాయి ఇందులో నిజానిజాలు తెలుసుకునే ఓపిక, తీరిక వాటికుండవు మిర్చీ, మసాలా కావాలి గానీ చేదు నిజం ఎవరికి కావాలి?

హిప్నాటిజం వల్ల రేప్ చేయబడిన ఆడపిల్ల 'కథ'ను ఒకపత్రిక ప్రచురించింది

ఆ పిల్లకో మొగాడు కావాలి కానీ కావాలని ప్రపంచానికి తెలియదు తన కోరిక తీరాలి కానీ ప్రపంచం తనను అమాయకురాలు అని నమ్మాలి

హిప్నాటిజం యొక్క ప్రాధమిక సత్యాలు కూడా తెలియని ఒక కుర్ర హిప్నటిస్టు ఆ పిల్లను హిప్నటైజ్ చేసి అనుభవించాలనుకున్నాడు ఆ పిల్లను హిప్నటైజ్ చేశా ననుకున్నాడు ఆ పిల్ల హిప్నాసిస్‌లోకి వెళ్ళినట్లు నటించింది తను కోరిన అనుభవాన్ని పొందింది ఇది బయటకు పొక్కింది

"హిప్నాసిస్ ద్వారా ఆడపిల్ల రేప్ చేయబడింది" అని పత్రికలు పతాక శీర్షికల్లో ఈ అసత్యాన్ని సత్యంగా ప్రచురణ చేస్తారు

నిజంగా ఏం జరిగిందో ఆ పిల్లకు తెలుసు కానీ ప్రపంచానికి ఆ పిల్ల హిప్నాటిజం ద్వారా రేప్ చేయబడిందని తెలిసింది

హిప్నాసిస్ అంటే స్పృహ తప్పి పోవడం కాదు మూర్ఛ రోగం కాదు హిప్నాటిస్‌లో వున్న వారికి కన్నులు మూత పడివున్నా మిగిలిన ఇంద్రియాలు చురుగ్గా పని చేస్తాయి వాటితోపాటు మనస్సు కూడా చురుకుతనం పొందుతుంది.హిప్నాసిస్‌లో వున్న ఆడపిల్ల హిప్నటిస్టు యొక్క సంకల్పాన్ని సులువుగా కనిపెట్ట గలదు అప్పుడు ఆమె హిప్నాసిస్‌లోంచి బయటకు వచ్చేస్తుంది మళ్ళీ అతడు ఎంత ప్రయత్నించినా ఆమె హిప్నాసిలోకి వెళ్ళదు

మన ఆత్మ గౌరవానికి, ఆర్ధిక ప్రయోజనాలకు విరుద్ధంగా హిప్నాటిస్టు మనచేత ఏమీ చేయించ లేడు

ఇప్పుడు ప్రముఖ పాశ్చాత్య పత్రిక ప్రచురించిన రెండవ కథ ఏమిటో చూద్దాం

ఒక హిప్నటిస్టు ఒక ప్రముఖ ప్లీడర్ను హిప్నటైజ్ చేశాడు స్పృహ పోగొట్టేడు హిప్నాసిస్‌లో వున్న ఆ ప్లీడరు తనకు తెలియకుండా హిప్నటిస్టు చెప్పినట్లు సంతకాలు పెట్టేడు వీటి ఆధారంగా ఒక వ్యాపారస్థుడు హిప్నటిస్టుకు కొన్ని లక్షలు ఇచ్చాడు ఇదీ ఆ కథ

హిప్నాటిస్టులో వున్న వ్యక్తి యొక్క మనస్సు చురుగ్గా పని చేస్తుంది హిప్నటిస్టు ఏదైనా పని చెయ్యమని సూచిస్తే తన ఇష్ట ప్రకారమే చేస్తుంది గాని అయిష్టమైనది ఎప్పటికీ చేయదు స్పృహలో వున్నప్పుడు ప్లీడర్ని సంతకం పెట్టమంటే పెట్టడు హిప్నాసిస్‌లో వున్నప్పుడు చచ్చినా పెట్టడు హిప్నసిస్ లోంచి బయటకు వచ్చేస్తాడు

దీన్ని బట్టి ఏమి ఋజువవుతూంది? ప్లీడరు సంతకం పెట్టడానికి కారణం హిప్నాసిస్ కాదు హిప్నాసిస్ అని ప్లీడరు చెబితే అలా చెప్పడానికి ఆయన అవసరాలు ఆయన కుంటాయి రేప్ చేయబడ్డ పిల్లలా

ప్రముఖ పాశ్చాత్య పత్రిక ప్రచురించిన మూడవ కథ అక్షరాలా కథేనని దాని మొహం మీద తెలిసి పోతూంది

ఒక అమ్మాయికి డబ్బు కావాలి ఒక డబ్బున్న వాడి దగ్గరకు వెళ్ళింది నాలుగు కబుర్లు చెప్పింది వాడు హిప్నటైజ్ అయిపోయాడు స్పృహ తప్పి పోయాడు మేల్కొని చూసుకునేటప్పటికి డబ్బు పోయింది అమ్మాయి మాయమై పోయింది–ఇదీ కథ

నాపర్యవేక్షణలో సుమారు అయిదు వేల మందికి పైగా హిప్నాసిస్‌లోకి వెళ్ళారు వీరిని హిప్నాసిస్‌లోకి పంపే ముందు హిప్నాసిస్ అంటే ఏటో వారికి తెలియ చెప్పాలి వారు సహకరించాలి అప్పుడు మాత్రమే వారిని హిప్నాసిస్‌లోకి పంపడం సాధ్యమవుతుంది వారికి తెలియకుండా వారిని హిప్నాస్‌లోకి పంపడం అసాధ్యం

ఇంతకీ ఆ డబ్బున్నవాడు డబ్బు ఎలా పోగొట్టుకున్నాడో అర్ధమయిందా? హిప్నాటిజం వల్లకాదు ఆడదాన్ని చూస్తే వచ్చే మైకంవల్ల, ఈ మైకం వదలగానే కళ్ళు తెరచుకున్నాయి డబ్బు పోయిందని తెలుసుకున్నాడు నిజం ఒప్పుకోలేక ఆ పిల్ల తనను హిప్నటైజ్ చేసిందని ప్రపంచానికి తెలియ చెప్పుకున్నాడు

తాము చేసే తప్పుడు పనులకు సమాధానం చెప్పుకోలేక తమ తప్పుల్ని హిప్నాటిజం మీదకు తోసివేసి తాము తప్పించుకోవాలనుకునేవారు చెప్పే ఈ కథలే హిప్నాటిజాన్ని ప్రపంచానికి దూరంగా చేస్తున్నాయి

హిప్నాటిజంవల్ల నెప్పి తగ్గించవచ్చు నెప్పి లేకుండా పళ్ళు పీకవచ్చు హిప్నాటిజంవల్ల బాధ లేకుండా సుఖ ప్రసవం కలిగించవచ్చు లావుపాటివాళ్ళు సన్న బడవచ్చు ఎండిపోయిన వారు నునుపెక్కవచ్చు బాడీ బిల్డర్సు యొక్క చాతీ కండరాలు కావలసిన సైజుకు పెంచవచ్చు


హిప్నాటిజం అంటే తెలియని వారికి ఇవి అద్భుతంగా కనబడతాయి అనుభవంలోకి వచ్చిన వారికి అత్యంత సామాన్యంగా కనబడతాయి

ఈ విషయాలు నిజమని శతాబ్ది క్రిందటే ఋజువు చేయబడింది కానీ కారణాంతరాలవల్ల ఇవి బహుళ ప్రచారంలోకి రానివ్వ బడలేదు

దీనికి ముఖ్య కారణం హిప్నాటిజం వ్యాపార ప్రదర్శకులు

ప్రతీ మనిషిలోను అత్యద్భుతమైన శక్తి దాగి వుంటుందని హిప్నాటిజం బోధిస్తుంది నేను గొప్పవాడిని నేను చెప్పినట్లు వీరందరూ పిచ్చి గంతులు వేస్తారు అని స్టేజ్ హిప్నటిస్టు గొప్పలు చెప్పుకుంటాడు ఈ గంతులు వేయడానికి భయపడి ప్రేక్షకులు హిప్నాటిజానికి దూరంగా పారి పోతున్నారు

–డాక్టర్ వాసు □



సీరియల్

ఒకమ్మ కథ - అన్నపూర్ణ

(గత సంచిక తరువాయి)

41

సంవత్సరాలు గడిచి పోతున్నాయి

ఒక రోజు ఉదయం, 'అమ్మా, అమృతమ్మా' చూడండి నా బిడ్డ అంటూ పరుగు పరుగున వచ్చింది రత్తాలు

పెళ్ళైన రెండు సంవత్సరాలకు రత్తాలు మొగుడు నానయ్య ఎవరికీ చెప్పకుండా ఎటో వెళ్ళిపోయాడు 'నా' అన్నవాళ్ళు ఎవరూ లేని రత్తాలు నాలుగిళ్ళల్లో పని పాటలు చూసుకొంటూ, కడుపున పుట్టిన బిడ్డ కోసం బ్రతుకుతోంది అప్పట్నుంచీ ఆమె దయనీయ గాథ విన్న అమృత జాలిపడి తమకు తోడుగా కూడా ఉంటుందని రామదాసుగారి దగ్గర అనుమతి తీసుకొని – ఆ తోటలోనే వేరే పాక వేయించి ఆశ్రయం కల్పించింది ఏడాది క్రితం రత్తాలు అందుకు ఎంతో కృతజ్ఞత కనబరుస్తూ అక్కడే ఉంటోంది కొంత కాలంగా

రత్తాలు కొడుక్కు ఇప్పుడు మూడేళ్ళు వాడు బొద్దుగా అందంగా ఉంటాడు 'నీ కొడుకు ముఖంలో మంచి కళ ఉంది వీడు ఎంతో ప్రయోజకుడు ఔతాడు నీ కష్టాలు తీరిపోతయ్‌లే రత్తాలూ' అంటూంటుంది అమృత అప్పుడప్పుడు ఓదార్పుగా అలాంటి రత్తాలు కొడుక్కు అకస్మాత్తుగా మైకం ముంచుకు వచ్చింది ఆ ఉదయం దాంతో లబో దిబో అంటూ అమృత దగ్గిరికి పరుగెత్తుకొచ్చింది బిడ్డని తీసుకొని

రత్తాలు పిలిచిన సమయంలో అమృత దైవ ప్రార్థనలో ఉంది ఎంతో ఏకాగ్రతలో ఉన్నా రత్తాలు ఆర్తనాదానికి తెలివి వచ్చేసింది అమృతకు వెంటనే లేచి ఇవతలికి వచ్చి. 'ఏమైంది రత్తాలూ' ఏమిటి అలా కేకలు పెడుతున్నావ్? అని అడిగింది

చూడండమ్మా నా బిడ్డ! వీడి ముఖంలో కళ ఉందన్నారు గొప్పవాడౌతా డన్నారు ! మీ రెప్పుడూ దేవుడి పూజలు చేస్తూనే ఉంటారు కల్లా కపటం ఎరుగని మీరు ఏమాటంటే అది జరిగి తీరుతుందని నేను సంబర పడపడిపోయేదాన్ని నా బిడ్డ భవిషత్తు తలుచుకొని మీరు దీవించటమంటే నా బిడ్డకు రోజులు తీరిపోయినయ్యనేనా అమ్మా, అర్థం? – బాధలో ఉన్న రత్తాలు అర్థం పర్థం లేకుండా మాట్లాడ సాగింది. అచేతనంగా తన భుజం మీద వాలి ఉన్న తన బిడ్డను చూపిస్తూ ఐనా అమృత శాంతమే వహించింది పైగా.

రత్తాలూ! ఆవేశపడకు నీ కొడుకును గురించిన ఆందోళన నీకు అనవసరం వీణ్ణి వెంటనే డాక్టరు దగ్గిరికి తీసుకువెళ్ళి మంచి వైద్యం చేయించు నేను లోగడా అన్నాను ఇప్పుడూ అంటున్నాను నీ కొడుకు యోగ్యుడౌతాడు వాడికి ఉజ్జ్వల భవిష్యత్తు ఉంది అని చర చర లోపలికి వెళ్ళి తెచ్చి రెండు వంద రూపాయల కాగితాలను రత్తాలుకు ఇచ్చి పంపింది

ఆలస్యం చేయకుండానే తన బిడ్డను డాక్టరు దగ్గిరికి తీసుకు వెళ్ళింది రత్తాలు సరైన వైద్య సదుపాయం లభించి, అవసరమైన మందులు వాడటంతో ఆమె కొడుకు రంగడికి కొద్ది గంటల వ్యవధిలోనే స్పృహ వచ్చింది బ్రతికాడు ఆ సంతోషంమీద మా అమ్మ అమృతమ్మ వాక్కు వేదవాక్కు' అంటూ ఊళ్ళో ఎంతో ప్రచారం చేసింది అది అమృతకు తెలియనే తెలియదు

ఏది – ఎప్పుడు – ఎందుకు జరుగుతుందో ఎవరూ చెప్పలేరు అమృత కూడా మామూలు మనిషే కనుక ఫలానది ఫలానందుకు జరుగుతోందని ఆమెకూ తెలియదు ఆ అమాయకత్వంతోనే ఒక రోజు ఉదయం తనకు గత రాత్రి వచ్చిన కలను బయట పెట్టింది 'రత్తాలు భర్త నానయ్య ఇంటినుంచీ వెళ్ళిపోయాక మిలిటరీలో చేరినట్లు, యుద్ధం ఐపోయింది కనుక తిరిగి ఆతడు భార్యా బిడ్డల్ని వెతుక్కొంటూ స్వగ్రామం చేరుకోబోతున్నట్లూ కల వచ్చింది అమృతకు వ్యక్తిగతంగా ఉన్న జాలి అభిమానాలచేత ఆ కలను గురించి రత్తాలుకు చెప్పేసింది మాట వరసకు

ఏమిటమ్మా మీ రనేది! మా ఆయన ఇంటినుంచీ వెళ్ళి మిలటరీలో చేరిపోయాడా! యుద్ధం ఆగిపోయింది కనుక ఇక నా దగ్గిరికి వచ్చేస్తున్నాడా! ఇదే నిజమైతే అంతకుమించి నాకు కావలసింది ఏముంది? రోజూ మీకు పాద పూజ చేసుకుంటాను అంది రత్తాలు ఒక విధమైన తన్మయత్వంతో /

రాత్రి నాకు వచ్చిన కలను గురించి చెప్పానే గాని – అలా జరిగి తీరుతుందని నేను నొక్కి వక్కాణించటం లేదు రత్తాలూ! మీ ఆయన తిరిగి వచ్చి నీ బ్రతుక్కు ఒక అర్థ మంటూ ఏర్పడితే నేనూ సంతోషిస్తాను సాటి మనిషిగా అంతేగాని పూజల్లు పునస్కారాలు నాకు చేస్తానని మాత్రం అనకు అంది అమృత

మీరు అందరిలాంటి వాళ్ళు కాదు అమృతమ్మా! మీ నోటి వాక్కు మంచిది అంత జబ్బు చేసి కూడా నా బిడ్డడు బ్రతికాడంటే అది మీ మాట చలవే అట్లాగే మీకు ఇప్పుడు కల వచ్చిందంటే – అదంతా నిజమైపోయినట్లే!

కొన్ని కొన్ని నమ్మకాలకు అర్థమే ఉండదు సరే రత్తాలూ, నీ ఇష్ట ప్రకారమే భావించుకో అనేసి ఊరుకొంది అమృత

జరిగిన కథ–15 : అమృతవీరేన్ లకు ఒకరిపైఒకరికి సదభిప్రాయం ఏర్పడంతో భీమసేనరావు ఉడుకున పడతాడు. హైమను చేరదీస్తుంది అమృత. ఆనంద్ అమృతను కలిసాడు. నవీన్ అమృతను పెళ్ళి చేసుకొంటానంటే ఆమె నిరాకరిస్తుంది. ఆనంద్ దగ్గరకు హైదరాబాదు వచ్చేసింది అమృత. అక్కడ నుంచి రామదాసు మనవలు నవీన్, ప్రవీణలకు అయాగా కొండపాడు వెళుతుంది. అక్కడ తన తండ్రిని కలుసుకొంటుంది. మధు తండ్రి ఆస్తిలో సమ వాటా అమృతకు పంచుతాడు.

ఆదేం చిత్రమోగాని అమృత తన కలను గురించి చెప్పిన మూడో నాటికల్లా నానయ్య ఇంటికి వచ్చేశాడు అతడు మిలటరీలో చేరింది, యుద్ధం అయిపోయి తిరిగి వచ్చిందీ అంతా యదార్థమే రత్తాలు ఆనందానికి పట్ట పగ్గాలు లేవు

ఇక ఊళ్ళో అందరికీ ఆ అబ్బురం గురించి ఎంతో ఘనంగా చెప్పింది రత్తాలు. 'మా అమృతమ్మ మామూలు మనిషి కాదు. అవతారమూర్తి! ఆ అమ్మ ఏం చెబితే అది జరిగి తీరుతుందంటే నమ్మండి! నాకు ఇప్పటికి రెండు దాఖలాలు కనిపించాయి ఒకటి – నా కొడుక్కు అంత జబ్బు చేసిన తర్వాత కూడా వాడికేం ఫరవాలేదు బ్రతుకుతాడని ధైర్యం చెప్పింది అట్లాగే బ్రతికాడు నా బిడ్డ! రెండోది మా ఆయన మిలటరీలో చేరాడనీ, యుద్ధం ఐ పోయింది, తొందరలో నే ఇంటికి వచ్చేస్తాడు అని చెప్పింది – అచ్చు అంతే జరిగింది!'' అంటూ యదార్థాన్ని కళ్ళారా చూస్తున్న ఆ గ్రామ ప్రజలకు రత్తాలు మాటలమీద గురి కుదిరి, అమృత నోటి మాట మీద ఒక విధమైన నమ్మకం ఏర్పడి పోయింది

తన పట్ల రత్తాలు ఊళ్ళో అలా ప్రచారం చేస్తోందని తెలిసిన రోజున తొందరపడి తను ఆమె కొడుకును గురించి ఆశావహంగా మాట్లాడటం, వచ్చిన కలను బయట పెట్టటం ఎంత పొరబాటో అర్థమైంది అమృతకు ఇలా ఎందుకు ప్రవర్తించానాని ఎంతో పరితాపం కూడా చెందింది ఆమె 'ఏమిటి భగవాన్ నన్ను సంకట స్థితిలో పెడుతున్నావ్? అంటూ దైవం ముందు మొర పెట్టుకుంది కూడా

42

పాడి పంటలకు, భోగ భాగ్యాలకే కాదు, అజ్ఞానానికీ, నిరక్షరాస్యతానికీ, మూఢ నమ్మకాలకూ కూడా నిలయాలే మన గ్రామ సీమలు ఇప్పుడిప్పుడే కొన్ని కొన్ని గ్రామసీమల్లో జ్ఞానరేఖలు ఉదయిస్తున్నాయి నిరక్షరాస్యత తగ్గటం కూడా మొదలు పెట్టింది గతంలో తమ మూఢనమ్మకాలకు అర్థం లేదని తెలుసుకుంటున్నారు ఐతే కొండపాడు మారు మూల ఉన్న కుగ్రామం అవటం మూలాన ఆ ఊళ్ళోని ప్రజల్లో ఇంకా వెనుకటి వాసనలు పోలేదు ఆ కారణంగానే అమృతమీద నమ్మకంగా రత్తాలు చేసిన ప్రచారం వాళ్ల మనసుల మీద బాగా పని చేసింది అడపా దడపా కొందరు అమృత దగ్గరికి వెళ్లి తమ తమ సమస్యలను చెప్పి పరిష్కార మార్గాలు అడగటం మొదలు పెట్టారు

వాళ్ల సమస్యలు చిత్ర విచిత్రంగాను, పూర్తిగా అజ్ఞానంతోనూ కూడుకొని ఉండటాన్ని గమనించింది అమృత

ఒకడు వచ్చి అడుగుతాడు 'మా అబ్బాయికి ఏడో ఏడు వచ్చింది కాని, ఇంతవరకు ఒక్క అక్షరమ్ముక్క కూడా రాలేదండీ వీడికి చదువు అబ్బే యోగం ఉందంటారా? అని– కొడుకును చూపిస్తూ

నీ కొడుకును స్కూల్లో చేర్పించావా?

చేర్పిద్దామనుకున్నాను గానీండమ్మా నాకు చదువు వద్దు అంటున్నాడు గొడ్డు గోద కాచుకు వస్తానని ఉబలాట పడుతున్నాడు నాలాగే వీడూ ఓ ఇంట్లో పాలేరు వాడిగా బ్రతకటం నాకిష్టంలేదు నా బిడ్డ చదువుకొని గొప్పవాడు కావాలి తల్లీ, అది నా ఆశ

ఆశ ఉండగానే సరిపోదు బాబూ, అనుకున్నదాన్ని ఆచరణలో పెట్టాలి నీకొడుకు మనసు చదువు మీదకు మళ్లటం లేదంటే అది అతడు పుట్టి పెరిగిన



వాతావరణం ఐనా ప్రయత్నిస్తే సాధ్యం కానిది లేదు ఇప్పటికైనా నీవు గట్టిగా శ్రద్ధ తీసుకుని రోజా బడికి పంపే ఏర్పాటు చేస్తే వీడికి బాగా చదువు వస్తుంది నీకృషిలో లోపం/జరిగితే నేను చెప్పలేను

మీరు చెప్పారుగా! ఇక రోజా వీణ్ని ఎత్తుకొని వెళ్లైనా సరే బడిలో దిగ విడిచి వస్తాను నా బిడ్డకు చదువు వస్తుందని మీ నోటి వెంట వచ్చింది నాకు అంతే చాలు అమ్మా'– కృతజ్ఞతా పూర్వకంగా చూసి కొడుకును తీసుకుని వెళ్లిపోయాడు అతడు

తర్వాత రోజు ఒక ఆడ మనిషి వచ్చింది ఎనిమిదేళ్ల వరకూ ఉంటయ్, ఒక ఆడపిల్లను వెంట బెట్టుకొని ఆ పిల్ల చూపులు, చేష్టలు మామవాతావరణంవాలుగా ఉండక పోవటాన్ని గమనించింది అమృత

అమ్మగారూ! మొన్న మా అమ్మాయి బొప్పాయికాయలు కోయటానికి గోడ ఎక్కి కాలుజారి క్రింద పడిందండి ఒక్క గాయమూ తగల్లేదు కానీ, అప్పట్నుంచి దాని ప్రవర్తనే మారిపోయింది ఎవరు పిలిచినా ఉలకదు పలకదు పిచ్చిగా చూస్తుంది ఒక్కోసారి అరుస్తుంది దీన్ని ఏ గాలో పట్టిందని క్రింద పడ్డ రోజు రాత్రే మంత్రం వేయించి కట్టించాను ఐనా ప్రయోజనం కలుగలేదు ఇక నీవే శరణ్యమమ్మా మాకు ఏ మంత్రం వేస్తావో – నా బిడ్డను తిరిగి మామూలు మనిషిని చెయ్యి అంటూ తన గోడు వినిపించి ఒకటే ప్రాధేయ పడింది ఆ తల్లి అందుకు నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు అమృతకు

మీ అమ్మాయి గోడ మీంచి క్రిందపడగానే డాక్టరు దగ్గరికి తీసుకు వెళ్లావా?

లేదండమ్మా అసలు ఒక్క దెబ్బన్నా కనిపిస్తేగా దాని ఒంటి మీద?"

"అదేనమ్మా నీ పొరపాటు కొన్ని దెబ్బలు పైకి కనిపించవు నీ కూతురు గోడమీంచి క్రింద పడటంతో ఆమె మెదడు దెబ్బ తిని ఉంటుంది అందుకే ఈ వెర్రి చూపులు, వెకిలి చేష్టలు అది

తప్పితే గాలీ పట్టలేదు, ధూళీ పట్టలేదు ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా పట్నం తీసుకువెళ్ళి శ్రద్ధగా వైద్యం చేయించు ఖర్చుకు వెనుకాడకు అప్పుడు నీ కూతురు మామూలు మనిషి ఔతుంది అని చెప్పింది అమృత

అలాగే చేసింది ఆ నడి వయస్కురాలు మూడు నెలలు గడిచేసరికి ఆమె కూతురి ఆరోగ్యం కుదుటపడి ఇంటికి తిరిగి వచ్చింది పూర్తిగా పిచ్చిదై పోతుందనుకున్న తన బిడ్డ తిరిగి మామూలు మనిషై పోయిందంటే – అది అమృతమ్మ నోటి వాక్కు చలవే అని ఆ నడి వయస్కురాలు కూడా అమృత గొప్పతనాన్ని మరింత ప్రచారం చేసింది దాంతో ఆమె దగ్గిరికి వచ్చే జనం ఎక్కువయ్యారు

– ఆ పరిస్థితి అమృతను గొప్ప ఇరకాటంలో పెట్టినట్టైంది అందుకే ఆ ఊరు వదిలి ఎటైనా వెళ్ళిపోతే బాగుంటుందేమోనన్న భావన కలిగి – అదే మాట పెద్ద వాడన్న గౌరవంతో రామదాసుగారికి చెప్పింది ఒకరోజు

మానవ సేవే మాధవ సేవ అన్నారమ్మా అమృతా! నీ మాటమీద గురి ఏర్పడిన ప్రజలు, తమ సమస్యలను తాము పరిష్కరించుకోలేని దైన్య స్థితిలో ఉండి నీ దగ్గిరికి వస్తున్నారు వాళ్ళ సమస్యలకు నీకు తోచిన సలహా నువ్వు ఇస్తున్నావ్ ఫలితం మాట ఏమో గానీ నువ్వు చెప్పే పరిష్కార మార్గం వాళ్ళకి నచ్చి ఎంతో ఆత్మ సంతృప్తి పొందుతున్నారు – ఇదీ ఒక విధంగా మానవ సేవే జరుగుతున్నదంతా విధి కృతమే ఐనా – జరిగినంత కాలం ఇలాగే జరిగిపోనీ తండోప తండాలుగా జనం రావటం నీకు కొంత ఇబ్బంది కరంగా ఉండే మాట నిజమే కాదనను ఏదైనా నీ వల్ల ఎదటి వాళ్ళకు ఏమాత్రం మేలు జరిగినా – జీవితం చరితార్థమైపోయినట్లే భావించుకొని ఓపిక పట్టాలమ్మా తప్పదు అడిగావు కాబట్టి నా అభిప్రాయం చెప్పాను తర్వాత నీ ఇష్టం అంటూ

దొడ్డ మనసులు.

చిలక
గోరింక
ఒక జాతివి కాకపోయినా
వాటికి జంట కట్టి
ఆనందిస్తారు ఈ మనుషులు–
రావి చెట్టు
వేప చెట్టు
ఒక జాతికి చెందకపోయినా
వాటికి పెళ్ళి చేసి
సంతోషిస్తారు ఈ మనుషులు–
ఒకే కులం కాదని
ఒకే జాతి కాదని,
ప్రేమికుల్ని
క్రూరంగా విడదీసి
దూరం చేస్తారు ఈ మనుషులే!!!

–భగ్వాన్

ఒక అమ్మ కథ

తన మాట చెప్పారు రామదాసుగారు

దానిపై అమృత ఆలోచనలో పడింది 'నిరాశా జీవులకు వ్యధిత హృదయులకు తన నోటి వాక్కు అంత ఉపశమనం కలిగిస్తోందా? అలా జరిగితే తను నిజంగా ధన్యురాలే రామదాసుగారు చెప్పినట్లు మాధవ సేవ కంటే మానవ సేవే గొప్పది పోనీ జరిగినంత కాలం ఇలాగే జరిగిపోనీ అనుకొని తండ్రితో పాటు ఆ ఊళ్ళోనే ఉండిపోవడానికి నిశ్చయించుకొంది గోవిందయ్యదంతా నిరాసక్తం ఏ సంగతీ పట్టించుకోడు

ఏవో మరికొన్ని దాఖలాలు ప్రజలకు కనిపించటంతో అమృత నోటి వాక్కును గురించి చుట్టు పక్కల గ్రామాలకు, దగ్గరలో ఉన్న పట్టణానికి పాకిపోయింది మొదట అమృతమ్మ అన్నవాళ్ళు రాను రాను 'అమ్మ అమ్మ అని అనటం మొదలుపెట్టారు

జన రద్దీ పెరగటంతో రామదాసుగారు ఆ తోటలోనే ఒక మంటపం కట్టించి అందులో అమృత ఇష్ట దైవం వేణు గోపాల స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు మొదట భక్తుల నుంచీ కానుకలు తీసుకోవటానికి నిరాకరించింది అమృత కానీ వాళ్ళు అందుకు ఒప్పుకోలేదు దీనికీ పరిష్కారాన్ని రామదాసుగారే సూచించారు మంటపంలో స్వామి విగ్రహం దగ్గిర ఒక హుండీ ఏర్పాటు చేయటం – భక్తులు సమర్పించే కానుకలను ధర్మ నిధిగా చేర్చి ఆశ్రమాన్ని అభివృద్ధి చేయటం యుక్తమని చెప్పారు తర్వాత అలా సమకూరిన నిధితోనే సత్రం కట్టించారు సిబ్బందిని ఏర్పాటు చేసి ఆశ్రితులకు ఉచిత వసతి భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు

అలా అలా కొండపాడు అమ్మగా స్థిరపడి పోయింది అమృత

43

అచండీ మూర్తిగారు, జరిగిన కద ఈ జగన్ కనుక నాకు తారస పడకపోతే నా జీవితం మరో విధంగా ఉండేది మా ఇద్దరి మధ్య పరిచయం స్వల్ప కాలమే ఐనా నేనితన్ని అంత సులభంగా మరిచి పోలేను అదీ గాకుండా విజయ – ఆమె జగన్‌మీద అసహ్యంతో అతడికి విడాకులు ఇచ్చి పునర్వివాహం చేసుకున్నది మా ఆనంద్‌నే! చూశారుగా, ఇప్పుడు నన్ను ఇది నీ మరో అవతారమా?' అని ఎగతాళిగా అడుగుతున్నాడు జగన్ నా చరిత్ర 'అసలు ఏమిటో మీరూ తెలుసుకున్నారు మరి నేనెప్పుడైనా లోకాన్ని మోసం చేసిన సందర్భాలున్నయ్యా? నా వల్ల ఎవరైనా నష్టపోయిన ఘట్టాలు కనిపించాయా? అలా అడుగుతున్న అమృత కంఠం రుద్ధమైంది

లేదమ్మా లేదు – హృదయ విదారకమైన ఆమె కద తెలుసుకున్నందువల్ల కావచ్చు – మూర్తి కళ్ళు మాత్రం బాష్ప జలాన్ని ధారాపాతంగా వర్షింప సాగాయ్ మణి సానుభూతిగా చూస్తోంది అమృత వైపు జగన్ పరితాపంతో దహించుకుపోతూ,

నోరు జారాను – నన్ను క్షమించు అమృతా! నిజానికి నువ్వెప్పుడూ లోకాన్ని మోసం చేయలేదు నీ వల్ల ఎవరూ నష్ట పోలేదు నేనే మూర్ఖుణ్ణై నీ పట్ల దారుణంగా ప్రవర్తించాను వ్యసనాలకు దాసుడినై డబ్బుకు ఆశ పడి ఒక బ్రోకరు ద్వారా నిన్ను లలితాబాయికి అంట గట్టాను తర్వాత మోహన తన్నినట్టు విజయ ఎప్పుడు నాకు

ఇటీవల కలకత్తాలో ఆంధ్ర అసోసియేషన్‌వారి ఆధ్వర్యంలో ప్రఖ్యాత సంగీత విద్వాంసులు శ్రీ డా మంగళంపల్లి బాలమురళీ కృష్ణ కర్ణాటక సంగీతం గానం చేసిన సందర్భంగా తీసిన చిత్రం శ్రీ పూర్ణచందర్ (వయొలిన్), శ్రీమతి దండమూడి సుమతీ రామమోహనరావు (మృదంగం)గార్లని ఈ చిత్రంలో చూడవచ్చు



విడాకులచ్చి హైద్రాబాద్ వెళ్ళి ఉద్యోగంలో చేరిందో అప్పుడే నా కళ్ళు తెరిపిళ్ళయ్యాయి ఆమె ద్వితీయంగా వివాహం కూడా చేసుకున్నదని తెలిసిన రోజున నేను మానసికంగా చనిపోయాను నిజానికి విజయ అంటే నాక ఎంతో ఇష్టం అలా అనీ అలవాట్లను మార్చుకోలేక పోయాను నా బలహీనతలే నన్ను శిక్షించాయి నాకు తగిన శాస్తి జరిగింది మానసికంగా నాలో పరిమార్పు వచ్చినా తిరిగి నేను వివాహం చేసుకో లేదు విజయవాడనుంచీ కావాలని టాన్స్ఫర్ చేయించుకొని వచ్చేశాను మూర్తికి, నాకు మా ఆఫీసులోనే పరిచయమైంది అంటూ తన మనసులోని మాటను చెప్పాడు

ఆలస్యంగానైనా నీలో పరిమార్పును చూడగలిగాను జగన్ అంది అమృత జాలిగా అతడి వైపు చూస్తూ

మూర్తి ఏదో లోకంలో ఉన్నాడు జగన్ వెల్లడించిన పరితాపాన్ని, అందుకు అమృత వ్యక్తం చేసిన సంతృప్తిని గమనించే స్థితిలో లేడు మంచంలో దిగాలు పడి కూర్చున్న వృద్ధుడి వైపు, తమతో పాటే చాప మీద కూర్చొని ఉన్న అమృత వైపు వెర్రిగా చూస్తున్నాడు భర్త వాలకాన్ని మొదటగా గమనించిన మణి ఏమిటండీ అలా ఉన్నారు?ఏమైంది? అని అడిగింది

భార్యకు సమాధానం చెప్పకుండా మూర్తి ఒక్క ఉదుటున లేచి వెళ్ళి ఆ వృద్ధుడి ముఖంలో ముఖం పెట్టి నాన్నా నన్ను గుర్తు పట్టలేదా ఇంకా? అనడిగాడు డగ్గుత్తికంతో

అంటే నువ్వు – జారిపోయిన పెన్నిధి తిరిగి లబించిన అనుభూతి మొదలైంది గోవిందయ్యలో

కృష్ణమూర్తిని నాన్నా! నీ కొడుకును ! అన్నాడు

నాయనా కృష్ణా! ఎంత కాలానికి నిన్ను చూడగలిగాను బాబూ! ఈ జన్మకు నువ్వు కనబడతావో లేదో ననే అస్తమానం వ్యాకుల పడుతున్నాను నేను నా మొర ఆలకించినట్లున్నాడు భగవంతుడు నిన్ను తిరిగి నా దగ్గిరికి చేర్చాడు అమ్మా, అమృతా! నీ అన్నయ్య కృష్ణుడమ్మా! అంటూ తన్మయత్వంలో కొడుకును అక్కున చేర్చుకొని కూతురికి చెప్పాడు గోవిందయ్య

అమృత కూడా లేచి తండ్రి దగ్గిరికి వచ్చింది తన స్వంత అన్నయ్య ఇంత కాలానికి , తిరిగి కనిపించాడన్న ఆనందం మనసులో ఉందేమో గాని – ఆ అనుబూతిని పైకి వ్యక్తం చేయలేదు అంతగా మూర్తి మరోసారి చెల్లెలి ముఖంలోకి చూశాడు తిరిగి ధుఃఖం పొంగుకు వచ్చింది

విన్నావుగా కృష్ణా నీ చెల్లెలి కద విది వశంగానే దాని జీవితం అలా మారిపోయింది బాబూ అన్నాడు గోవిందయ్య కూడా కళ్ళ నీళ్ళు పెట్టుకొని

ప్రొస్టేటు కేన్సరుకు చికిత్స!

ప్రొస్టేటు గ్రంధికి వచ్చే కేన్సరు వ్యాధికి క్రొత్త హార్మోను చికిత్సను కనుగొన్నట్లు పశ్చిమ జర్మనీ శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఇది పురుషులకు మాత్రమే వచ్చే వ్యాధి. పశ్చిమ జర్మనీలో ఏటా 17 వేల మందికి ఈ వ్యాధి సోకుతున్నది. సాధారణంగా ఈ రోగులందరు 60 – 70 సంవత్సరాల మధ్యన వారే కావటం గమనార్హం. ఈ వ్యాధికి కారణం టెస్టోస్టిరాన్ అనే పురుష హార్మోను అని భావిస్తున్నారు. దీనికి స్త్రీ హార్మోను అయిన ఈస్ట్రోజెన్‌తో చికిత్సని ప్రయోగాత్మకంగా నిర్వహిస్తున్నారు. అయితే ఈ చికిత్స పూర్తి ఫలితాలు తెలియటానికి మరి కొంతకాలం పట్ట వచ్చు. (గ్లోబల్)

విధి వశంగా కాదు నాన్నా చెల్లాయి జీవితం ఒక వ్యధ గాదగా మారటానికి ముమ్మాటికీ నేనే కారకుణ్ణి కడుపున పుట్టిన కొడుకునై యుండీ నీ ఆలనా పాలనా చూడలేక పోయాను తోడ బుట్టిన చెల్లెలి బ్రతుకుకు సంబంధించిన బాధ్యత తీసుకోలేక పోయాను నీ మీద అలిగి ఇంట్లోంచీ వెళ్ళి పోయి – నా స్వార్థం నేను చూసుకున్నాను కృష్ణమూర్తిది ఒక్కటే పరితాపం

అన్నయ్యా! జరిగి పోయిందాన్నే తలుచుకొంటూ కుమిలి పోవటంలో అర్థం లేదు ఏదో ఇంత కాలానికి నీ వాళ్ళను నీవు చూడగలిగావ్ మేము నిన్ను చూడగలిగాం ఇదొక శుబ సమయంగా బావించుకొని ఆనందించాలి తప్పితే విచారించకూడదు మరొకమాట ఒకరి జీవితాలకు ఒకరు బాధ్యులు కారు అంతా విధి వ్రాతగా సరిపెట్టుకో గలిగితేనే సంతృప్తి పొందగలుగుతాం" – అంటూ అమృత వాతావరణాన్ని చల్లబరిచింది

దాంతో తేరుకున్న మూర్తి లేచి నిలబడి, "నాన్నా ఈమె నీ కోడలు మణి వీడు మనవడు ఉదయ్ " అంటూ వాళ్ళను పరిచయం చేశాడు మణి వెళ్ళి మామగారి పాదాలు స్పృజించింది మనవడు ఉదయ్‌ను తన ఒళ్ళో కూర్చొబెట్టుకొని ముద్దులాడ సాగాడు గోవిందయ్య

అమ్మగా నిన్ను అందరూ గొప్పగా చెప్పుకొంటుంటే చూడటానికి వచ్చాం ఎంతో మంది ఆరాధించే ఆ అమ్మవు – నువ్వే నా ముద్దుల మరదలని తెలిసి పోయిన ఈ సమయంలో నా అనుభూతిని ఏమని వర్ణించి చెప్పను అమృతా? అంది మణి అమృత చేతులు పట్టుకొని


'నిజంగానే నేను నీ ముద్దుల మరదల్ని తప్పితే ఎవరికీ 'అమ్మ'ను కాదు వదినా' ఇంతకు ముందే నా జీవిత కథ చెప్పాను విన్నావుగా? నాలో ఎలాంటి మహత్తు లేదు నేను చెప్పింది చెప్పినట్లు జరుగుతుందన్నది కొందరి నమ్మకం మాత్రమే మొత్తానికి అలాగే ప్రచారం జరిగి పోతోంది ఇంకా కానీ, 'అమ్మ'గా చలామణీ కావటం నాకు ఇష్టం లేదు వదినా" అంది అమృత

ఇష్టం లేకపోతే ఇంకెందుకమ్మా ఇక్కడ ఉండటం? నువ్వు, మీ నాన్నగారు వచ్చి మా ఇంట్లోనే ఉండి పొండి' అంది మణి హృదయ పూర్వకంగా

ఔనమ్మా అమృతా! నాన్న, నువ్వు మా కూడా వచ్చేయండి నా వాళ్ల పట్ల నా కర్తవ్యం నెరవేర్చాను అనే తృప్తి నాకు మిగలటానికైనా మీరు రాక తప్పదమ్మా" అన్నాడు మూర్తి

"చూద్దాంలే అన్నయ్యా ముందు నీ ఆరోగ్యం కుదుటపడనీ" – అంటూ అభయ మిచ్చింది అమృత

ఎంతో తృప్తి అనిపించింది మూర్తికి తర్వాత తను ఇల్లు వదిలినప్పటి సంగతులు చెప్పటం మొదలు పెట్టాడు అతడు



ఇది సత్యం

మత మౌఢ్యపు తమస్సులో
దానవతా విషాగ్నిలో
మానవతే బూడిదయ్యెను
మంచితనమే సమాధి అయ్యెను
పేదలకు పెన్నిధిగ నిలచిన
మానవతకు ప్రాణమిచ్చిన
మరువలేని ప్రియనేత
మరపురాని దేవత
మహి మెచ్చిన ఏలిక
మహోజ్వల తారక
అహింసా దీపిక
శాంతి సుమమాలిక
ధీర మాత వీర వనిత
తరలి వెళ్ళిపోయింది
మాతృమూర్తి మన ఇందిర
మనల విడిపోయింది
పొంగిన కన్నీటి కడలిలో
"అమ్మా, ఇక లేవా", అంటూ
ప్రతి కెరటం ఆవేశం
ప్రతి బిందువు ఆక్రోశం
శాంతి గుడెలు పగిలిపోయెను
ధర్మ దేవత మూగవోయెను
కనుల ముందు లేకున్నా
కానలేక వెతగొన్నా
ఎద ఎదలో ఆ జ్యోతి
వెలుగునులే ప్రతి నిత్యం
ఆరనిది ఆ శాంతి జ్యోతి
ఎన్నటికీ ఇది సత్యం

—పి. ఆది లక్ష్మి

ఒక అమ్మ కథ

స్కాలర్షిప్‌ తప్పితే ఇంగ్లీషు చదువులు చెప్పించనని తండ్రి కరాఖండిగా చెప్పేయటంతో విరక్తి చెందిన మూర్తి ఒక రాత్రికి రాత్రి ఎవరికీ తెలియకుండా ఇల్లు వదిలి వచ్చేశాడు రైల్లో ప్రయాణం చేస్తున్నప్పుడు టిక్కెట్‌ లేని కారణంగా చెకింగ్ మాస్టర్ పట్టుకోవటం, అదే కంపార్టుమెంటులో కూర్చొని ఉన్న భూషణం మాస్టారు ఆ చెకింగ్ మాస్టర్‌కు ఫైన్ చెల్లించి మూర్తిని విడిపించి – తనతో పాటే వాళ్ళ ఊరు తీసుకుపోవడం జరిగింది తర్వాత భూషణం మాస్టారి సహాయ సహకారాలతోటే చదుకొని ఉద్యోగం కూడా సంపాదించుకో గలిగాడు మూర్తి ఆ భూషణం మాస్టారి కూతురే తన భార్య మణి అనీ తమ వివాహం నిశ్చయమైన తర్వాత – ఆ శుభ వార్త చెప్పటానికి స్వగ్రామం వెళ్ళినట్లు, తండ్రి ఎటో వెళ్ళిపోయిన సంగతి అక్కడే తెలిసినట్లు చెప్పాడు అమృత పెళ్ళి ఐందని తెలిసి వాళ్ళ అత్తగారి ఊరు వెళ్ళాడుట కూడా అక్కడికి వెళ్ళి అమృత లేదా? అని అడిగాడు తప్పితే ఆమెకు తను స్వంత అన్నయ్యేనని ఎవరికీ చెప్పుకోలేక పోయాడుట అమృత భర్త చనిపోయాక మతి చెదరి ఎటో వెళ్ళిపోయిందని తెలియటంతో నిరాశ చెంది తిరిగి వచ్చేశాడుట చివరికి ఆ ఊరు నించీ కూడా

దురదృష్టం నా వాళ్ళు మీరు ఎవరూ లేకుండానే నా వివాహం జరిగి పోయింది తర్వాత మాస్టారు అత్తగారు వరుసగా గతించి పోయారు మణి నేను ఇద్దరమే మిగిలాం మాకు చాలా ఆలస్యంగా పుట్టాడు ఉదయ్ వీడి కిప్పుడు మూడో ఏడు – అని బాధగా అంతా చెప్పుకొచ్చాడు మూర్తి

– వాళ్ళ ఆ అపూర్వ సమాగమాన్ని చూసి, ఇక అక్కడ ఉండటం అనవసరమనిపించి బయటికి వెళ్ళిపోయాడు జగన్

మర్నాడు రామదాసుగారు – మూర్తి సంగతి తెలిసి ఎంతో సంతోషించారు

నాలో ఏ మహత్తు లేదు ఒక విధంగా నేను అమాయక ప్రజలను వంచిస్తున్నానేమో బాబుగారూ – మరొకసారి తన అసంతృప్తిని, అయిష్టతను వ్యక్తం చేసింది అమృత

ఇలా బాధ పడవద్దని నీకు లోగడ చాలాసార్లు చెప్పాను ఇప్పుడూ అదే చెబుతున్నాను అమృతా మహత్తులు గురించి నీకు నువ్వే ప్రచారం చేసుకోవటంలేదు ప్రజలను రమ్మని ఆహ్వానించటం లేదు కదా? ఏదో వాళ్ళ నమ్మకంమీద వాళ్ళు వస్తున్నారు ఇక్కడ ఆశ్రమం పెట్టి, సత్రం కట్టించి – ప్రజోపయోగానికే వినియోగ పడుతున్నాం కదా? ఒకవేళ నువ్విప్పుడు అర్ధంతరంగా నిర్ణయాలు మార్చుకొని ఆశ్రమాన్ని వదిలి వెళ్ళిపోతే – నిన్నే నమ్ముకొని బ్రతుకుతున్న సబ్బంది జీవితాలు ఏమైపోవాలి? – అంటూ తిరిగి ముంచెరి కాళ్ళకు బందం వేశారు రామదాసుగారు

అదీ నిజమే అనిపించింది అమృతకు 'కాకపోతే కొంత వ్యవధి పెట్టుకోవాలి ఈ ఆశ్రమాన్ని నమ్ముకొని బ్రతికే వాళ్ళకు వేరే బ్రతుకు మార్గం చూపాలి తొందరపడకుండా అంతా నిదానంమీద జరిపించాలి' అని అనుకొంది మనసులో

రోజులు గడిచిపోతున్నాయ్ ఆ ఆశ్రమ వాతావరణంలోనే ఉంటున్నాడు మూర్తి సంతోషమే సగం బలం అన్నట్లు తిన్న తిండి వంట బట్టి ఆరోగ్యం కూడా కుదుటబడసాగింది మరో వారం రోజుల్లో వెళ్ళిపోతాను నీవు, నాన్న కూడా నాతో పాటే వచ్చెయ్యాలి చెల్లాయ్' అన్నాడు అమృతతో అందుకామె వెంటనే సమాధానం చెప్పలేదు

44

ఆ రాత్రే అమృతకు ఒక కలవచ్చింది ఆ కలలో రామదాసుగారు కనిపించి, ఇక్కడ ఉండలేనని ఒకటే పరితపిస్తున్నావ్ కదమ్మా, అమృతా! నీ కోర్కె ప్రకారమే జరుగుతుంది వచ్చే ఏకాదశి రాత్రి పది గంటలకు నీకు విముక్తి లబించబోతోంది అని చెప్పారు తృళ్ళిపడి లేచి కూర్చుంది అమత కల ఐపోగానే తర్వాత మరి నిద్ర పట్టలేదు ఆమెకు

వచ్చే ఏకాదశి రాత్రి పది గంటలకు తనకు విముక్తి లభించబోతోందా! అలా జరిగితే అంతకు మించి కావలసింది ఏముందీ? ఇప్పటి ఈ కల నిజమైతే ఎంత బాగుండును! తనకు వచ్చిన పీడ కలలను తలుచుకొని విచారించటానికి బదులు మురిసిపోసాగింది అమృత

లోకమంతా గాఢ నిద్రలో మునిగి ఉన్న ఆ అర్ధరాత్రివేళ ఒంటరిగా– తీరుబడిగా కూర్చున్న అమృత తన జీవితాన్ని పర్యావలోకించుకొంది ఒక్కసారి

భగవంతుడు తనని ఒక మనిషిగా పుట్టించాడేగాని మానవ సంబంధమైన ఆశలను, ఆకాంక్షలను కల్పించలేదు ఇంతవరకు తను అందరిలో ఒక విచిత్ర వ్యక్తిగా వ్యవహరించిందేగాని మామూలి స్త్రీగా మసలుకోలేదు ఏమిటో మనసుకు అశాంతి– అంతులేని నిరంతరాన్వేషణ ఐపోయింది తనది ఆ అన్వేషణ పరమార్ధం ఏమిటో ఇప్పటికీ అంతు చిక్కలేదు తన నోటివాక్కు మీద ఎంతో మందికి గురి ఏర్పటం, తను ఒక అమ్మగా గుర్తింపులోకి రావటం– తలుచుకొంటే ఇప్పటికీచిత్రంగానే తోస్తుంది తనకు– అందరు వేసే చిక్కు ప్రశ్నలకు, తెచ్చే జటిల సమస్యలకు సమాధానం చెప్పటమన్నది గొప్ప సంకటస్థితి అలా జరిగింది ఒక రోజుకాదు రెండు రోజులుకాదు కొన్ని సంవత్సరాలు వేలమంది జనానికి తను పరిష్కారం చెప్పింది అంతా తను చెప్పే పరిష్కారానికి హర్షం ప్రకటించారే తప్పితే ఒక్కరూ 'మీరు చెప్పింది అసంభవం' అని ఎదురుపడి అనలేదు– ఒకవేళ ఈ కొండపాడులో అమ్మగా కొన్ని సంవత్సరాలు గడపటం– ఇదే తన జీవితానికి లబించిన పరమార్ధమేమో? కావచ్చు మొత్తానికి తనకు మరో వారం రోజుల్లో విముక్తి కలుగబోతోంది ఈ అశాంతి భరిత జీవితం పరిసమాప్తం కావటంకంటే తనకు కావలసింది ఏముంది? 'భగవాన్ ! ఇప్పటి నా కలను నిజం చెయ్యి జీవితంలో నేను నిన్ను కోరే మొదటి కోర్కె ఇది' అంటూ దైవాన్ని ప్రార్థించింది అమృత

ఐనా మనసు ఊరుకోక మరుసటి రోజు బాబుగారూ! కలలు నిజమైతాయ్యంటారా?


ప్రేమ్ సబ్బుతో స్నానం
రోజంతా ఉల్లాసం
మీ శరీరమునకు మృదుత్వమునిచ్చి సహజ
సౌందర్యమును పెంపొందించు సబ్బు ప్రేమ్.
దీని స్వచ్ఛమైన నురగ, పరిమళము
మీ మనసును పులకింపజేయును.
Prem
REFRESHING SOAP
PREM
గులాబి మరియు ఆకుపచ్చ
రంగులలో లభించును
జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ
Imageads M-1783

ఒక అమ్మ కథ

అనడుగింది రామదాసును

అందరి మాట ఏమోగాని నీ కలకు తిరుగులేదమ్మా లోగడ రత్నాలు విషయంలో అలా రుజువైంది కద? అన్నారు ఆయన టక్కున తనకు విముక్తి లభించే మాట ఖాయమే నన్నమాట- అమృత ముఖంలో కొత్త వెలుగు వచ్చింది దాంతో

ఎందుకు వచ్చిందమ్మా నీకా సందేహం అని రామదాసుగారు రెట్టించినా సరైన సమాదానం చెప్పలేదు అమృత

తర్వాత మూర్తిని నీవు, వదిన బాబు వచ్చే ఏకాదశి వరకు ఇక్కడే ఉండిపోండి అన్నయ్యా అని ఇంకో మాట నేను అడ్రసులు ఛెబుతాను ఉత్తరాలు వ్రాయి వాళ్లంతా కూడా ఏకాదశి నాటికి ఇక్కడికి రావాలి ఆ రోజు ఒక ముఖ్య సంఘటన జరగబోతోంది అదేమిటి అని మాత్రం నన్ను ఎవరూ ప్రశ్నించవద్దు అని చెప్పింది

మనసులో శంకలు తోచినా చెల్లెలికి ఎదురు సమాధానం చెప్పలేక అలాగే చేశాడు ఆనంద్‌కు వ్రాసిన ఉత్తరంలో అడ్రసులు తెలిస్తే మద్రాసులో ఉన్న హైమ వాళ్లకు కూడా తెలియజేసి వాళ్ళూ ఏకాదశినాటికి కొండపాడులో ఉండేటట్లు చూడమన్నాడు అలా వ్రాయమని అమృతే ప్రత్యేకించి చెప్పింది మూర్తికి

ఆ ఉత్తరాల ప్రకారమే ఏకాదశి నాటి ఉదయానికల్లా మధు పద్మ ఆనంద్ విజయ తమతమ పిల్లలతో సహా వచ్చారు మధ్యాహ్నానికి మద్రాసు నుంచీ హైమ వీరేన్‌లతో పాటు బీమసేనరావు కూడావచ్చాడు అందరిని కళ్లారా చూసిన అమృతకు నిండు పండగ అనిపించింది ఆ రోజు

ఇప్పుడు వీరేన్, హైమ బారా బర్తలని తెలిసి ఎంతో సంతోషించింది వీరేన్ ఔన్నత్యాన్ని శ్లాఘించింది అమృతను తిరిగి చూడ గలిగినందుకు హైమ మురిసిపోయింది ఇక బీమసేనరావు నో చలవా అని నేను తిరిగి సినీ ఫీల్డులో తిరిగి నిలద్రొక్కుకో గలిగాను అమృతా ఆ ప్రవర్తన, దోరణిని చూసినప్పుడే అనిపించింది నాకు నువ్వు సాదారణ వ్యక్తివి కావని ఒక అమ్మ' స్థానంలో ఉండి పది మంది చేత గౌరవింప బడటానికి అర్హత ఉందమ్మా నీకు అంటూ తన మాట్లలు చెప్పారు

ఎవరి పొగడ్తలు పట్టించుకోలేదు ఆ రోజు ఏమిటో అమృత మనసునిండా ఒకటే ఆనందం సంతృప్తి! వాటిని ఇతరులకు పంచిపెట్టాలనే అందరికీ విందు భోజనాలు ఏర్పాటు చేయించింది కొందరు గ్రామస్తులను కూడా పిలిపించింది

అలా చేయటంలో అమృత ఆంతర్యం ఏమిటో ఎవరికీ అంతుబట్టలేదు అలా అని ఒక్కరూ ధైర్యం చేసి ప్రశ్నించ లేకపోయారు వడ్డన పూర్తయిన తర్వాత అందర్నీ తృప్తిగా బోజనం చేయమంది మరి నీవు? అని అడిగితే నాకింకా టైముంది ముందు మీరు కానీయండి అంది నిజానికి ఆ రోజు పచ్చి మంచినీళ్ళైనా ముట్టలేదు అమృత


రాత్రి తొమ్మిదిన్నర సమయంలో నేను ఏకాంతంలోకి వెళ్తున్నాను ఒక గంట వరకు నన్నెవరూ పిలవవద్దు అనిచెప్పి తన గదిలోకి వెళ్లింది అమృత

గంట గడిచింది రెండు గంటలు గడిచాయి అంత వరకు ఊపిరి బిగపట్టి చూస్తున్న అందరికీ ఏమిటో అనుమానం అనిపించి గది ముందుకు వెళ్లారు తలుపులు దగ్గిరిగా వేసి ఉండటంతో చేతులు పడగానే తెరచుకన్నాయ్ దైవ మందిరం ముందు అచేతనంగా పడి ఉన్న అమృతదేహం కనిపించింది చూసిన వాళ్లకు!

నా జీవితానికేకాదు, నేను కనే కలలకు కూడా ప్రత్యేకత ఉన్నదన్నది నా భావన ఆ కలల ద్వారానే ఈ రోజు రాత్రి పది గంటలకు ఈ జీవితం ముగుస్తుందని తెలుసుకున్నాను అందుకే అందర్నీ పిలిపించి చివరిసారిగా ఆత్మ తృప్తి పొందాను ఏ జబ్బూ లేకుండా చనిపోవటం నా అదృష్టమే! ఇక ఈ ఆశ్రమం దీనిబవనాలను ఒక పాఠశాలగా మార్చండి నా ఆస్థి పాస్తులను ధర్మనిధిగా చేర్చి ఇంతకాలం ఈ ఆశ్రమాన్నే నమ్ముకొని బ్రతుకుతున్న పనివాళ్లకు పంచిపెట్టండి అని అమృత తన సహస్తాలతో వ్రాసిన ఒక కాగితం మాత్రం నేను బ్రతికే ఉన్నాను అన్నట్లు రెపరెప కొట్టుకుంటూ అక్కడ కనిపించింది

అమృత మరణానికి విచారించిన వారికంటే, ఆమె తన చావును గురించి తాను ముందే ఎలా తెలుసుకో గలిగిందా! అని ఆశ్చర్య పడినవాళ్లే ఎక్కువ చనిపోయాక కూడా కొండపాడు అమ్మను గురించి ఆ చుట్టు ప్రక్కల జనం కదలు కథలుగా చెప్పుకొంటూనే ఉన్నారు

(అయిపోయింది)



నాన్నలూ-ఇది మీకోసమే

అభిమన్య

'అమ్మా

చీకటిని నిశ్శబ్దాన్నీ ఆవరిస్తూ నా చెవివరకూ చేరింది ఆర్తనాదం! సూటిగా గుండెలకు తాకంది!

పూర్తి సుషుప్తి కాని - పూర్తి జాగ్రతావస్థ కాని స్థితిలో వున్నాన్నేను రోజూ రాత్రి పదకొండువరకూ నాకు అలవాటైన అవస్థ అది!

పేరుకు ఆరుబయలు అని చెప్పుకోవటానికి మా రెండుగదుల అద్దె యింటి ముందు వాకిలికీ గేటుకూ మద్య పదడుగుల ఖాళీ స్థలం వుంది వేసవంతా ఆ ఖాళీ స్థలంలోనే నేను మంచం వేసుకుని పడుకుంటాను ఎప్పుడన్నా చుట్టపు చూపుగా యింత చల్లగాలి వంటికి తాకితే ఉబ్బి తబ్బిబ్బయి పోతుంటాను కూడా!

అమ్మా

మరోసారి ఆర్తనావం! అదే ఆర్తనాదం! అవే గొంతుకలు! పసివాళ్ల వేదనా స్వరాలు!

హృదయాన్ని కలచివేస్తున్న సముద్ర ఘోష!

లేచి మంచంమీద కూచున్నాను

ఎదురుగా మెట్లమీద రెండు పసిడి బొమ్మలు నించుని వున్నై! ఆ బొమ్మల్ని అలాంటి స్థితిలో చూడటం మొదటిసారి!

గేటు పక్కనుంచి కాంపౌండును అంటుకునే పైకి పోవటానికి మెట్లున్నాయి! మెట్లక్కి పైకిపోతే మూడు గదుల వాటా వుంటుంది! అందులో ఓ గొప్ప వ్యక్తి ఐదారేళ్ళుగా కాపురం చేస్తున్నాడు నాకంటే సీనియర్! నేనా యింట్లో చేరి రెండేళ్ళు మాత్రమే!

ఆ గొప్ప వ్యక్తి సంతానమే ఆ పసిడి బొమ్మలు! ఆయనగారి పేరు వరహాలరావు -ప్రసిద్ధుడైన రచయితనీ - రంగస్థల నటుడనీ - మా శ్రీమతి చెబితే నాకు తెలిసింది

నిజం కూడా! కాబట్టి వరహాలరావు నా దృష్టిలో గొప్ప వ్యక్తిగానే నిల్చిపోయాడు

పసిడి బొమ్మలలోని బాబుకు పదేళ్ళుంటై -పాపకు ఎనిమిదేళ్లు వుండొచ్చు!

ఇద్దరి కళంట నదులు ప్రవహిస్తున్నై! ఒక్కో మెట్టే దిగుతున్నారు నోరెత్తి మాట్లాడే ధైర్యం వున్నట్లు లేదు

వాళ్ల స్థితి విదారకంగా వుంది!

ఎంతో చకవాచి చూసాను

పదకొండుకు పదినిమిషాలే తక్కువ

ఈ రెండేళ్లలో పిల్లలు తండ్రికోసం అలా ఏడుస్తూ నిరీక్షించిన సందర్భం ఒక్కటైనా లేదు మరిప్పుడిలా? రెండుసార్లు - అమ్మా అమ్మా అని స్వరపేటికల్ని పగలకొట్టుకుని - మెట్లు దిగొచ్చిన పసివాళ్ల ముఖాల్లో ద్యోతకమవుతున్న దైన్యం నన్ను మౌనంగా వుంచలేక పోయింది

కూచున్న చోటునుంచే అడిగాను -

ఏం బాబూ - నాన్నగారి కోసమా?

'ఔను అన్నట్లు ఇద్దరూ తలలాడించారు

'వచ్చే టైం అయిందిలే - మీరు పైకి వెళ్లండి అన్నాను అనునయంగా

వాళ్ళు కదల్లేదు

ఇక లేచి వాళ్ల దగ్గరికి వెళ్లక తప్పలేదు నాకు!

చటుక్కున నన్ను వాటేసుకున్నాడు బాబు!



నాన్నలూ - ఇది మీకోసమే

పాప నిర్భయంగా గొంతెత్తి ఏడవసాగింది

ఏమైంది పాపా - ఎందుకేడుస్తున్నావ్? పాప కళ్లు తుడుస్తూ అన్నాను

అమ్మ - అమ్మ అంకుల్ అన్నారిద్దరూ ఒకేసారి, చెరో వైపు నన్ను అంటుకుపోతూ

అమ్మకేమైంది? అని అడగటం అనుచితంగా తోచింది నాకు వెంటనే ఇద్దర్నీ తీసుకుని పైకి వెళ్లటం నాకది మొదటిసారి కాకపోయినా - వాళ్ళు యింట్లో వుండగా ఎప్పుడూ వెళ్లలేదు నేను వరహాలరావు గొప్ప వ్యక్తేగాక చాలా రిజర్వుడ్ మనిషి! ఆయనలాగే ఆయన శ్రీమతీ - పిల్లలూ!

వరహాలరావు ఆ యింట్లో వుంటున్నాడని మా ఇంటి యజమానికి మాకు తప్ప - పక్కింట్లో కూడా తెలీదని మంటాపదంగా చెప్పగలను అదవా తెల్సినా పట్టి పేరు మాత్రమే - రచయితనీ - నటుడనీ కాదు!

సరాసరి బెడ్‌రూంలోకి నన్ను తీసుకు వెళ్లారు పిల్లలు

బెడ్‌మీద కళ్ళు మూసుకుని పడుకుని వుంది - ఆమె! పైన ఫ్యాన్ ఫుల్ స్పీడ్‌లో తిరుగుతోంది! ట్యూబ్ లైట్ వెలుగులో ఆమె ముఖాన్ని కప్పేసిన స్వేద బిందువులు ముత్యాల్లా మెరుస్తున్నై! శరీరమంతా తడి ముద్దగానే గోచరించింది నాకు

మంచానికి కాస్త దగ్గరగా వెళ్లి -

సిష్టర్ సిష్టర్ అన్నాను మెల్లగా

ఆమె కళ్లైనా తెరవలేదు

డాక్టర్ని కాకపోయినా సహజమైన ప్రవృత్తితో ఆమె చేతిని తాకి నాడి చూసాను! నాకేం అర్థం కాలేదు

ఏం జరిగింది బాబూ? ఆత్రుతగా అడిగాను

ఏమో అంకుల్ - మాకు పాఠాలు చెబుతూనే - గుండె పట్టుకుని పెద్దగా మూలుగుతూ పడి-పోయింది! నేను మంచి నీళ్ళు తీసుకొచ్చి అమ్మ నోట్లో పోసాను చుక్క లోపలికి పోలేదు అంకుల్! మాకు బయమేసి అమ్మా అమ్మా అని ఏడవటం మొదలెట్టాం! అమ్మ లేవలేదు ఏడుస్తూ మెట్లమీది కొచ్చి నించున్నాం - నాన్నగారి కోసం

దుఃఖాన్ని దిగమింగి వివరంగా చెప్పాడు బాబు! ఆ మాటలకు తల పంకిస్తూ నించుంది పాప!

ఆమె పరిస్థితి 'ఇదీ అని నిర్ధారణ చెయ్యలేక-పోయినా - వినికిడి జ్ఞానంవల్ల 'హార్ట్ ఎటాక్' కావచ్చనుకున్నాను,

మరోసారి వాచీ చూసాను

పదకొండు దాటుతోంది! వరహాలరావు ఏ క్షణా-నైనా రావొచ్చు

బాబు - మీరిక్కడే వుండండి - నాన్నగారొస్తా-రేమో, నే కిందకు వెళ్తాను అని చక చక బయటి కొచ్చేసాను ఆమెను తక్షణం హాస్పిటల్‌కు తర-లించటం మనిషన్నవాడు చెయ్యాల్సిన పని! కాని వరహాలరావు గొప్పతనం - కుటుంబ క్రమశిక్షణ తెలుసు కాబట్టి అలాంటి సాహసం చెయ్యదల్చుకో-లేదు నేను

మంచం మీద కూచున్నాను గేటువంకే చూస్తూ! గేటుకు చిన్న తాళం వుంటుంది ఆ తాళానికి రెండు తాళం చెవులున్నై! ఒకటి నా దగ్గర - రెండోది వరహాలరావు దగ్గరా! పదకొండు పన్నెండు మధ్య ఇంటి కొస్తుంటాడు వరహాలరావు - రిక్షాలోనో, ఆటోలోనో! మరొకరి ప్రమేయం లేకుండా ఆరడుగుల దూరాన్ని అరగంటలోపల నడవలేని స్థితిలో మాత్రమే ఇంటికొచ్చే సాంప్రదాయం ఆయన్ది! రెండేళ్లనుంచి ఆయన సాంప్రదాయాన్ని గౌర-విస్తున్నాన్నేను! రిక్షావాలా కాని ఆటోవాలా కానీ - బాధ్యతగా దించి గేటు మీద పడేసి పోతుంటారు గేటు దగ్గర వరహాలరావు పడే దురవస్థ వర్ణనాతీతం! గేటుకు వేళ్లాడుతూ జేబులోనుంచి తాళం చెవి తియ్యటానికి బగీరథ యత్నం చేస్తుంటాడు తాళం చెవి దొరకదు మధ్య మధ్య సన్నగా మూలుగు! వరహాలరావు గేటుకు వేళ్లాడుతుంటే - అది రాజకుమారుడు రాక్షస గుహలో తిరిగేప్పుడు వినిపించే సినిమా నేపథ్య సంగీతం విని-పిస్తుంటుంది! రెండు మూడు నిమిషాలకు కాని వరహాలరావు గేటుదగ్గర చేస్తున్న సర్కస్ సంగీతం నా చెవులకు చేరదు నేను - లోపలుంటే బయటి-కొచ్చి తాళంతీసి పక్కకి తొలిగి నించుంటాను వరహాలరావు చేతనైన స్పీడ్‌లో మెట్లెక్కటాని కుపక్ర-మిస్తాడు అంత నిషాలోనూ నిత్యం - 'థ్యాంక్స్' అనటం మర్చిపోడు అందుకే నాకీ సేవా భాగ్యం!

మళ్లీ వాచీ చూసాను

పదకొండున్నర!

పైన ఆమె ప్రాణాపాయ స్థితిలో వుంది పిల్లలు నిస్సహాయంగా గుండెలవిసేట్టు ఏడుస్తున్నారు! ఈయనగారు యింకా రాలేదు! వచ్చినా పరిస్థితిని అర్థంచేసుకునే స్థితిలో వుండడనేది నిత్య సత్యం! కాని ఆయనకు తెలియకుండా ఆమెను హాస్పిటల్‌కు తీసుకుపోవటం తనకు మాలిన ధర్మమే! గొప్పవాళ్ళు ఏమైనా మాట్లాడతారు 'మనిషి'ననిపించుకోవ-టానికి 'మర్యాద పణం పెట్టగల వైశాల్యం వున్న హృదయం కాదు నాది! సగటు మనిషిని! ఆశలు - అభిలాషలూ సగటువే! మానవతా ధర్మం తెలిసినా - దాని పరిమితులూ ఎరుగుదును!

వరహాలరావు వచ్చేసాడు! ఆటో దడదడ శబ్దం చేసుకుంటూ వెనక్కు తిరిగిపోయింది!

వెంటనే నావంతు సేవ నేను చేసాను

'థ్యాంక్స్' అని వరహాలరావు గోడవెంట పాకుతూ మెట్ల వైపు సాగిపోయాడు

మంచంమీద కూచున్నాను - నిమిషాలు లెక్క-బెడుతూ లోపలున్న మా శ్రీమతిని లేపి విషయ్యం చెప్పాలన్న బావం కలిగినా అనవసరం అనిపించిం-దప్పుడు!

దాదాపు ఐదు నిమిషాలు భారంగా దొర్లేక - పైనుంచి బోరున పిల్లల ఏడుపు వినిపించింది

వెళ్లాలా వద్దా?

తేల్చుకోలేక పోతున్నాను

నా కాళ్ళూ తేలిపోతున్నై!

గుండె ఆరాటంగా కొట్టుకుంటోంది!

అవ్యక్తంగానే కళ్ళూ చెమర్చాయి!

ఐనా తేల్చుకోలేక పోతోంది మనసు! కూచోటం వల్లగాక లేచి నించున్నాను నించుంటే కాళ్ళ

నిలవక – పచార్లు ప్రారంభించాను

అంతలో ఇద్దరు పిల్లలూ పరుగెత్తుకుంటూ కిందికొచ్చారు

ఏం బాబూ?' అన్నాను జీరగొంతుతో

నాన్నగారు పిలుస్తున్నారు అంకుల్' అన్నాడు బాబు – వెక్కిళ్ళు పడుతూనే

నిమిషంలో వెళ్ళి పైన వాలాను! వెనకాలే పిల్లలూ వచ్చారు! ఆమె స్థితిలో మార్పులేదు!

వరహాలరావు మరో బెడ్ మీద ఆమెకంటే కాస్త మెరుగైన స్థితిలో వున్నాడు

నన్ను చూడగానే – ఎంతో ప్రయత్నం మీద తన కుడిచేతిని ఆమెవైపు చూపించాడు! మరి కొంత శక్తిని కూడ • దీసుకుని రెండుచేతుల్నీ దగ్గరికి చేర్చాడు

అంతే!

ఇక నేను – క్షణం నిలవలేదక్కడ!

★ ★ ★

వారం తర్వాత –

ఆ రోజు ఆదివారం! అలవాటు ప్రకారం పదింటికే భోజనంచేసి వార పత్రిక తిరగేస్తూ కూచున్నాను

ఒక పేజీలో వరహాలరావు పేరు కనపడింది! రచయిత ప్రాముఖ్యతను తెలపటానికో తెలీదు – ఆర్టిస్ట్ ఘనతను చాటుకోటానికో తెలీదు – అక్షరాలు ఉసిరికాయ పరిమాణంలో వున్నై! పైపైన తిరగెయ్యటమే కాని కథలు చదివే అలవాటు లేదు నాకు పేజీ తిప్పేసాను

ఆ సమయానికి – 'అంకుల్' అంటూ బాబు వచ్చాడు

'ఏం బాబూ!' అన్నాను ఆశ్చర్యంగా – బాబు మా ఇంటికి రావటం – అదీ నేనుండగా రావటం ఇంతవరకూ జరగలేదు

'తీరిగ్గా వుంటే నాన్నగారు మిమ్మల్ని పైకి రమ్మన్నారు' అని నా జవాబైనా వినకుండాతుర్రుమన్నాడు బాబు

గడిచిన వారం రోజుల్లో వరహాలరావుతో ఒక్కసారి మాత్రమే ఓ పది నిమిషాలు మాట్లాడాను మళ్ళీ మామూలే! కాకపోతే నాకు రాత్రి డ్యూటీ తప్పింది – శెలవుపెట్టి ఇంటిపట్టున్న వుంటున్నాడు కాబట్టి!

ఇప్పుడీ ఆహ్వానంలోనూ ఏ ప్రత్యేకతా వుండదని నాకు తెలుసు! వోన్లీ ఫర్ కర్టసీ టాక్!

పైకి వెళ్ళాను

డ్రాయింగ్ రూంలో కూచుని వున్నాడు వరహాలరావు నన్ను చూస్తూనే –

రండి రండి' అంటూ లేచి నించుని, తన ఎదురుగా వున్న కుర్చీ చూపించాడు

మౌనంగా కూచున్నాను

ఆయనా కూచున్నాడు

పిల్లల అలికిడిలేదు!!

సారీసార్ మిమ్మల్ని డిస్టర్బ్ చేసినట్లున్నాను అన్నాడు వరహాలరావు – ముఖం చాలా తేటగా వుంది

నదింగ్ లైక్ దట్ – ఏం తోచకనే పత్రిక తిరగేస్తూ కూచున్నాను అన్నాను – సుత్తికి సిద్ధమే నన్నట్లు

ఎడంచేతి మునివ్రేళ్లతో జుట్టు నిమురుకుంటూ వరహాలరావు-

'సార్ – నన్ను గురించి ఏమనుకుంటున్నారు. మీరు? అన్నాడు చూపుల్ని క్రిందకు సారిస్తూ

'బాంబ్‌షెల్ లాంటి ప్రశ్న!

ఒక్క క్షణం భిణ్ణున్నైపోయాను అలాంటి సూటి ప్రశ్నకు సమాధానం చెప్పటం ఎవరికైనా సాధ్యమా?

అసాధ్యం అని నిరూపించాను నా ఇబ్బందిని గ్రహించాడు వరహాలరావు

చూడండి సార్ – ' చదివిలు సమస్త శాస్త్రముల్ – చదివిననేమి (ళ) ఫలము?' అని, పతనావస్థలో బిళ్వమంగళుడు వాపోయాడు పాపం! అలాగైంది నా పనీ'

చింతామణి నాటకం గుర్తొచ్చింది నాకు

'అలవాటు ఏదైనా కావచ్చునండీ – అది వ్యసనంగా మారి పరాకాష్ట దశకు చేరితే మనిషికి పతనం తప్పదు! కొన్ని అలవాట్లు తప్పని సరిగా వ్యసనంగా మారటం కూడా ఖాయమే! మీరేమంటారు?

నిజానికి – నేను చెప్పవల్సిందంతా ఆయన నోటినుంచే బయటి కొస్తున్నప్పుడు – శ్రోతగా మిగిలిపోవటమే మేలనిపించింది నాకు నవ్వి వూరుకున్నాను

'మొన్నటివరకూ 'డ్రింకింగ్'ను ఒక మహా పుణ్య కార్యంగా భావించేవాణ్ణి! తాగటం తప్పని వాదించే వాళ్లను – 'తాగుబోతులు అని హేయంగా చూసే వాళ్లను సంస్కారహీనులుగా, అభ్యుదయ నిరోధకులుగా విమర్శించేవాణ్ణి! కాని ఇప్పుడు '

తలెత్తి చూసాడు వరహాలరావు కడిగిన ముత్యంలా మెరుస్తోంది ముఖం!

ఇప్పుడు నాకూ కాస్త మాట్లాడాలనిపించింది

'వరహాలరావుగారూ, జీవితంలో అనేక సంఘటనలు జరిగిపోతుంటై! యాదృచ్ఛికమని సరిపెట్టుకోవాలే తప్ప – ఆ సంఘటనల పర్యవసానం మన అభిప్రాయాలను మార్చకూడదని నా ఉద్దేశ్యం

'నో నోసార్! ఐకాన్ట్ ఎగ్రీవిట్‌యూ! వ్యక్తి జీవితాన్నే అంధకార బంధురం చేసే దుర్ఘటనను – దానినుంచి కాపాడుకోగల అవకాశం వుండీ' – యాదృచ్ఛికమని సరిపెట్టుకోవటం ఆత్మ హత్యా సదృశ్యమే! నా విషయమే తీసుకోండి! కీర్తి ప్రతిష్ఠలున్నై – కేవలం నా కోసమే జన్మించిందా అనుకునే అర్ధాంగి వుంది! బంగారంలాంటి బిడ్డలున్నారు అతి ముఖ్యమైన సిరికి లోటులేదు! మరి – ఆ రోజు రాత్రి నా దుస్థితికి కారణమేమిటంటారు? సజీవంగా వుండీ – భార్య మరణ యాతనని కళ్లారా చూస్తూ – నిస్సహాయంగా నిర్వీర్యంగా నిరర్థకుడిగా పడిపోయి వున్నానే! ఆసమయంలో మీరు ఆదుకోకపోతే – రెండోసారి 'ఎటాక్' రాకముందే హాస్పిటల్‌కు తీసుకునిపోయి వుండకపోతే – నాగతేవిటి? ఈ డబ్బూ – నా కీర్తి నా పిల్లలకు తల్లిని మిగిల్చేవా చెప్పండి విమానాలు కూలిపోతున్నై! రైళ్ళు పడిపోతున్నై! బస్సులు ఢీకొంటున్నై! అంతమాత్రాన జనం ప్రయాణాలు మానుకుంటున్నారా ●ని తరించే వాళ్లకు నా నమస్కారం '


వరహాలరావు మాటల్లో నేనూహించనంత ఆవేశం పొంగి పొర్లినా ప్రతి అక్షరంలోనూ ఆవేదన ధ్వనించింది!

అంతలో బాబు నెమ్మదిగా వచ్చి –

'నాన్నగారూ, టైం పదకొండైంది! ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లరూ?' అన్నాడు – ఇంకాయీ సోదేవిటన్నట్లు చూస్తూ

'ఎక్స్‌క్యూజ్‌మీసర్ – మీల్స్ తీసుకుపోవాలి' అని వరహాలరావు హడావిడిగా లేచాడు

'ఈవెనింగ్ నేనూ, మా మిసెస్ వస్తామండీ! మీ శ్రీమతితో చెప్పండి అంటూ నేనూ లేచాను □



శ్రీమతి గాంధీకి తుది మొక్కు

నాలుగు రోజుల పాటు జూబిలీ హాలులో ఉంచిన శ్రీమతి గాంధీ అస్థికలశాన్ని నవంబరు 10 వ తేదీ సాయంకాలం ఐదున్నర గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తీసుకు వెళ్లారు దానికి ముందు 10 వ తేదీ అపరాహ్ణంలో అస్థికల కలశాన్ని జూబిలీ హాలు నుంచి దాని ఎదుట వేసిన షామియానాలో కొద్ది సేపు ఉంచారు అక్కడ గుమికూడిన జనం ఇందిరా గాంధీ అమర్ రహే! అని నినాదాలు చేసి తుదిసారిగా నమస్కరించారు పిదప అస్థి కలశాన్ని పుష్పమాలలతో అలంకరించిన గన్ క్యారేజీలో ఉంచి ఊరేగింపుగా బేగంపేట విమానాశ్రయానికి తీసుకొని వెళ్లారు గవర్నర్ డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ, ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు, పలువురు కాంగ్రెస్ నాయకులు ఊరేగింపులో పాల్గొన్నారు దారి పొడుగునా వేలాది జనం శ్రీమతి గాంధికి తుదిసారిగా మొక్కు కురిపించింది విమానాశ్రయంలో అస్థి కలశాన్ని గవర్నర్, ముఖ్యమంత్రి విమానంలో వుంచారు అక్కడ చేరిన వారంతా భక్తి శ్రద్ధలతో వీడ్కోలిచ్చారు అస్థి కలశం వెంట విమానంలో రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ ఆర్ రాజగోపాలరెడ్డి, శాసన మండలి ఉపాధ్యక్షులు శ్రీ ఎ చక్రపాణి, రాష్ట్ర కాంగ్రెస్ ఐ పార్టీ అధ్యక్షులు డాక్టర్ రాజశేఖరరెడ్డి వెళ్లారు

శ్రీనివాసరావు సుందర నృత్యం

ఒక తరం కింద ఉదయ శంకర్, గోపీకృష్ణ వంటి-వారు ఎందరో నర్తకులు ఉండేవారు కూచిపూడి వారయితే అందరూ పురుషులే స్త్రీ పాత్రలనూ పురుషులే నిర్వహించాలనే నియమం ఉండేది ఆ నియమం సడలి కూచిపూడిలోను నర్తకీమణుల ప్రాభవం ఎక్కువ కావడంతో నర్తకుల సంఖ్య తగ్గిపోతున్నది కాని నవంబర్ రెండవ వారంలో త్యాగరాజ గానసభలో జి ఎస్ శ్రీనివాసరావు నృత్యం చూచిన పిదప పురుషులు పురుషులుగానే, స్త్రీల ఆహార్యం అవసరం లేకుండా, సామాజికులను రంజింపజేయగలరని నమ్మకం కలిగింది శ్రీనివాస-రావు పురుషాహార్యంతో నే నర్తించాడు ఆడంగితనం ఎక్కడా కనబడలేదు పురుషుని గాంభీర్యం, స్థిరత కొరవడలేదు ప్రారంభపు పుష్పాంజలి (అలరిపు) నృత్యంలోనే పురుష వైభావం ఉట్టిపడింది విన్యాసాలు పురుష గాంభీర్యాన్ని ప్రస్ఫుటం చేశాయి నటరాజస్తవం అభినయంలో కరణాలు అంగహారాలు సహజంగా సరళంగా, సుందరంగా ఉన్నాయి దశావతార అష్టపది అభినయంలోను, పదవర్ణంలోను శ్రీనివాసరావు పాద విన్యాస ప్రతిభ కనిపించింది కృష్ణా నీ బేగనే బారో అనే కన్నడ కృష్ణ లీలా గీతాభినయంలో శ్రీనివాసరావు చురుకుతనం, వేగం చూచిన మీదట భరతనాట్యం స్త్రీల సొమ్ము కాదు, పురుషులు కూడ తమ సహజ పురుష స్వభావాన్ని ఏమాత్రం విడనాడకుండా అభినయించి

హైదరాబాదు నోట్ బుక్

మెప్పు పొందగలరనే దృఢ విశ్వాసం కలిగింది శ్రీనివాసరావు నాట్యాచార్యులు శ్రీ గురుస్వామి శిష్యుడు శ్రీనివాసరావుకు మంచి భవిష్యత్తు ఉంది

ఎంత సిగ్గు చేటు!!

విద్యార్థుల దాడికి నిరసనగా మాసాబ్ టాంక్ ప్రభుత్వ పాలీ టెక్నిక్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయే-తర సిబ్బంది నవంబర్ 15 వ తేదీన సామూహికంగా సెలవు పెట్టారనే వార్త పత్రికలలో చదివి విద్యా సంస్థల స్థాయి ఇంతగా దిగజారిందే అని ఎవరైనా విచారపడక మానరు పాలీటెక్నిక్ వార్షికోత్సవం జరిగింది ఏవో గొడవలు జరిగాయి ఈ గొడవల్లో ప్రిన్సిపాలు,ఇద్దరు లెక్చరర్లు గాయపడ్డారు కొందరు విద్యార్థులు కావాలని ఘర్షణకు దిగారని, పోలీసులు వారిపై చర్య తీసుకోవాలని గాయపడ్డ ప్రిన్సిపాలు, ఇద్దరు లెక్చరర్లు నవంబరు 15 న సాంకేతిక విద్యామంత్రిని కోరారు ఏవిషయంలోనూ విద్యార్థులతో సహకరించరాదని కూడ నిర్ణయించు-కున్నారు ఉపాధ్యాయులు పాలీటెక్నిక్ విద్యార్థులకు హాస్టలు అవసరం లేదని, ప్రస్తుతం ఉన్న హాస్టలు గూండాలకు నిలయమయిందని, ఈ సంఘ విద్రోహ గూండా చర్యలను అరికట్టకపోతే తాము తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించలేకపోవడమే కాక జీవితాలను కోల్పోయే ప్రమాదమూ వుందని వారు మంత్రికి తెలిపారు ఎంత ఘోరం? ఆచార్యః పూర్వరూపం, అంతే వాస్యుత్తర రూపం, విద్యా-సంధిః ప్రవచనం సందానం – అన్న ఉపనిష ద్వాక్యాలనాటి విద్యా సంస్థలెక్కడ, కేవలం వ్యాపారం, ఏదో విధంగా జీవిక నిర్వహించుకోడం అనే ఆదర్శాలతో చదువు సాగదీసే ఇప్పటి విద్యాసంస్థ లెక్కడ? విద్యాసంస్థలో ఇంత అరాచకం ప్రబలడానికి కారణం ఏమిటి? ఎక్కడ ఉందిలోపం? దీనికి అందరూ కారణమని విద్యావేత్తలు అంటున్నారు ఎక్కువమంది ఉపాధ్యాయులలో ధన సంపాదనాసక్తి తప్ప మరొకటి లేకపోవడం విద్యార్థుల దృష్టి జ్ఞానార్జన-కాక మార్కుల ఆర్జన, ఉద్యోగార్జన ప్రధానం కావడం విద్యార్థుల తలి దండ్రులు కూడా ఈ నాటి జీవిక పోటీలో తనపిల్లలను ఏదో విధంగా ముందుకు నెట్టాలని చూడడం రాజకీయ నాయకులు తరచు విద్యార్థులను తమ సిద్ధాంత ప్రచారాలకు తమ అవసరాలకు వాడుకోవడం ఇలా ఎన్నో కారణాలున్నాయి అంటారు విద్యా-వేత్తలు అధికారం వారి చేతిలో లేదు గనుక వారేమీ చేయలేరు వారి సూచనలు ఖాతరు చేసేవారు ఎవరూ లేరు గాంధీజీని ఒక విదేశీ పత్రికా ప్రతినిధి అడిగాడు – మీరు విద్యార్థులను మీ సిద్ధాంతాల కోసం వినియోగించుకుంటున్నారే ఈ వైఖరి మనస్తత్వం పెరిగితే ఉత్తరోత్తరా మీకే ముప్పు కాదా?– అని, అన్నిటికీ స్వాతంత్ర్యం సంజీవని అది లభిస్తే అన్నీ చక్క బడుతాయి– అని సమాధాన మిచ్చారు గాంధీజీ స్వాతంత్రం వచ్చి తరం దాటింది మాతరం వారు సరే స్వాతంత్ర్యానంతరపు తరం వారు బాగు పడతారా అంటే ఇదీ పరిస్థితి విద్యా విధానం మారాలి బ్రిటిషువారు పెట్టిన బానిస చదువుల పద్ధతి పోవాలి అప్పటికి గాని విద్యారంగంలో సంక్షోభం తొలగదు – అని ప్రతి ప్రభుత్వోన్నతాధికారీ అనడం దాదాపు అర్థ శతాబ్దిగా వింటున్నాము అధికారం తమ చేతులో వుంది విద్యా విధానం మార్చవచ్చు గదా! మార్చడం ఎంత సేపు? నవంబర్ 14న లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన బాలల దినోత్సవంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ముఖ్య మంత్రి శ్రీ ఎన్ టి రామారావు కూడ ఇదే మాటే అన్నారు కాని ఇదంత సులభమైన పనికాదు డబ్బు పోసిన వాడికే మార్కులు, ర్యాంకులు, ఆ డబ్బు పోసిన వాడికో ఉద్యోగాలు – అనే విషవృంఖలిక ఎక్కడో ఒక చోట తెగాలి, విద్యారంగ క్షాలనా కాంక్షులు తెంచాలి అప్పుడుగాని బాగు పడదు విద్యారంగం అప్పటికి-గాని విద్యారంగంలో గౌరవాదరాలు ఏర్పడవు

ఇటీవల టెక్కలిలో టెక్కలి సాహిత్య సాంస్కృతిక సమాజాధ్యక్షులు శ్రీ పి పద్మనాభరావు మద్రాసు విశ్వవిద్యాలయ తెలుగు బాష అధినేత ప్రొఫెసర్ డా గంధం అప్పారావుని సన్మానిస్తున్న దృశ్యం



ఉపశ్రుతి :

ఏమ్, కవిగారూ, నెహ్రూ ఉన్నప్పుడు ఆయనపై కావ్యం వ్రాశారు ఇందిరాజీ ఉన్నప్పుడు ఆమెపై కావ్యం వ్రాశారు రాజీవ్‌జీ పైన కూడా ఏదైనా వ్రాస్తున్నారా? – అనడిగాను ఒక కవి గ్రామణిని తొందరేముంది? ఎన్నిక లయాక పరిస్థితి చూచి వ్రాయ దలచాను- అన్నారు కవి గ్రామణి గంభీరంగా రవి గాంచనిది కవి గాంచును గదా!

–తిరుమల రామచంద్ర

చరిత్ర హారంలో భారత రత్నం

తార రాలింది!
దీపం ఆరింది!
'కంచే చేను
మేసింది'
స్వతంత్ర భారతంలో
"సుదీర్ఘ ఇందిరాశకం"
విషాధ ఛాయల మధ్య
పరిసమాప్తమయ్యింది
అలీన దేశాల
ఆశాజ్యోతి
అనంత వాయువుల్లో –
విలీన మయింది
భారత రత్నం
చరిత్ర హారంలో
పొదగబడింది

బ్రహ్మాజీ ఆకివీడు

కవిత

9–11–84 సంచికలోని సాగర్‌గారు వ్రాసిన 'మతం' అనే కవిత బాగుంది

–కె శాంతి, శ్రీదేవి, రావులపాలెం

'ఇందిరాగాంధి అమర్ రహే'

ఇందిరమ్మా, నీ చరిత్ర మహా సాగరం
వ్యక్తిత్వం మహోన్నత హిమాలయం
నీవు భారతమాతకు సజీవ ప్రతిరూపం
ప్రపంచానికే వెలుగు జిమ్మిన ఉజ్వల దీపం!
జాతి పిత బాపూజీ అడుగుజాడల్లో
చాచాజీ నెహ్రూ చూపిన వెలుగు బాటల్లో
సర్వమత సామరస్యం, సర్వజన కళ్యాణం
ధ్యేయంగా నిరంతరం శ్రమించిన నీ జీవితం
మతోన్మాద కిరాతుకుల చేత హతమ్మైన క్షణం
ఈ దేశం కోల్పోయిందమ్మా చైతన్యం
ప్రపంచంలోనే ఏర్పడిందమ్మా ఓ శూన్యం!

ఉత్తరాలు....

(4వ పేజీ తరువాయి)

వర్ధమాన దేశాలకు దిక్కుగా
అలీన దేశాలకు చుక్కానిగా
ప్రపంచానికి శాంతి దూతగా
భారత ప్రజలకు ప్రియమాతగా
నీ వ్యక్తిత్వం అనుపమానం
నీ మూర్తిత్వం పూజనీయం!
కనుపాపలలో దేశాన్ని నిలిపి
హస్తంతో భవిష్యత్తును దిద్ది
సమగ్రతకు చిహ్నంగా జీవితాన్నే అర్పణచేసి
అమరజీవివైనావు ఓ మహామనిషి!
నీ నిర్యాణం ఓ పర్వానికి సమాప్తం
నీ ఘనకీర్తి నిలుచును ఆ చంద్ర తారార్కం!
యుగ యుగాలు స్మరింతురమ్మా నిన్ను ఈ జాతి
దేశ ప్రగతి, భవిష్యతికి దారి చూపాలమ్మా నీ
నీ ఆత్మజ్యోతి!
జోహారు లివే భారత రత్న భారత నేతా
అందుకోమ్మా అశ్రుతాంజలి అమరజీవి విశ్వ విజేతా!

–రామకృష్ణజీ,
ఘూర్‌నగూడా (ఒరిస్సా)

వీరవనిత

వీరవనిత ఇందిరా ప్రియదర్శిని గాంధీ ముఖ చిత్రం చూసి మా దుఃఖము కట్టు త్రెంచుకొని ప్రవహించింది

–వి. ఈశ్వరరావు, తుంగభద్ర – డ్యామ్

అమ్మ ఉంది

నా ఇందిర
కాదు,
మన ఇందిర –
తనువును వీడినా,
మనలను వీడని
మన ఇందిర
దివ్యమూర్తిగా
విశ్వశాంతి దూతగా,
చిరస్థాయిగా,
చిరకాలం,
చిరంజీవిగా
భారత మాతగా
భారత రత్నగా
నిలచి పోయింది

బి వాసవి, ఒంగోలు


భాగవత పురాణ ప్రచురణకై విరాళాలకు విజ్ఞప్తి

ప్రపంచంలో శాంతిని సాధించే భక్తి, జ్ఞాన, వైరాగ్యాలను సుస్థిరం చేసేందుకు నైతిక విలువలను పెంపొందించడానికి ప్రపంచమంతా ఉన్న ఆంధ్రుల ప్రయోజనార్థం "మహా భాగవత పురాణాన్ని" సరళ గ్రాంధికంలో ప్రచురించాలని రాజమండ్రిలోని జ్ఞాన మహా యజ్ఞ కేంద్రం నిర్ణయించింది ఈ సందర్భంగా 'భాగవత ప్రభ', 'రుక్మిణీ కళ్యాణం', అనే పుస్తకాలు ఉచితంగా లక్ష కాపీలు పంపిణీ చేయాలని ఈ కేంద్రం సంకల్పించింది దీనికిగాను రు 3లక్షల ఖర్చు అంచనా వేయబడింది దీనికి ఉదారంగా విరాళాలివ్వవలసినదిగా ఈ కేంద్రం కోరుతున్నది పూర్తి వివరాలు క్రింది చిరునామాకు రాసి తెలుసుకోవచ్చును ఉచిత ప్రతులు కావలసిన వారు పోస్టు కార్డులు రాయవచ్చు

పురాణపండ రాధాకృష్ణమూర్తి, జ్ఞానమహాయజ్ఞ కేంద్రం, జయశ్రీ టాకీసు రోడ్డు, రాజమండ్రి-533 104, ఆ ప్ర

Printed and Published by S. Nageswara Rao at The Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.

పరీక్షల సమయమా? కష్టపడి చదివే సమయం...



పూర్తిగా ఆరోగ్యంగా ఉండాల్సిన సమయం,

కాంప్లాన్®

తీసుకోవలసిన సమయం.

కేవలం కాంప్లాన్® లోనే అతనికి అవసరమయ్యే అధిక పోషణనిచ్చే 23 కీలక ఆహార పదార్థాలున్నాయి.

పిల్లలూ బాగా ఆరోగ్యంగా ఉండటం అవసరం, అది మరి వాళ్ళు పరీక్షలకి చదువుతూన్నప్పుడు మరీ అవసరం. అందుకే మరి తల్లులకు తెలుసు పరీక్షల సమయం అంటే కాంప్లాన్ తీసుకోవలసిన సమయం అని

<u>ప్రోటీన్లు, హుటాహుటీగా పెరుగుదలకు తోడుపడే పోషక పదార్థాలు.</u> కాంప్లాన్‌లో ప్రోటీన్లు (20%) ఉండటమే కాకుండా పిల్లలకోసం అత్యుత్తమమైన ప్రోటీన్లు (పాల ప్రోటీన్లు) ఉన్నాయి దాంతోబాటే, పిల్లల అధిక పోషణకు ఒఫసరమయ్యే 22 యితర కీలక అవహార పదార్థాలు, అంటే కార్బోహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజ పదార్థాలూ అటువంటివి ఉన్నాయి.

మీ పిల్లలకి యివ్వడం మొదలెట్టండి కాంప్లాన్—రోజుకు రెండుసార్లు ప్రతిరోజూ.

కాంప్లాన్ రుచికరమైన చాక్లెట్, ఏలక్కాయ-కుంకుమపువ్వు, ఐస్‌క్రీం, స్ట్రాబెరీ సువాసనలలో దొరుకుతుంది—ప్లెయిన్ (సాదా) గా కూడా దీని రుచి అంటే మరి పిల్లలకెంతో ఇష్టం!

ప్రొటీన్	రిబోఫ్లావిన్
కొవ్వు పదార్థాలు	నికొటినమైడ్
కార్బోహైడ్రేట్	కాల్షియమ్
కెల్షియమ్	పాంటొథెనేట్
ఫాస్ఫరస్	కోలిన్
సోడియం, క్లోరైడ్ (సెల్ రూపంలో)	పైరిడాక్సిన్ (బి6)
	విటమిన్ బి12
పొటాషియమ్	ఫోలిక్ ఏసిడ్
ఐరన్	విటమిన్ సి
అయోడిన్	విటమిన్ డి
విటమిన్ ఎ	విటమిన్ ఇ
విటమిన్ బి1	విటమిన్ కె

పాలు కలప నవసరం లేదు



కాంప్లాన్® – సంపూర్ణంగా ఆరోగ్యబద్ధమైన ఆహారం

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA